


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 179 | వెల : 4 | ఆదివారం 15 జూన్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12



## నాలాల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు

**వేగంగా పనులు పూర్తి చేయాలన్న హైడ్రా కమిషనర్**

**హైదరాబాద్,జూన్14:** నగరంలోని నాలాల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు పనులు వేగవంతంచేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. నాలాల్లో ఎక్కడా ఆటంకాలు లేకుండా చూడాలని, నాలా ఆక్రమణలుంటే తొలగించాలన్నారు. శుక్రవారం చింతల్‌బస్తీ మీదుగా సాగే బుల్కాపూర్ నాలా విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. చింతలబస్తీలో మూడ్రోజుల క్రితం తొలగించిన నాలా ఆక్రమణల కింద భారీగా పేరుకుపోయిన పూడికను తొలగించాలన్నారు. శంకర్ పల్లిలోని బుల్కాపూర్ చెరువు నుంచి వచ్చే నాలా మియాఖాన్ గడ్డ, జన్వాడ, ఖానాపూర్,

మిగతావి 2లో

# బ్లాక్ బాక్స్ విశ్లేషించాక అసలు విషయాలు గుర్తింపు

**☛విమాన ప్రమాద ఘటనపై ఐదుగురితో కమిటీ ☛వివిధ రంగాల నిపుణులతో ఉన్నతస్థాయి దర్యాప్తు ☛భవిష్యత్‌లో ప్రమాదాలు జరక్కుండా లోతుగా అధ్యయనం ☛కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు**




**న్యూఢిల్లీ, జూన్ 14:** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మో హన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం దిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయచర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మంటలార్పి.. మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ బృందంలో చేరుస్తాం. శుక్రవారం సాయంత్రం ఘటనాస్థలిలో బ్లాక్స్‌బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుందని అన్నారు. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా

మిగతావి 2లో



## ముగ్గురు మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు

**- త్వరలోనే అధికారిక విధుల్లోకి మంత్రులు**

**హైదరాబాద్,జూన్14:** తెలంగాణ మంత్రి వర్గంలో కొత్తగా చేరిన మంత్రులకు సచివాలయంలో చాంబర్ల ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ జీఏడీ చాంబర్ల కేటాయింపుపై ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల మంత్రివర్గంలోకి తీసుకున్న అడ్లూరి లక్ష్మణ్‌కు సచివాలయ మొదటి అంతస్తులో 13, 14, 15, 16 నంబర్ గదులు కేటాయించగా, మంత్రి వివేక్ వెంకటస్వామికి రెండో అంతస్తులో 20, 21, 22 నంబర్ గదులు లభించాయి. వాకిటి శ్రీహరికి రెండో అంతస్తులోనే 26, 27, 28 నంబర్ గదులు కేటాయించారు. ఇప్పుడు చాంబర్లు కేటాయింపుతో వీరు త్వరలోనే తమ శాఖల అధికారిక

మిగతావి 2లో

# హైటెక్స్‌లో సినీ సందడి

- అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక
- తరలివచ్చిన తెలుగు తారా లోకం
- అల్లు అర్జు, బాలకృష్ణలకు రేవంత్ అవార్డుల అందచేత



**హైదరాబాద్,జూన్ 14:** తెలం గాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా మొదలైంది. దాదాపు దశాబ్దం తరవాత మళ్లీ సినిమా పండగ జరగడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు- పలువురు

మిగతావి 2లో



వివరాలు 2లో

## మధ్యప్రదేశ్‌లో ఎన్‌కౌంటర్

**- నలుగురు మావోల మృతి**



వివరాలు 2లో

## విమాన ప్రమాద బాధితులకు 25 లక్షల తక్షణ సాయం

# జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా జలాల దోపిడీ

- కృష్ణా జలాల వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం
- పదేళ్లలో దోచిపెట్టిన ఘనలు బిఆర్ఎస్ పాలకులు
- బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం
- హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,జూన్ 14:** నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది ఆర్ఎస్ పార్టీనే అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కృష్ణానది వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం చేశారని.. బిఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. ఎపి రోజూ 3 టిఎంసిలు మళ్లిస్తుంటే కెసిఆర్ చోద్యం చూశారని.. జగన్, కెసిఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఎపికి దోచిపెట్టారని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నాం. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశాను. ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపాను. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదు. చట్టపరంగా ముందుకెళ్తున్నాం.

మిగతావి 2లో



వివరాలు 2లో

## ప్రధాని విశాఖ పర్యటన ఖరారు

**- 21న అంతర్జాతీయ యోగా డేకు హాజరు**

# బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం

- ముఖ్యమంత్రి, నీటిపారుదల మంత్రుల నిర్లక్ష్యం
- కేంద్రం చేయూతనిస్తుంటే ఎంపిలు ఏం చేస్తున్నారు
- నిలదీసిన మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్,జూన్ 14:** గోదావరి జలదోపిడీ జరుగుతుంటే ప్రభు త్వం నిమ్మకునీరెత్తినట్లుగా ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపి ంచారు. దీనిని తక్షణమే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో.. గోదావరి

మిగతావి 2లో

# వరుసగా రెండోరోజూ ఎఐజి ఆస్పత్రికి కెసిఆర్

**- జలుబు తదితర కారణాలతో వైద్య పరీక్షలు**



**హైదరాబాద్,జూన్ 14:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి వైద్య పరీక్షల కోసం వెళ్లారు. గత కొంత కాలంగా జలుబుతో బాధపడుతున్న కెసిఆర్ ఆరోగ్య పరీక్షల కోసం శనివారం ఉదయం ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. ఆయన వెంట కుటుంబసభ్యులు, మాజీ మంత్రి హరీష్ రావు, తదితరులు ఉన్నారు. శుక్రవారం కూడా ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయిం చుకున్న కెసిఆర్ మరోసారి ఆస్పత్రికి వెళ్లారు. వైద్య పరీక్షలు పూర్తి అయిన తర్వాత నందీన గర్‌లోని నివాసానికి వెళ్లనున్నారు. ఐదు రోజుల పాటు- నందీనగర్ నివాసంలో

మిగతావి 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily



## విమాన ప్రమాద బాధితులకు 25 లక్షల తక్షణ సాయం

న్యూఢిల్లీ, జూన్ 14: విమాన ప్రమాద బాధితులకు ఎయిర్ ఇండియా సంస్థ తక్షణ ఆర్థిక సాయం ప్రకటించింది. మధ్యంతర సాయం కింద బాధితులకు రూ. 25 లక్షలు ఇవ్వనున్నట్టు ప్రకటించింది. బాధితులకు గతంలో టాటా సన్స్ ప్రకటించిన రూ. కోటి ఆర్థిక సాయానికి ఇది అదనమని పేర్కొంది. ఎక్స్ వేదికగా ఎయిర్ ఇండియా పోస్టు పెట్టింది. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు తాము అన్ని రకాలుగా అండగా ఉంటామని ఎయిర్ ఇండియా పేర్కొంది. బాధిత కుటుంబాలకు సాయం కోసం క్షేత్రస్థాయిలో తమ బృందాలు కృషి చేస్తున్నాయని తెలిపింది. ఇందులో భాగంగానే మధ్యంతర ఆర్థిక సాయం ప్రకటించినట్టు- వెల్లడించింది. ప్రమాద ఘటన తమను ఎంతో కలచివేసిందని పేర్కొంది.

## ప్రధాని విశాఖ పర్యటన ఖరారు

### - 21న అంతర్జాతీయ యోగా డేకు హాజరు



విశాఖపట్నం,జూన్ 14: ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖ పర్యటన ఖరారైంది. ఈనెల 21న విశాఖలో ఏర్పాటు- చేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మోదీ పాల్గొననున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. 20న సాయంత్రం భువనేశ్వర్ నుంచి ప్రధాని విశాఖ చేరుకుని తూర్పునౌకాదళం అతిథి గృహంలో బస చేస్తారు. 21న ఉదయం 6:30 నుంచి 7:45 గంటల వరకు విశాఖ సాగరతీరంలోని ఆర్కే బీచ్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొంటారు. అదే రోజు ఉదయం 11:50 గంటలకు విశాఖ నుంచి ఢిల్లీ బయలుదేరతారు. ఈ నెల 21న విశాఖలో ప్రపంచ యోగా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లు- చురుగ్గా జరుగుతున్నాయి. ప్రధానితోపాటు- 5 లక్షలు మంది యోగా చేసేలా ఏర్పాట్లు- చేస్తున్నారు. ప్రతి వెయ్యి మందికి ఒక బ్లాక్ ఏర్పాటు- చేసి, ఒక యోగా - ట్రైనర్‌ను అందుబాటు-లో ఉంచేలా ప్రణాళిక రూపొందించారు. ఇందుకోసం ఆంధ్రా వర్సిటీ-, కేంద్ర ఆయుష్ విభాగాలతో పాటు రాష్ట్ర క్రీడా సంస్థ నిపుణులు విశాఖలో శిక్షణ ఇస్తున్నారు.

## నాలాల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు

(మొదటి పేజీ తరువాయి)

కోకాపేట, నార్సింగి, పుప్పాలగూడ, మణికొండ, రాయదుర్గం, ఓయూకాలనీ, షేక్ పేట, బీజేఆర్ నగర్, మహాత్మాగాంధీ నగర్, హఖీమ్సా విరాట్‌నగర్, బృందావన్ కాలనీ, టోలిచౌకి, మెహిదీపట్నం మిలటరీ ఏరియా, బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12, చింతలబస్తీ, తుమ్మలబస్తీ, ఖైరతాబాద్ మీదుగా హుస్సేన్ సాగర్‌కు వరదనీరును తీసుకువస్తుంది. చింతల్ బస్తీలో ఇటీవల హైడ్రా అధికారులు నాలాల కబ్జాలను తొలగించే సమయంలో ధ్వంసమైన వాటర్ బోర్డు మెయిన్ పైప్ లైన్ ను అధికారులు రిపేర్లు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించారు. ఈ పనులను ఎండీ అశోక్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హైడ్రా నాలా ఆక్రమణ తొలగింపు సందర్భంగా బంజారాహిల్స్ సంప్ ఔట్ లెట్ నుంచి మసాబ్ ట్యాంక్, ఏసీ గార్డ్స్ కు మంచి నీటిని సరాఫరా చేసే 300 ఎంఎం డయా పైప్‌లైన్ దెబ్బతిన్నది. స్పందించిన అధికారులు రిపేర్లు పూర్తి చేసి సరఫరా పునరుద్ధ రించారు. అంతకు ముందు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉచిత ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేశారు.

## ముగ్గురు మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతలను స్వీకరించనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే వారికి శాఖల కేటాయింపులు కూడా పూర్తయ్యాయి. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ అభివృద్ధి, గిరిజన, మైనారిటీ- సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత వంటి సామాజిక రంగాలకు సంబంధించిన కీలక శాఖలు అప్పగించగా, వివేక్ వెంకట స్వామికి కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజీ వంటి పారిశ్రామిక రంగాల శాఖలు లభించాయి.

## బ్లాక్ బాక్స్ విశ్లేషించాక అసలు విషయాలు గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

తెలుసు. హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయ్యాక తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీస్‌ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. విమాన ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గడిచిన రెండు రోజులు భారంగా గడిచిందని.. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఆ కుటు-ంబం అనుభవించే బాధ తనకు ప్రత్యేకంగా తెలుసన్నారు. విమాన ప్రమాదం జరిగిన వెంటనే నేను సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాం. ప్రమాదం స్థలాన్ని పరిశీలించాను. గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. పౌర విమానయాన శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందన్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడికల్, ఫోరెన్సిక్, టీమ్‌లతో పాటు ఐదుగురితో ఏఐబీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. బ్లాక్ బాక్స్‌ను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామని... అందులో ఉన్న సమాచారం కీలకంగా మారనుందని తెలిపారు. బ్లాక్ బాక్స్‌లో ఉన్న సమాచారం రానున్న రోజుల్లో కీలకమని చెప్పుకొచ్చారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి చైర్మన్ నేతృత్వంలో కమిటీ- వేసినట్లు- తెలిపారు. హోంశాఖ కార్యదర్శి, సివిల్ ఏవియేషన్ సెక్రటరీ, గుజరాత్ అధికారులు, పోలీసు కమిషనర్ అహ్మదాబాద్, స్పెషల్ డైరెక్టర్ ఐబీని ఈ కమిటీలో నియమించినట్లు చెప్పారు. విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత.. 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు- పౌరవిమానయాన శాఖ కార్యదర్శి తెలిపారు. అహ్మదాబాద్ ఏటీసీకి పైలట్ మేడే కాల్ ఇచ్చారు. విమాన సిబ్బందిని ఏటీసీ సంప్రదించినా స్పందన రాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయబృందాలు ఘటనాస్థలికి చేరాయి. రెండు గంటల్లో ఉన్నతాధికారుల బృందమంతా ఘటనాస్థలికి చేరుకుంది. గుజరాత్ ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించింది. సాయంత్రం 6 గంటలయ్యేసరికి అగ్నిమాపక శాఖ మంటలార్పేసింది. ఎస్‌వోపీ ప్రకారం.. తక్షణమే విచారణకు ఆదేశాలు ఇచ్చాం అని ఆయన వివరించారు. అహ్మదాబాద్‌లో ఈనెల 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటన యవత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదంలో మొత్తం 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒక్కరు మాత్రం మృత్యుంజయుడిగా నిలిచాడు.

## హైటెక్స్‌లో సినీ సందడి

(మొదటి పేజీ తరువాయి)

సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణితర్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు. పలువురు విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు. ఉత్తమ హీరో అవార్డును పుష్పకు గాను హీరో అల్లు అర్జున్‌కు సిఎం రేవంత్ రెడ్డి అందించారు. మెమెంటోతో పాటు నగదు పరుస్కారం అందచేశారు. అలాగే బాలకృష్ణకు ఎన్టీఆర్ మెమోరియల్ అవార్డును అందచేశారు. ఈ సదర్భంగా అవార్డును అందించినందుకు అల్లు అర్జున, బాలకృష్ణలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సినీ ,రాజకీయ ప్రముఖులు భారీగా తరలి వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. నేషనల్ అవార్డ్ విన్నార్ , 2024 పుష్ప 2కి బెస్ట్ యాక్టర్ గద్దర్ అవార్డ్ విన్నర్ అల్లు అర్జున్ కూడా అటెండ్ అయ్యారు. ఫంక్షన్ లోకి వస్తుండగా మీడియాతో అల్లు అర్జున్ పుష్ప స్టైల్ లో తగ్గేదేలే అంటూ సింబాలిక్ గా చూపించాడు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, జయప్రద, సింగర్ సునీత, మంగ్లీ.,దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్ తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కొద్ది సేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, హీరో అల్లు అర్జున్ హాగ్ చేసుకోవడం ఈ కార్యక్రమంలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తమన్ మ్యూజిక్ షో, స్పెషల్ డాన్స్‌లు ఆకట్టుకున్నాయి. దేశ వ్యాప్తంగా తగ్గేదేలే డైలాగ్ ఎంత ఫేమస్ ప్రత్యేక చెప్పాల్సిన పనిలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ ప్రక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే.. సీఎం రేవంత్ రెడ్డి ఉత్తమ నటీనటులకు అవార్డులు ప్రదానం చేసారు.

## మధ్యప్రదేశ్‌లో ఎన్‌కౌంటర్

### ● నలుగురు మావోల మృతి

భోపాల్,జూన్ 14: మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయి స్టులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. బాలాఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ నిఘా వర్గాల నుంచి పోలీసులు, భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో ఆ అటవీ ప్రాంతంలో వారు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించారు. ఆ క్రమంలో భద్రతా బలగాలను మావోయిస్టులు గమనించ డంతో.. వారిపైకి కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా బలగా లు వెంటనే ఎదురు కాల్పులు జరిపాయి. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో వందల మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో అగ్రనేతలు సైతం ఉన్నారు. అయితే ఈ కూబింగ్‌ను తట్టు-కోలేక కొందరు మావోయిస్టులు సరిహద్దు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లోని పలు జిల్లాల్లోకి మావోయిస్టులు ప్రవేశించారంటూ నిఘా వర్గాల వద్ద స్పష్టమైన సమాచారం ఉన్నట్లు- తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ యా జిల్లాల్లో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఇంకోవైపు 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయి స్టులను నిర్మూలిస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో వారి నిర్మూలన కోసం కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అయితే తాము చర్చలకు సిద్ధమని ఈ నేపథ్యంలో ఆపరేషన్ కగార్ ఆపాలంటూ మవోయిస్టులు చేసిన విన్నపాన్ని అటు- కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు- ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కానీ పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం.



## జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా జలాల దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్ వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని మండిపడ్డారు. నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్‌ఎస్సేనని ఆరోపించారు. పదేళ్ల పాలనా కాలంలో కృష్ణానది వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేశారు. బీఆర్‌ఎస్ హయాంలోనే ముచ్చు మర్రి, మా ల్యాల నుంచి నీటిని తరలించారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెం దుకు సంప్రదించలేదు. ఏపీ..రోజూ 3 టీఎంసీలు మళ్లిస్తోంటే కేసీఆర్ చోద్యం చూశారు. జగన్, కేసీఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఇవన్నీ కప్పిపుచ్చి బనకచర్ల ప్రాజెక్టు గురించి బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన ఆరోపణలను చేయడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నామని ఆయన అన్నారు. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశానని.. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపినట్లు- పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ మౌనం వహించలేదని.. ప్రాజెక్టుపై చట్టపరంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఉత్తమ్ మండిపడ్డారు.

## వరుసగా రెండోరోజూ ఎఐజి ఆస్పత్రికి కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ ఉండనున్నారు. ప్రతీ రెండు నెలలకు ఒకసారి కేసీఆర్ ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుంటారు. గతంలో యశోదా ఆస్పత్రికి కేసీఆర్ తరచుగా వెళ్తుండేవారు. అయితే ఈసారి గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. నిన్న సాయంత్రం ఎర్రవల్లి ఫాంహౌస్‌లోని ఆయన నివాసం నుంచి హైదరాబాద్ వచ్చిన కేసీఆర్.. ఏఐజీ ఆస్పత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించారు. మళ్లీ ఈరోజు కూడా రావాల్సిందిగా వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు నేడు ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. గడిచిన ఏడాదిన్నర కాలంగా కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్‌లోని ఆయన నివాసంలోనే ఉంటున్నారు. అందుబాటు-లో ఉండాలని వైద్యులు చెప్పిన నేపథ్యంలో బంజారా హిల్స్‌లోని నందినగర్‌లోనే ఉండనున్నారు. ఇక కాళేశ్వరం కమిషన్ విచారణకు ఈనెల 11న మాజీ సీఎం హాజరైన విషయం తెలిసిందే. ఆ సమయంలో కూడా తనకు జలుబు ఉందని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్‌కు చెప్పారు. ఓపెన్ కోర్టులో విచారణ వద్దని కేసీఆర్ కోరగా.. ఆయన వినతిని పరిగణలోకి తీసుకున్న కమిషన్ చైర్మన్ బహిరంగ విచారణను రద్దు చేశారు. ఇండోర్‌లోనే కేసీఆర్‌ను కమిషన్ ముఖాముఖిగా విచారించింది. ఇక అప్పటి నుంచి కూడా అనారోగ్యంతో కేసీఆర్ బాధపడు తున్నారు. ఈ క్రమంలో వైద్యపరీక్షల నిమిత్తం గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి మాజీ సీఎం కేసీఆర్ వెళ్లారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై బిజెపికి ప్రేమ

### ● మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,జూన్14: కాంగ్రెస్, బిజెపిపై బిఆర్‌ఎస్ మాజీ మంత్రి నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఫైరయ్యారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ముల్లుకుచ్చుకుంటే.. రాష్ట్ర బిజెపి నేతలకు నొప్పిలేస్తుందని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రాజెక్టులలో జరుగుతున్న నష్టాల మీద రాష్ట్ర బిజెపి నేతలు, ప్రజా ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. ప్రాజెక్టుల్లో నష్టాలపై ఎలాంటి కమిషన్లు వేయదని.. విచారణ కూడా చేయదన్నారు.

## బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం

(మొదటి పేజీ తరువాయి)

జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలా ఉపయోగపడుతుందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, నీటిపారుదలశాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంటే.. మన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి-బనకచర్లను అడ్డుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా మేం మద్దతిస్తాం. మీరు ముందుకు రాకపోతే భారాస పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిద్రపోతోంది. ఇరిగేషన్ శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి రావట్లేదు. కేటీఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ప్రభుత్వానికి ధ్యాస తప్ప మరోటి లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద.. తెలంగాణకు గుండు సున్నా. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే.. తెలంగాణకు సున్నా.. ఇదీ ఢిల్లీ పాలకుల వైఖరి అని విమర్శలు చేశారు. నిధుల్లో, నదుల్లో తెలంగాణకు అన్యాయం జరిగినా ఈ రాష్ట్రంలో ఉన్న 8మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది భాజపా ఎంపీలు నోరు విప్పడం లేదు. రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల నుంచి ఎలాంటి స్పందన లేదు. గోదావరి- బనకచర్లకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నిధులు ఇచ్చి సహకరిస్తోంది. తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు. 2 టీఎంసీల బాబ్లీ నీటి కోసం చంద్ర బాబు 2008లో పెద్ద పోరాటం చేశారు. 200 టీఎంసీలతో అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలి. రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే భారాసకు ముఖ్యం అన్నారు.

## ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగింపు




న్యూఢిల్లీ,జూన్ 14: ఆధార్ అప్‌డేట్ చేసుకునే వారికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఉడాయ్ మరోమారు వెసలుబాటు కల్పించింది. ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును మరోసారి పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. సంబంధిత డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌లోడ్ చేసుకునేందుకు ఇచ్చిన గడువు జూన్ 14వ తేదీతో..ముగియనుండగా ఉడాయ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా శనివారం వెల్లడించింది. ఈ నిర్ణయం వల్ల లక్షలాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేసింది. మై ఆధార్ పోర్టల్ ద్వారా ఉచితంగా ఈ డాక్యుమెంట్లను అప్ లోడ్ చేసుకోవచ్చు. ఆధార్ డేటాబేస్‌లో ప్రస్తుతం.. కచ్చితమైన సమాచారాన్ని ఉంచేందుకు ఆధార్ హోల్డర్లకు ఉడాయ్ ఈ అవకాశం కల్పిస్తోంది. గుర్తింపు పొందిన ఆధారాలు, చిరునామాకు సంబంధించిన పత్రాలను ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు అనుమతిస్తోంది.

## నాగసానిపల్లి లో బొమ్మ బోడుసు ఆడుతున్న వారి పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి..నిందితుల పట్టివేత

**మెదక్ జిల్లా పాపన్నపేట మండలం జూన్ 14**

జిల్లా ఎస్పీ. శ్రీ.డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు పాపన్నపేట్ మండలలోని నాగసానిపల్లిలో బొమ్మ బోడుసు ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఈరోజు టాస్కోఫ్ఫర్స్ పోలీసులు రైడ్ నిర్వహించారు. ఈ రైడ్ చేయగా బొమ్మ బోడుసు ఆడుతున్న 13 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.ఆటలో పాల్గొన్న వారి పై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 14,330/- రూపాయల నగదు అలాగే 3 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకొని పాపన్నపేట్ పోలిస్ స్టేషన్ లో అప్పగించినట్లు సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ.డి. రాజా రెడ్డి తెలిపారు. ఈ విషయం పై జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ...ముఖ్యంగా యువత ఇలాంటి ఆన్ లైన్ బెట్టింగ్, క్రికెట్ బెట్టింగ్, జూదం, పేకాట ఆడుతూ అత్యాశకు పోయి జీవితాలు పాడుచేసుకోవద్దు, ఆర్థికంగా నష్ట పోవడంతో పాటు, కేసులు నమోదయ్యితే ఉద్యోగ అవకాశాలు, ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని కాబట్టి ఇలాంటి అసాంఘిక



కార్యకలాపాలకు పాల్పడకూడదని తెలియజేశారు. పేకాట, ఆన్ లైన్ మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడే వారి సమాచారం తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతాము పాల్పడకూడదనిఅని జిల్లా ఎస్పీ తెలియచేశారు.ఈ టాస్క్ లో పాల్గొన్న వారు సీసీఎస్ ఇన్స్పెక్టర్ డి.రాజా రెడ్డి పిసిలు నాగరాజు, దత్తు, చిట్టిబాబు, .ప్రశాంత్, బి.



ప్రశాంత్ ఆంజనేయులు పాల్గొన్నారు

## రైతు నేస్తం కార్యక్రమానికి పగడ్బందీగా ఏర్పాట్లు





**పండుగ వాతావరణంలో కార్యక్రమ నిర్వహణ**

**మెదక్... హవెళిఘన్పూర్ మండలం జూన్ 14**

హవేలీ ఘన్పూర్ మండలం రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ జిల్లా. 16వ తేదీ సోమవారం హవేలీ ఘన్పూర్ మండలం రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మైక్ ఏర్పాట్లు, వీడియో కాన్ఫరెన్స్ సిస్టం రైతులకు సీటింగ్ కెపాసిటీ. సంబంధిత వివరాలను వ్యవసాయ శాఖ అధికారి వినయ్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడ తారని, ఆ ప్రసారాన్ని అన్ని రైతునేస్తం కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారని తెలిపారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి, అధిక సంఖ్యలో రైతులు హాజరయ్యేలా చూసి, కార్యక్రమాన్ని సముచితంగా నిర్వహించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీతో ప్రతి ఇంట్లో పండుగవాతావరణం.

## నెలకొంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు

**మెదక్ జూన్ 14 :**

మెదక్ మున్సిపాలిటీలోని ఒకటో వార్డ్ ఔరంగాబాద్ లోని రేషన్ షాపును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... మూడు నెలల సన్న బియ్యం జూన్ నెలలోనే సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున అధికారులు సన్న బియ్యం పంపిణీలో జాప్యం చేయరాదని వేగవంతం చేయా లన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గతంలో ఎన్నడు లేని విధంగా దేశంలో ఎక్కడ పంపిణీ చేయని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని నిరుపేదలకు ఈ సంవత్సరం ఉగాది పర్వదినం నుండి ప్రారంభం కావడంతో జిల్లాలో సన్న బియ్యం తీసుకుంటున్న ప్రతి నిరుపేద కుటుంబాలలో సంబరాలు నెలకొన్నాయని చెప్పారు. జిల్లాలో మొత్తం 2,16,716 రేషన్ కార్డులు ఉన్నాయని. వీటి ద్వారా నెలకు 520 ఎఫ్ పి షాపుల ద్వారా సుమారు 4,522 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయబడుతుందని తెలిపారు. మూడు నెలల కోటా కలిపి మొత్తం 13,922 మెట్రిక్ టన్నులు అవసరం.



ఇందులో 8,800 మెట్రిక్ టన్నులు సుమారు 65% ఇప్పటికే జిల్లాలోని 7 ఎం ఎల్ ఎస్ పి స్టోరేజ్ పాయింట్ నుంచి 520 ఎఫ్ పి షాపులకు తరలించబడిందన్నారు.మూడు నెలలకు సరిపడా బియ్యం ఈనెల 1వ తేదీ నుండి ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగించనున్నారు. మూడు నెలల బియ్యాన్ని తీసుకున్న ప్రతి నిరుపేద కుటుంబం



ఇంట్లో పండుగ వాతావరణం నెలకొందని వివరించారు.పేదల ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయమని నిరుపేద కుటుంబాల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దారి కోసం రైతులు ధర్నా

**కాళ్లు మొక్కిన కనికరించని జిఎం అశోక్ శర్మ**

**చేగుంట జుట్టు 14**

: చేగుంట మండల కేంద్రంలోని జీవిక ఐరన్ ఫ్యాక్టరీ వద్ద రోడ్డుపై రైతులు ఆందోళన చేపట్టారు, అనంతరం దారి కోసం రైతులతో కంపెనీ యజమాన్యం జిఎం అశోక్ శర్మ రైతులతో కాళుమొక్కించుకోవడం చర్చనీయ ్మమైన అంశం. వివరాలకు వెళితే చేగుంట మండల పరిధిలోని అనంత సాగర్ శివారులో గల జీవిక ఐరన్ ఫ్యాక్టరీ వద్ద చేగుంట,అనంతసాగర్, గ్రామానికి చెందిన రైతులు, తమ పొలాలకు వెళ్లే దారి గత 50 సంవత్సరాలు నుండి ఉండగా, ఇప్పుడు కంపెనీ వారు తమ పొలాలకు, వ్యవసాయం చేయడానికి వెళ్లకుండా, చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడం జరుగుతుంది.తమకు దారి ఇవ్వాలని కంపెనీ యజమాన్యాన్ని ఎన్నిసార్లు కోరిన పట్టించుకోవడంలేదని రైతులు నేడు రోడ్డుపై బైఠాయించి, ఆందోళన చేపట్టారు. రోడ్డుపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి, రైతులు నర్సింలు మాట్లాడుతూ, మేము గత కొన్ని సంవత్సరాల నుండి వ్యవసాయం



చేయడానికి జీవిక పక్కనున్న దారి నుండి వెళ్లే వాళ్ళం, ఇప్పుడు యజమాన్యం చుట్టూ ప్రహరీ నిర్మించడం వల్ల, పోలాలకు, అక్కడ ఉన్న క్రీడ ప్రాంగణానికి దారి లేకుండా పోతుందని అన్నారు, విషయం తెలుసుకున్న చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు బక్క నర్సింలు, ముత్యాలు, పుల్లబోయిన భూపాల్, బండి నరసింహులు,గంగులు, నర్సింలు, పాల్గొన్నారు

## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ప్రమాద బీమా చెక్కును అందజేసిన

## మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్... రామాయంపేట మున్సిపాలిటీ జూన్ 14**

పార్టీ కోసం పని చేసే వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి అన్నారు శనివారం రామాయంపేట మున్సిపల్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త పరుపుగాళ్ల. నర్సింలు గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందడంతో పార్టీ ప్రమాద బీమా పథకం కింద 2 లక్షల రూపాయల చెక్కును మంజూరు చేపించి బాధితుడి భార్య పరుపుగాళ్ల. లావణ్యకు మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి అందజేశారు. ఈ



సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టణ,గ్రామ స్థాయి నుంచి పార్టీని పటిష్టపర్చడంలో కార్యకర్తల పాత్ర క్రియాశీలకమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. ప్రతి కార్యకర్తకు అండగా పార్టీ ఎల్లప్పుడూ ఉంటుంది అని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ పల్లె. జితేందర్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ బాదే. చంద్రం, నిజాంపేట్ మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ బిక్షపతి, మాజీ ఎంపిటిసి హైమద్, రామయంపేట మండల యూత్ అధ్యక్షులు ఉమామహేశ్వర్, నాయకులు మార్కు ధాత్తు, పోచమల. ఐలయ్య, మల్లేశం, రాములు, అసనుద్దీన్,నాగర్జున్ ,కృష్ణ గౌడ్, రమేష్ ఉన్నారు.

## జూదరుల పట్టివేత నగదు .. స్వాధీనం

**మెదక్,పాపన్నపేట,జూన్,14,**

మండలం పరిధి లోని నాగ్సాన్ పల్లి శివారులో బొమ్మ బోడుసు ఆడుతున్నారన్న సమాచారం మేరకు శనివారం టాస్క్ పోర్స్ పోలీసులు రైడ్ చేశారు.జూదం ఆడుతున్న 13 మందిని అదుపు లోకి తీసుకొని వారి పై కేసు నమోదు చేశారు. రూ.14.330 నగదు,మొబైల్ ఫోన్లు,స్వాధీనం చేసుకొని పాపన్నపేట్ ఠాణా లో అప్పగించిన ట్లు సీసీ ఎస్ ఇన్స్ పెక్టర్ డి.రాజా రెడ్డి తెలిపారు.ఈవిషయం పై జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడారు.యువత ఇలాంటి ఆన్ లైన్ బెట్టింగ్,క్రికెట్ బెట్టింగ్,జూదం,పేకాట ఆడుతూ అత్యాశకు పోయి జీవితాలు నాశనం చేసుకో వద్దన్నారు,ఆర్థికంగా నష్ట పోవడంతో పాటు ,కేసులు నమోదు అయితే ఉద్యోగ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని



సూచించారు.పేకాట,ఆన్ లైన్ మట్కా,జూదం,క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడే వారి సమాచారం తెలియజేయాలన్నారు .సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామ న్నారు.ఈటాస్క్ లో పీసీ లు నాగరాజు, దత్తు,చిట్టిబాబు,సి హెచ్.ప్రశాంత్,బి.ప్రశాంత్ ఆంజనేయులు పాల్గొన్నారు.

## యోగా ఆంధ్రాను విజయవంతం చేయండి

**ప్రతిరోజు యోగా చేస్తే మానసిక ఒత్తిడి దూరం:-**

**వైద్యాధికారిని సిరి చందనలి**

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి :**-యోగాసనాలు క్రమ పద్ధతిలో చేస్తే మన ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతిరోజు యోగా చేస్తే మానసిక ఒత్తిడి దూరం అవుతుందని క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సిరి చందన తెలిపారు. ఆరోగ్య సిబ్బందితో కలిసి డాక్టర్ సిరి చందన యోగాసనాలలో పాల్గొన్నారు. శనివారం ఉదయం యోగా ఆంధ్ర మాసోత్సవాల్లో మాక్ డ్రిల్ లో భాగంగా పల్నాడు జిల్లా క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యోగా ట్రయల్ రన్ కార్యక్రమం నిర్వహించారు యోగా శిక్షకురాలుగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రజిని వ్యవహరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని సిరి చందన మాట్లాడుతూ యోగాసనాలు , మన సంస్కృతి



సాంప్రదాయాలు గురించి భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నారు. ప్రతిరోజు యోగా చేయడం వలన సంతోషంగా ఆరోగ్యంగా ఉంటూ ఆసుపత్రికి వెళ్లే పని తగ్గుతుందన్నారు ప్రతి ఒక్కరూ యోగాంధ్రా కార్యక్రమంలో పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ నెల 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాల్లో తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు, పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి రవి ఆదేశానుసారం ఈనెల 18వ తేదీన అమరావతిలో బుద్ధుడి విగ్రహం వద్ద జరిగే యోగ ఆంధ్ర కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది అందరూ విధిగా కచ్చితంగా హాజరవల్సిందిగా ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దినచర్యలలో యోగా సాధన చేసుకోవాలన్నారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో మానసిక ఒత్తిడితో పాటు శారీరక శ్రమ అధికమై అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. ఒత్తిడిని యోగ సాధన ద్వారా అధిగమించవచ్చునని, యోగా సాధన శరీరానికి నూతన శక్తిని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి హిందువు ధర్మం కోసం పాటుపడాలి.



**భాగ్యనగర్ క్షేత్ర సంఘటన కార్యదర్శి గుమ్మల సత్యం జి.**

**పాపన్నపేట,జూన్,14,**

హిందూ ధర్మం కోసం హిందూ సమాజం కోసం ప్రతి ఒక్క హిందువు పనిచేయాలని భాగ్యనగర్ క్షేత్ర సంఘటన కార్యదర్శి గుమ్మల సత్యం జి అన్నారు, శనివారం మండల పరిధిలోని ఏడుపాయల్లో మెదక్ జిల్లా స్థాయి విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇందులో భాగంగా పలువురి కార్యకర్తలకు నూతన బాధ్యతలు అప్పగించార పాపన్నపేట మండల ప్రఖండ బజరంగ్దళ్ ప్రముఖ్ గా ఈదునూరి మల్లేశంను మెదక్ జిల్లా బజరంగ్దళ్ విద్యార్థి ప్రముఖ్గా బోలకృష్ణ లకు నూతన బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మెదక్ జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ, విశ్వహిందూ పరిషత్ మెదక్ సంఘటన కార్యదర్శి పుట్టి మల్లేశం ,మెదక్ జిల్లా కార్యదర్శి నీల శ్యామ్, బజరంగ్ దళ్ నాగరాజు, విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిశుభ్రతలో మిర్యాలగూడ పట్టణం తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండాలి

**సుందరీకరణలో పట్టణాన్ని తీర్చిదిద్దడానికి పారిశుద్ధ్య కార్మికులు అంకితభావంతో పనిచేయాలి - స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాలు....**

**మిర్యాలగూడ 14 జూన్ ( న్యూస్ : 9 )**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహించే పారిశుద్ధ్య కార్మికుల పనితీరును శనివారం తెల్లవారుజామున 5 గంటలకు స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జవాన్లు,వాహన డ్రైవర్లతో సమావేశం నిర్వహించి పట్టణ పారిశుద్ధ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.పట్టణ పరిశుభ్రత విషయంలో గతంలో లాగా మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటానంటూ హెచ్చరించారు. ఎప్పటికప్పుడు చెత్తను సేకరించి పట్టణాన్ని స్వచ్ఛ మిర్యాలగూడగా ఉంచాలని సూచించారు.ఆలోచన మాత్రమే కాదు ఆచరణలో కుడా నేనున్నానంటూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడిగా చెత్త వాహనాన్ని నడుపుకుంటూ పట్టణంలోని గాంధీనగర్ కు వెళ్లి స్వయంగా ఎమ్మెల్యే చెత్తను సేకరించడం స్థానికులు ఆశ్చర్యానికి లోనవ్వడం జరిగింది.అనంతరం పట్టణంలోని నేతాజీ కూరగాయల మార్కెట్ (గణేష్ కూరగాయల మార్కెట్) తో పాటుగా ఇతర ప్రాంతాలను కాలినడకన వెళ్లి పరిశీలించడం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అంటే దేవాలయం లాంటిదని దానిని మనం ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు.పారిశుద్ధ్య విషయంలో బాధ్యతగా తమ





విధులు నిర్వర్తించలేనివారు స్వచ్ఛందంగా తమవిధుల నుండి తప్పుకోవాలన్నారు.నిబద్ధతతో కూడిన బాధ్యతయుతంగా పనిచేసే కార్మికులకు మా నుండి ఎప్పుడు సహాయ సహకారాలతో అండగా ఉంటూ వారికి కావాల్సిన సదుపాయాలను ఎల్లప్పుడు ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.మిర్యాలగూడను తెలంగాణ రాష్ట్రంలోనే స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్క పట్టణ పౌరులు భాగస్వాములు కావాలని కోరారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఈఈ శ్రీధర్‌ను కస్టడీకి కోరుతూ ఏసీబీ పిటిషన్



**హైదరాబాద్,** : ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయనే అభియోగాలపై ఏసీబీ సు మేరకు నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నూనె శ్రీధర్ రిమాండ్‌లో ఉన్నట్లు తెలిసిందే. అయితే ఈఈ శ్రీధర్‌ను కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఏసీబీ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రూ.150 కోట్లకు పైగా శ్రీధర్ అక్రమంగా ఆస్తులను కూడబెట్టినట్లుగా ప్రాథమికంగా సమాచారం. అక్రమాస్తుల కేసులో మరిన్ని వివరాలు రాబట్టాల్సి ఉందని.. వారం రోజుల పాటు శ్రీధర్?ను విచారించేందుకు కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ కోరింది. మరికొందరి అధికారులపై ఏసీబీ ఆరా అక్రమాస్తుల కేసులో పట్టుబడిన కాళేశ్వరం ఈఈ శ్రీధర్ వ్యవహారంలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయని సమాచారం. దీంతో మరి కొంతమంది అధికారుల పాత్రపై ఏసీబీ ఆరా తీస్తోంది. శ్రీధర్ అక్రమాలు, అవకతవకలు కాళేశ్వరం కమిషన్ చైర్మన్ రాహుల్ బొజ్జా దృష్టికి వెళ్లినట్లు తెలిసింది. మరోవైపు ఈఎన్‌సీ అనిల్, శ్రీధర్ సంబంధాలపైకూడాఏసీబీఆరా తీస్తుందని తెలుస్తోంది.

# మరోసారి సిట్ విచారణకు ప్రభాకర్ రావు

**హైదరాబాద్, జూన్ 14:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేశారనే కేసులో ఇప్పటికే రెండుసార్లు ఆయనను సిట్ సుదీర్ఘంగా విచారించింది. ఈ క్రమంలో మరోసారి విచారణకు రావాల్సిందిగా సిట్ నోటీసులు పంపగా.. ఈరోజు (శనివారం) జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు ప్రభాకర్ రావు చేరుకున్నారు. అనంతరం సిట్ విచారణ మొదలైంది.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్ రావు అత్యంత కీలకంగా ఉన్నారు. ఆయన ఇచ్చిన ఆదేశాల మేరకే పనిచేశామంటూ కిందస్థాయి సిబ్బంది ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, తిరుపతి రావు, భుజంగరావు కన్ఫెషన్ స్టేట్‌మెంట్‌లో స్పష్టం చేశారు. గతంలో అరెస్ట్ అయిన నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా ప్రభాకర్ రావును విచారించగా.. ఆయన పోలీసులకు సహకరించని పరిస్థితి. పోలీసులు అడుగుతున్న ప్రశ్నలకు ధాటవేసే ధోరణిలో వ్యవహరించినట్లు సమాచారం. గతంలో జరిగిన అంశాలు తనకు గుర్తు లేదంటూ విచారణ నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు విచారించిన నిందితుల స్టేట్‌మెంట్‌ను ముందు ఉంచి ప్రభాకర్‌రావును విచారిస్తున్నారు సిట్ అధికారులు సాధారణ ఎన్నికల ఫలితాల అనంతరం ప్రభాకర్ రావు రాజీనా మా చేసి వెళ్లిపోయారు. ఆ తరువాత నాలుగు గంటల వ్యవధిలోనే ఎస్ఐబీ కార్యాలయంలోని హార్డ్ డిస్క్‌లు మాయం అయ్యాయి. ప్రణీత్ రావు వీటన్నింటినీ కూడా ధ్వంసం చేసి మూసీలో పడేశారు. ఎవరి ఆదేశాల మేరకు ధ్వంసం చేశారని గతంలో ప్రణీత్ రావును విచారించగా ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు ఇదంతా చేశానంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారు. అయితే తాను ఎవరికీ ఆదేశాలు ఇవ్వలేదని ప్రభాకర్ రావు చెప్పుకొస్తు న్నారు. ఆదేశాలు ఇస్తే అందుకు సంబంధించిన ఉత్తర్వుల కాపీలను చూపించాలంటూ పోలీసులకే ఎదురు ప్రశ్నలు వేస్తున్న పరిస్థితి. అంతేకాకుండా ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక ప్రశ్నలు సంధించగా.. ఆయన మౌనం వహించినట్లు సమాచారం. ఈ క్రమంలో సిట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో నలుగురు నిందితులను ఒకచోట చేర్చి విచారించి ప్రభాకర్ రావు నుంచి సమాధానాలు రాబట్టాలని సిట్ భావిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ప్రభాకర్ రావుతో పాటు ప్రణీత్‌రావు, భుజంగరావు, తిరుపతిరావులను కూడా విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.




# ఎల్లుండి ఇంటర్ అడ్వాన్స్‌డ్ ఫలితాలు

**హైదరాబాద్,** : ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు ఈనెల 16వ తేదీన విడుదల చేయనుంది. సోమవారం మధ్యాహ్నం ఫలితాలను విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 22 నుంచి మే 29 వరకు నిర్వహించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు సహా మార్కులు పెంచుకోవాలనుకునే విద్యార్థులు కూడా ఈ పరీక్షలు రాశారు. దీంతో ఈ సారి ఇంటర్ సప్లిమెంటరీలో విద్యార్థుల సంఖ్య భారీగా పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 4.2 లక్షల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యారు.




# హైదరాబాద్‌లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఐటీ హబ్, స్మార్ట్ సిటీగా పేరుగాంచినప్పటికీ.. ఇటీవల డ్రగ్స్ కేసులు, మత్తుమందుల వినియోగం బాగా పెరిగిపోతున్నాయి. యువత వీటి బారిన పడి జీవితాలను కోల్పోతున్నారు. ముఖ్యంగా పబ్‌లు, క్లబ్‌లల్లో డ్రగ్స్ వినియోగం పెరిగిపోతోంది. ఈ క్రమంలో ఎస్ఓటీ మాదాపూర్ పోలీసులు శనివారం నిర్వహించిన తనిఖీలు సంచలనంగా మారాయి.భాగ్యనగరంలో ఎస్ఓటీ మాదాపూర్ పోలీసులు ఇవాళ(శనివారం) విస్తృత తనిఖీలు చేపట్టారు. గచ్చిబౌలిలోని పలు పబ్బులపై ఎస్ఓటీ పోలీసులు రైడ్స్ చేశారు. ఎస్ఎల్ఎన్ టెర్మినల్ మాల్‌లోని పబ్బుల్లో, క్లబ్ రోగ్, ఫ్రాట్‌హౌస్ పబ్‌లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ రైడ్స్‌లో భాగంగా ఎస్ఓటీ పోలీసులు డ్రగ్స్ టెస్టులు నిర్వహించారు. మొత్తం నలుగురికి గంజాయి పాజిటివ్‌గా తేలింది. గంజాయి పాజిటివ్ వచ్చినవారిలో ఫ్రాట్ హౌస్ పబ్ డీజే ప్లేయర్ శివ ఉన్నారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పబ్ డీజే ప్లేయర్‌కి డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి. ఎవరి దగ్గర కొనుగోలు చేశాడు. ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణాల్లో పోలీసులు విచారణ చేస్తున్నారు. శివతో పాటు డ్రగ్స్ పాజిటివ్‌గా తేలిన మరో ముగ్గురిపై కూడా కేసులు నమోదు చేసి వారి సమాచారాన్ని కుటుంబ సభ్యులకు ఎస్ఓటీ మాదాపూర్ పోలీసులు తెలిపారు. డ్రగ్స్ బారిన పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ గురించి ఎలాంటి




## ఇంతకీ డంపింగ్‌యార్డు రద్దు అయ్యేదెన్నడో..

# 130వ రోజుకు నిరాహారదీక్షలు

**మ్మడిదల, జూన్ 14 :** ప్యారానగర్ డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్న రైతు జేఏసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. శనివారానికి 130వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షల్లో రైతు జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారానగర్ గ్రామశివారులో ఏర్పాటు కాబోతున్న డంపింగ్‌యార్డు (ఎంఎస్‌డబ్ల్యూ)ను రద్దు చేసేదెప్పుడో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాలుగు నెలలకుపైగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మనస్సు కరుగడం లేదని వాపోతున్నారు. ఇలాంటి మొండి వైఖరి ఉన్న రాష్ట్ర పాలకవర్గాన్ని ఎప్పుడు చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల గోడు పట్టించుకోని సర్కారుకు భవిష్యత్‌లో మంచి గుణపాఠం మిగులుతుందని హెచ్చరించారు. ఇకనైనా సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు మొండివైఖరిని విరమించుకుని అనుమతిచ్చిన డంపింగ్‌యార్డును రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



# ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్‌పై కూనంనేని సాంబశివరావు షాకింగ్ కామెంట్స్

**హనుమకొండ:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ ఇప్పుడు రాజకీయాల్లో ఒక కొత్త చర్చకు దారితీసింది. బీజేపీతో బీఆర్ఎస్ కలవబోతుందనే కవిత ప్రకటనపై పలువురు రాజకీయ నేతలు స్పందిస్తున్నారు. తాజాగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత ప్రకటనతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య ఉన్న రహస్య ఒప్పందం బయటపడిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ షర్మిల స్థితిగతులు ఎలా ఉన్నాయో..తెలంగాణలో కవిత పరిస్థితి కూడా అలాగే ఉందని ఆయన విమర్శించారు. ఇవాళ(శనివారం) హనుమకొండలో కూనంనేని సాంబశివరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల సొమ్మును ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దని సూచించారు. కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాళేశ్వరం అంటే కేసీఆర్ అన్నోళ్లు ఇప్పుడు నోరు మూసుకున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో అన్నీ తానే అన్న కేసీఆర్ ఇప్పుడు తనకు సంబంధం లేదని ఎందుకు అంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. మహారాష్ట్ర పర్మిషన్ ఇవ్వలేదని మాజీ మంత్రి హరీష్‌రావు అంటున్నారని చెప్పారు. గతంలో 140మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్ట్ కట్టాలని తాము డిమాండ్ చేశామని గుర్తుచేశారు. కాళేశ్వరం నిర్మించాక ఒక చుక్కనీరు అదనంగా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. పంటలకు వచ్చేవి ఎల్లంపల్లి నీళ్లేనని స్పష్టం చేశారు కూనంనేని సాంబశివరావు.కేంద్ర ప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. కమ్యూనిస్టుల మృతదేహాలను చూసి కేంద్రం భయపడుతోందని చెప్పారు. పోలీసుల కాల్పుల్లో చనిపోయిన మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. పేదలు లేని దేశంగా ఇండియాని చూపాలని మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. నెలకు రూ.8 వేల ఆదాయం ఉంటే ధనికులు ఎలా అవుతారని ప్రశ్నించారు. పేదలను మోదీ ప్రభుత్వం దగా చేస్తోందని ఫైర్ అయ్యారు. నెలకు రూ. 20వేల ఆదాయం ఉన్నా కూడా పేదవారిగానే పరిగణించాలని కూనంనేని సాంబశివరావు కోరారు.



# రాజీపడితే ఇరువర్గాలు గెలిచినట్టే : జడ్జి కీర్తిచంద్రిక రెడ్డి

**ఇల్లెందు, జూన్ 14 :** కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న పోలీస్ కేసులు రాజీపడదగిన, మనోవర్తి , గృహ హింస, చెక్ బౌన్స్, ప్రామిసరీ నోటు కేసుల్లో ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజీ కుదుర్చుకున్నట్లైతే ఇరు వర్గాలు గెలిచినట్లే అవుతుందని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తిచంద్రిక రెడ్డి అన్నారు. శనివారం ఉదయం స్థానిక ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఇల్లందు మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజీపడదగిన కేసుల్లో కక్షిదారులు రాజీపడితే ఎంతో విలువైన కాలాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చన్నారు. కక్షిదారులు పంతాలకు పోకుండా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారుఅనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి చేతుల మీదుగా కక్షిదారులకు మొక్కలు పంపిణీ చేశారు. విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తీక్, సీనియర్ న్యాయవాదులు పెద్దూరి వెంకట నరసయ్య, పప్పుల గోపీనాథ్, దంతాల ఆనంద్, ఎస్.వెంకటేశ్వర్లు, జూనియర్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్‌లో మరింత పెరగనున్న ఓటర్లు.. తుది జాబితాపై ఎన్నికల అధికారుల కసరత్తు

**జూబ్లీహిల్స్, జూన్ 14:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ తుది ఓటరు జాబితా సిద్ధం చేసేందుకు ఎన్నికల అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ (ఎలక్షన్) మంగతాయారు గత రెండు రోజులుగా క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో త్వరలో ఇక్కడ ఉప ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషన్ త్వరలో ప్రకటించనున్నారు. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.యూసుఫ్‌గూడలోని జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ కార్యాలయంలో ఈఆర్ఓ జాకియా సుల్తానా ఆధ్వర్యంలో ఏఆర్‌వో, ఖైరతాబాద్ తహసీల్దార్ నయీముద్దీన్ ఇతర ఏఈఆర్‌వోలు బూత్ స్థాయి ఎన్నికల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రతివారం రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశాలు నిర్వహిస్తూ పారదర్శక ఓటర్ల జాబితాను సిద్ధం చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ), యూసుఫ్‌గూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియ సుల్తానా ఆధ్వర్యంలో తుది ఓటరు జాబితా సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో బూత్ స్థాయిలో ఓటరు జాబితా ప్రక్షాళనపై అధికారులు దృష్టి సారించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుతో ఇప్పటికే ఇక్కడి నుంచి తరలి వెళ్లిన వారితో పాటు వివిధ కారణాలతో నియోజకవర్గాన్ని వదిలి వెళ్లిన వారి పేర్లు.. మృతి చెందిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రతి ఏడాది జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్ 1 వ తేదికి 18 ఏండ్లు నిండిన వారి నుంచి ఆన్ లైన్, ఆఫ్ లైన్ లలో దరఖాస్తు లు స్వీకరిస్తూ నాలుగు సార్లు ఓటరు నమోదును చేపడుతున్న ఎన్నికల అధికారులు కొత్త ఓటర్ల పై దృష్టి పెడుతున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన ముమ్మరంగా చేపడుతున్నారు.జూబ్లీహిల్స్ లో 3,90,864 మంది ఓటర్లు..జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో 329 పోలింగ్ బూత్‌ల పరిధిలో 3,90,864 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 2,03,406 పురుషులు, 1,87,434 మంది మహిళలు, 24 మంది ఇతరులు ఉన్నారు. జూబ్లీహిల్స్‌లోని అన్ని పోలింగ్ బూత్‌ల పరిధిలో పక్కా ఓటరు జాబితా సిద్ధం చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు ఓటరు నమోదు.. సవరణలు



## డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేస్తా :

# కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

**పటాన్ చెరు, జూన్ 14:** వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలో ఉన్న అంబేద్కర్ కాలనీలో పర్యటించి డ్రైనేజీ సమస్యను తెలుసుకున్నారు.కాలనీలడ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో పలు చోట్ల నాలా జామ్ కావడం జరుగుతుందని ఈ సందర్భంగా కాలనీవాసులు తెలిపారు. నాలాలో చెత్త మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు జీహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి సమీక్ష చేస్తానన్నారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. భారీ వర్షాలు పడే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మురికి కాలువల వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని మెట్టు కుమార్ యాదవ్ తెలిపారు.



# కేసుల సత్వర పరిష్కారానికి రాజీయే మార్గం

**మహబూబాబాద్:** కక్షిదారులు తమ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని జిల్లా కోర్టు జడ్జి మహమ్మద్ రఫీ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలు క్షనికావేశంలో గొడవలు, ఘర్షణలకు దిగి తమ అమూల్యమైన సమయ ాన్ని వృధా చేసుకోకూడదని సూచించారు. చిన్న విషయాలకే పోలీస్ స్టేషన్లకు వెళ్లి కేసులు పెట్టి ఇబ్బందులకు గురికావద్దని పేర్కొన్నారు. భార్యాభర్తల కేసులు, కుటుంబ తగాదాలు, భూములకు సంబంధించిన విషయాలను రాజీమార్గంలో పరిష్కరించుకునే చక్కని అవకా శం ఉందని, దీనిని కక్షీదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపుల్ సీనియర్ స్వాతి, మురారి, కృష్ణతేజ్, న్యాయవాదులు పాల్గొన్నారు.రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవాలి ములుగు: పెండింగ్ కేసులను కక్షిదారులు రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని ములుగు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్వీపీ సూర్య చంద్రకళ అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా ములుగులోని కోర్టు భవనాల సముదాయంలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్షణికావేశంలో నమోదైన కేసుల పరిష్కారానికి రాజీమార్గాన్ని ఎంచుకుంటే కక్షిదారులకు విలువైన సమయం ఆదా అవడంతో పాటు ప్రశాంత జీవనం పొందే అవకాశం లభిస్తుందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే లోక్ అదాల త్‌ను వినియోగించుకోవాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో కోర్టు న్యాయమూ ర్తులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే పల్లా త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

**బచ్చన్నపేట, జూన్ 14 :** ఎర్రవల్లి కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో గాయపడి సోమాజిగూడలోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆ నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కట్కూరు రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో వీఎస్ఆర్ నగర్ మాజీ సర్పంచ్ కోనేటి స్వామి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోనేటి స్వామి మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వర స్వామి కృపతో పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. జనగామ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నిత్యం పరితపించే నాయకుడు విద్యా ప్రదాత, ఆరోగ్య ప్రదాత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. త్వరగా కోలుకొని ప్రజల ముందుకు రావాలని భగవంతుని వేడుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు కళ్యాణం ధనంజయ్, కోనేటి నరేష్, శ్రీరాములు హరి, యోగిరాం జిట్ట శ్రీకాంత్, రజినీకాంత్, నరసింహులు, భాను తదితరులు పాల్గొన్నార



# తిమ్మాపూర్ జాతీయ రహదారి పై మామిడిపండ్ల లారీ బోల్తా

**అందినకాడికి తీసుకెళ్లిన ప్రజలుతిమ్మాపూర్ జాతీయ రహదారిపై మామిడిపండ్ల లారీ బోల్తా.. అందినకాడికి తీసుకెళ్లిన ప్రజలు**



**కొత్తూరు:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని తిమ్మాపూర్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున షాద్‌నగర్ వైపు నుంచి మామిడిపండ్ల లోడ్‌తో వస్తున్న లారీ తిమ్మాపూర్ వద్ద జాతీయ రహదారిపై అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో అందులోని మామిడిపండ్లు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి.కాగా, లారీ బోల్తాపడిన విషయం తెలుసుకున్న ప్రజలు ఘటనా స్థలానికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. రోడ్డుపై పడిన మామిడిపండ్లను ఏరుకుని సంచుల్లో, బుట్టల్లో నింపుకుని తీసుకెళ్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రేవంత్ మాట్లాడినవి భగవద్గీత ప్రవచనాలా.. ఆయనపై కేసులు పెట్టరా.. వై.సతీశ్‌రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్, :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసు పెట్టడంపై బీఆర్ఎస్ నేత వై.సతీశ్ రెడ్డి మండిపడ్డారు. అనుచిత వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ మీద కేసు పెట్టారని.. మరి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడినవి భగవద్గీత ప్రవచనాలా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి మీద కేసు పెట్టరా అని నిలదీశారు. ఈ మేరకు ఆయన సోషల్‌మీడియా వేదికగా స్పందించారు. గతంలో రేవంత్ రెడ్డి మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను పోస్టు చేశారు.కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు మీద ఏదో ఒక కేసు పెట్టి, విచారణ పేరు మీద పిలిచి, అవసరమైతే అరెస్టు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని వై.సతీశ్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికలకు, కేసులను మా నాయకత్వం భయపడదని.. మా కార్యకర్తలు భయపడరని స్పష్టం చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా



ఉన్నారని తెలిపారునీ మీద ఎన్ని కేసులు పెట్టాలి గుంపు మేస్త్రీ : బీఆర్ఎస్‌బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై) కాంగ్రెస్ సర్కార్ తాజాగా మరో కేసు బనాయించింది. కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫిర్యాదుతో సైబర్ క్రైమ్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సీసీఎస్ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని, ఆయనపై చర్యలు తీసుకోవాలని అందులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేటీఆర్‌పై పోలీసులు ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు. దీనిపై బీఆర్ఎస్ పార్టీ కూడా ట్విట్టర్(ఎక్స్) వేదికగా తీవ్రంగా స్పందించింది. రేవంత్ రెడ్డి చేస్తున్న హౌలా పనులను ప్రశ్నిస్తూ హౌలా అని అన్నందుకే కేటీఆర్‌పై కేసు పెట్టారని మండిపడింది. మరి రోజూ నోటికి వచ్చినట్లు నీ కంపు నోటితో అందర్నీ తిట్టే నీ అడ్డమైన బూతులకు, నీ మీద ఎన్ని కేసులు పెట్టాలి గుంపు మేస్త్రీ అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించింది.

# ఘనంగా కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్.. ఆకట్టుకున్న వైమానిక విన్యాసాలు



**హైదరాబాద్, :** హైదరాబాద్‌లోని దుండిగల్‌లోని ఎయిర్ ఫోర్స్ అకాడమీ)లోని 215 కోర్సుకు సంబంధించిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ శనివారం విజయవంతంగా జరిగింది. భారత వైమానిక దళం లోని వివిధ శాఖలలో ఫ్లైట్ క్యాడెట్‌ల ప్రీ-కమిషనింగ్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. 254 మంది గ్రాడ్యుయేషన్ క్యాడెట్ లతో పరేడ్ నిర్వహించారు. ఎయిర్ స్టాఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ఈ కవాతును సమీక్షించి క్యాడెట్‌ల నుంచి గౌరవవందనం స్వీకరించారు .ఈ వేడుకలో, గ్రాడ్యుయేటింగ్ ట్రైనీలకు ఏపీ సింగ్ 'ప్రెసిడెంట్స్ కమిషన్'ను ప్రదానం చేశారు. ఈ వేడుకలో ఐఏఎఫ్ ఫ్లైట్ క్యాడెట్‌లు, భారత నావికాదళం, భారత కోస్ట్ గార్డ్ అధికారులు, ఒక విదేశీ అధికారికి శిక్షణ విజయవంతంగా పూర్తయిన సందర్భంగా 'వింగ్స్' ప్రదానం చేశారు. ఫ్లయింగ్ బ్రాంచ్ నుంచి ఫ్లైట్ క్యాడెట్, మెరిట్ ప్రకారం మొదటి స్థానంలో నిలిచిన వ్యక్తికి 'ప్రెసిడెంట్స్ ప్లేక్', 'చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్ స్వోర్డ్ ఆఫ్ ఆనర్' ప్రదానం చేశారు. గ్రౌండ్ డ్యూటీలో మెరిట్ క్రమంలో మొదటి స్థానంలో నిలిచిన ఫ్లైట్ క్యాడెట్‌కు ప్రెసిడెంట్స్ ప్లేక్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వైమానిక విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

# డిగ్రీ విద్యార్థులకు అలర్ట్.. ఈ నెల18లోగా ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టు చేయకుంటే సీటు పోయినట్లే!

**హైదరాబాద్, :** డిగ్రీ ఫస్టియర్ విద్యార్థులకు అలర్ట్. దోస్త్ లో సీటు పొందిన విద్యార్థులు తప్పనిసరిగా ఆన్ లైన్ సెల్ఫ్ రిపోర్ట్ చేయాల్సిందే. లేదంటే వచ్చిన సీటును చేజేతులా చేజార్చుకున్నట్లే. డిగ్రీ ఆన్ లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) రెండో విడత సీట్లను శుక్రవారం కేటాయించారు. ఈ విడుతలో 43,568 మంది విద్యార్థులు సీట్లను దక్కించుకున్నారు. వీరే కాకుండా మొదటి విడతలో సీట్లు పొందిన వారిలో 6,077 మంది బెటర్మెంట్ కోసం రెండో విడత కౌన్సెలింగ్‌లోనూ పాల్గొని సీట్లు దక్కించుకున్నారు. వీరంతా ఈ నెల 18లోగా ఆన్ లైన్ సెల్ఫ్ రిపోర్ట్ చేయాల్సి ఉంది. గడువులోగా సెల్ఫ్ రిపోర్ట్ చేయకపోతే వచ్చిన సీటును కోల్పోయినట్లే. ఆయా సీటును రద్దుచేసి, మరో విడతకు బదలాయిస్తారు.చేజార్చుకున్న 19 వేల




మందిదోస్త్ మొదటి విడతలో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయని కారణంగా 19వేల మంది విద్యార్థులు సీట్లను కోల్పోయారు. ఒక్క కారణంతో అంత మంది సీట్లను కోల్పోయారు. దోస్త్ మొదటి విడత కౌన్సెలింగ్‌లో 60,428 మంది సీట్లను దక్కించుకున్నారు. అయితే ఆన్ లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు ముగిసే వరకు కేవలం 41,285 మంది మాత్రమే రిపోర్ట్ చేశారు. రిపోర్ట్ చేయనివారంతా వచ్చిన సీట్లను కోల్పోయారు. దీంతో కథ మొదటికొచ్చింది. ఈ నేపథ్యంలో రెండో విడతలో సీట్లు దక్కించుకున్న 43వేల మంది గడువులోగా ఆన్ లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి సూచించారు. లేదంటే వీరు కూడా సీట్లను కోల్పోవాల్సి ఉంటుందని చెప్పారు.

# గచ్చిబౌలి పబ్‌లలో పోలీసుల దాడులు నలుగురికి డ్రగ్స్ పాజిటివ్



**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని గచ్చిబౌలి మాదాపూర్‌లోని పలు పబ్‌లలో ఎస్వోటీ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలిలోని ఎస్ఎల్ఎస్ టెర్మినల్ మాల్‌లో ఉన్న క్లబ్ రౌగ్ పబ్, ఫ్రాట్ హౌస్ పబ్‌లు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నట్లు గుర్తించారు. క్లబ్ రఫ్ పబ్‌లో తనిఖీలో భాగంగా పలువురికి డ్రగ్స్ పరీక్షలు చేశారు. దీంతో నలుగురు యువకులు గంజాయి తీసుకున్నట్లు నిర్ధారణ అయింది. వారిలో డీజే ప్లేయర్ శివ కూడా ఉన్నారు. దీంతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదుచేసిన మాదాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రైవేటు స్కూళ్లలో దోపిడీ.. పాఠశాలల్లో జోరుగా పుస్తకాలు, యూనిఫామ్ విక్రయాలు

**జహీరాబాద్, జూన్ 14 :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని ప్రైవేటు పాఠశాలల, కార్పొరేట్ యాజమాన్యాలు నిబంధనలను అతిక్రమిస్తున్నాయి. స్కూల్‌లోనే పుస్తకాలు కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు. ఇందుకు ఏకంగా స్కూళ్లల్లోనే స్టాల్స్ ఏర్పాటు చేశారు. బుక్స్ మాత్రమే కాదు.. యూనిఫాం, టై, బెల్టులు తమ వద్దనే కొనాలని అంటున్నారు. దీంతో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం, టై, బెల్టుల అమ్మకాలతో పాఠశాలల దుకాణాలను మరిపిస్తున్నాయి. ప్రైవేటు బడుల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యనందించాల్సిన యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా విద్యతో వ్యాపారం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాదు.. నర్సరీ మొదలుకొని పదో తరగతి వరకు స్టడీ మెటీరియల్, అదీ ఇదీ అంటూ వేలాది రూపాయల వసూలు చేస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా నిబంధనలను భేఖాతరు చేస్తున్నా సంబంధిత అధికారులు పాఠశాలల వైపు కన్నెత్తి చూడక పోవడం విమర్శలకు తావిస్తోంది.అధిక ఫీజులు.. వసతులు కరువునియోజవర్గంలోని ఆయా మండలాల్లో ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కంటే ఎక్కువ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలు వసతులు కల్పించటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు




వినవస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లో సామర్థ్యానికి మించి ఇరుకు గదుల్లో 30 నుంచి 50 వరకు విద్యార్థులను కూర్చొబెట్టి పాఠ్యాంశాలు బోధిస్తుండటంతో పాఠ్యాంశాలు అర్థమయ్యేదెలా అని తల్లిదండ్రులు వాపోతున్నారు. మరో వైపు కొన్ని పాఠశాలలో వేలాది మంది విద్యార్థులుంటే టాయిలెట్లు, బాత్‌రూమ్‌లు పదుల సంఖ్యలో ఉండటంతో క్యూలో నిలబడి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇక నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందని తల్లిదండ్రులు వాపోతున్నారు.షాపులుగా మారిన పాఠశాలలు..పాఠశాలలు ప్రారంభమైన నాటి నుంచే ప్రైవేటు పాఠశాలలు షాపులుగా మారాయనే ఆరోపణలు వినవస్తున్నాయి. పాఠశాల ప్రారంభం నుంచి విద్యార్థుల స్టడీ మెటీరియల్ కొనాలనే ఉపాధ్యాయుల ఒత్తిడితో తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతన్నారు. ప్రారంభంలో పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలతో పాఠ్యాంశాలు మొదలుపెట్టాల్సిన ఉపాధ్యా యులు టై, బెల్టులు, యూనిఫాం, షూ, స్టడీ మెటీరియల్ తప్పనిసరని చెప్పటంతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థికభారంతో సతమతమవుతున్నారు.అధిక ఫీజుల నియంత్రణపై అధికారుల పట్టింపేది ?కూలీ, నాలీ పనులు చేసుకొని పిల్లలను చదివించాలనే తల్లిదండ్రులకు ఫీజులు చెల్లించలేక ఆర్థికంగా చితికిపోతున్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అధికంగా ఫీజులు పెంచడంతో నిరుపేద, మధ్య తరగతి ప్రజలకు పెనుభారంగా మారింది. అధిక ఫీజులను నియంత్రించాల్సిన అధికారులు సైతం తమకేమి సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తూ పాఠశాలల వైపు కన్నెత్తి చూడటం లేదని విద్యార్థి సంఘాల నేతలు, తల్లిదండ్రులు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. దీంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల మోత మోగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లపై దృష్టి సారించి నివారించాలని కోరుతున్నారు.

# బైక్‌పై నుంచి కిందపడ్డ వృద్ధ దంపతులు భార్య మృతి, భర్తకు తీవ్రగాయాలు

**ఆత్మకూరు, :** హనుమకొండ జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ శివారులో ద్విచక్రవాహనంపై నుంచి కిందపడి వృద్ధురాలు మృతిచెందింది. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రేలకుంట పంచాయతీ పరిధిలోని రాజిరెడ్డిపల్లికి చెందని బోలకొండ నరహరి, సౌభాగ్య(64) దంపతులు శనివారం ఉదయం హనుమకొండకు బయల్దేరారు. నీరుకుళ్ల శివారు పత్తిపాక క్రాస్ వద్ద ద్విచక్రవాహం అదుపుతప్పడంతో వెనుక కూర్చున్న సౌభాగ్య కిందపడింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయం కావడంతో సౌభాగ్య అక్కడికక్కడే




మరణించింది. బైక్ నడిపిన నరహరికి తీవ్రగాయాలు కావడంతో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. భర్త పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# ఏటూరునాగారంలో ఘనంగా బొడ్రాయి 3వ వార్షికోత్సవ వేడుకలు

**ఏటూరు నాగారం, జూన్ 13:** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో శనివారం బొడ్రాయి 13వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బొడ్రాయి ప్రతిష్టించి 13 సంవత్సరాలు కావస్తున్నా నేపథ్యంలో వేడుకలను చేపట్టారు.వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఉదయాన్నే బొడ్రాయి వద్ద ప్రత్యేక అలంకరణలు చేశారు. అనంతరం ప్రధాన అర్చకులు ఎల్లాప్రగడ రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో సహస్ర ఘటాభిషేకం, క్షీరాభిషేకం నిర్వహించి వార్షికోత్సవ పూజలను నిర్వహించారు. గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని పంటలు సమృద్ధిగా పండేందుకు



ఆశీర్వదించు తల్లి అంటూ పూజలు నిర్వహించారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి కాపాడాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ అధ్యక్షుడు పోగుల లక్ష్మీనారాయణ, సభ్యులు నిర్వాహకులు కత్తెర శ్రీనివాస్ నూతి రమేశ్, వేణుగోపాల్, లాహుటి మనోహర్, బచ్చు సత్యనారాయణ కుమార్, రామాలయం కమిటీ చైర్మన్ అల్వాల శ్రీనివాస్, శివాలయం కమిటీ చైర్మన్ మడుగురి ప్రసాద్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే ముఠా గోపాల్

**కవాడిగూడ, జూన్ 14:**



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు పాటించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ సూచించారు. సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ (ఎస్ఆర్‌డీ), జనహిత ఫౌండేషన్, కిమ్స్ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం భోలక్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ముఠా గోపాల్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో వచ్చే వాతావరణ మార్పుల కారణంగా వచ్చే వ్యాధులతో అనారోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని అన్నారు. అనారోగ్య సమస్యలు ఎదురైన వెంటనే డాక్టర్లను సంప్రదించాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ వైద్య సంస్థలు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు అందించే వైద్య సేవలను మురికివాడల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ వైద్య శిబిరంలో దాదాపు 200 మందికి బీపీ, షుగర్, గైనిక్, ఆర్థోపెడిక్, కంటిపరీక్షలు, న్యూరో తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైనవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# పల్లెబాటలో ఝాన్సీ రెడ్డిని నిలదీసిన ప్రజలు.. సైలెంట్‌గా జారుకున్న కాంగ్రెస్ నేత

**పెద్దవంగర, :** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్త, టీపీసీసీ నేత ఝాన్సీ రెడ్డిని ప్రజలు నిలదీశారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం మోత్య తండాలో నిర్వహించిన పల్లె బాట కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు తమ సమస్యలు విన్నవించుకునేందుకు గ్రామస్తులు ప్రయత్నించారు. కానీ వాళ్ల సమస్యలు వినకుండా ఆమె అర్ధాంతరంగా అక్కడి నుంచి వెళ్లిపోయారు.పల్లె బాటలో భాగంగా మోత్యతండా గ్రామాన్ని సందర్శించిన ఝాన్సీ రెడ్డిని గ్రామస్తులు అడుగు అడుగునా సమస్యలతో నిలదీశారు. తండాలో తాగునీటి సమస్య ఉందని, విద్యుత్ సమస్యలు ఉన్నాయని, ప్రభుత్వ పథకాల అమలులో తలెత్తుతున్న లోపాలపై గ్రామస్తులు ఝాన్సీ రెడ్డిని



నిలదీశారు. అయితే ఈ ప్రశ్నలు ఎదురయ్యే సరికి ఆమె స్పందించకుండా అక్కడి నుంచి వెళ్తుండటంతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది."ఇలా ప్రజల సమస్యలు పట్టించుకోకుండా వెళ్లిపోతే నాయకుల అవసరం ఏమిటి?" అంటూ స్థానికులు అసహనం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధిగా ప్రజల కష్టాలు వినడం బాధ్యతగా ఉండాల్సిన సమయంలో, ఝాన్సీ రెడ్డి ప్రవర్తన పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజా సమస్యలు వినకపోతే పల్లె బాట కార్యక్రమం ఎందుకు ?అత్తా కోడళ్లపై తిరగబడుతున్న పాలకుర్తి నియోజకవర్గం ప్రజలుపాలకుర్తి నియోజకవర్గంలో ఏ ఊరికి వెళ్ళినా అత్త ఝాన్సీ రెడ్డి, కోడలు యశస్విని రెడ్డిని తరిమికొడుతున్న ప్రజలు

# తిరిగొస్తానని అమ్మ చెప్పింది'.. విమాన ప్రమాద మృతురాలి కుమార్తె ఎదురుచూపులు

**హ్మదాబాద్** లో గత గురువారం మధ్యాహ్నం జరిగిన విమాన ప్రమాదం వందల ఇళ్లలో విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో విమానంలో ప్రయాణిస్తున్న 241 మంది, బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ బిల్డింగులో ఉన్న 33 మంది ప్రాణాలు మంది సిబ్బంది, ఇద్దరు పైలట్‌లు ఉన్నారు. ఆ 10 మంది సిబ్బందిలో మహారాష్ట్రకు చెందిన అపర్ణ మహాదిక్ ఒకరు. ఆమె ఎన్సీపీ ఎంపీ సునీల్ తట్కరేకు బంధువు. మహారాష్ట్ర మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ఆదితి తట్కరే.. అపర్ణకు వదిన అవుతుంది. ప్రమాదంలో ఆదితి మరణించడంతో..



ఇటీవలే ఓ బర్త్‌డే పార్టీలో ఆమెను కలిసిన విషయాన్ని ఆదితి తట్కరే గుర్తుచేసుకున్నారు.అయితే ప్రమాదంలో ఆదితి తట్కరే ప్రాణాలు కోల్పోయినా ఈ విషయాన్ని చిన్నారి అయిన ఆమె మాట్లాడేందుకు ఆ చిన్నారి మాటిమాటికి తన తల్లికి ఫోన్ చేస్తుండటం చూపరులను కంటతడిపెట్టిస్తోంది. 'తిరిగొస్తానని అమ్మ చెప్పింది' అంటూ ఆ బాలిక అమాయకంగా ఎదురుచూస్తుండటం కలచివేస్తుంది. డీఎన్ఏ శాంపిల్స్ సరిపోలే వరకు బాలికకు విషయం చెప్పవద్దనే ఉద్దేశంతోనే చెప్పలేదని ఆదితి తట్కరే తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily


# విమానయాన రంగం పురోగమించాలి !

అహ్మదాబాద్ విమాన దుర్ఘటన నుంచి మనం ఎన్నో పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ప్రధానంగా సాంకేతికంగా మరింత నైపుణ్య సాధించాలి. విమానయాన రంగంలో నైపుణ్యాలకు పెద్దపీట వేయాలి.విమనాలు బయలుదేరే ముందు కనీసం దాని సామర్థ్యం, లోపాలను పరిశీలించి ఓకే చేసిన తరవాతనే ప్రయాణానికి అనుమతి ఇవ్వాలి. ఇప్పటి వరకు అలాగే జరుగుతున్నా తాజా ఘటనతో లోపాలను వెలికి తీయాలి. అలాగే ఎయిరిండియా విమానం కూలడానికి రెండు ఇంజిన్లు ఫెయిల్ అయ్యాయని అంటున్నారు. అది ఢిల్లీ నుంచి బయలుదేరి వచ్చిందని అంటున్నారు. అలాంటప్పుడు ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై లోతుగా విశ్లేషణ చేయాలి. ఇకపోతే విమానయానరంగ నిపుణులను తయారు చేసుకునే అవసరం ఇప్పుడు వచ్చింది. ఈ రంగంలో ఇంజనీర్లయిన నిపుణుల కొరత ఉన్నట్లు తెలుస్తోంది. 146 కోట్లు ఉన్న దేశ జనాభాకు తగ్గట్లుగా ఇప్పటికీ విమానాలు లేవు. ఉన్నకొద్ది విమానాలు సామాన్యుల అవసరానికి అనుగుణంగా లేవు. ఇంకా విమానాశ్రయాలు నిర్మించాల్సి ఉంది. స్పీడ్ యుగంలో ప్రజలకు విమానయాన ప్రయాణం అందుబాటులోకి రావాలి. నాణ్యమైన సేవలు అందించేలా ఈ రంగాన్ని తీర్చిదిద్దాలి. ఇవన్నీ తర్కిస్తూ...తాజా ప్రమాద ఘటనపై విశ్లేషణ చేయాలి. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులతో చర్చించాలి. ఈ ఘటన ఎందుకిలా జరిగిందో లోతుగా అధ్యయనం చేయాలి. నిజానికి అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన ఒళ్ళు జలదరింపచేస్తోంది. ఆ పెనువిషాదం గుండెలను పిండేస్తున్నది. వందల కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. ఎందరో కలలను చిదిమేసింది. ఎయిరిండియా తప్పిదానికి వందలాది ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి. అలవోకగా సముద్రాలను అధిగమించి, సునాయాసంగా వేలాదికిలోమీటర్లు దూసుకుపోవాల్సిన ఈ విమానం నేలకూలడంతో బతుకలు ఛిద్రం అయ్యాయి. నిత్యం వదదలాది విమానాలు క్షేమంగా గమ్యం చేరుస్తున్నాయి. వేలాది మంది తమ గమ్యాన్ని చేరుకుంటున్నారు. ఇలా ఎన్నో కలలతో తమ గమ్యానికి చేరుకుంటామన్న వారి జీవితాలు బుగ్గిగా మారాయి. ఎన్నో ఆశలు, ఆశయాలతో బయలుదేరిన వారంతా అర్థంతరంగా జీవితం చాలించారు. ఇందులో మరో విషాదమేమంటే ఏమీ తెలియని వైద్యవిద్యార్థులు భోజనానికి కూర్చున్న సమయంలో అనుకోని ప్రమాదం పిడుగులా దూసుకువచ్చిపడింది. దీంతో దాదాపు 33మంది మృతి చెందారని అంటున్నారు. నిజంగా వీరికోసం ఎందరో తల్లదండ్రులు కలలుకన్నారు. ఈ ప్రమాంతో ఇప్పటి వరకు 274మంది మృత్యువాత పడ్డారు. మరికొందరు ఇంకా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరంతా అతివిషాదంగా తమ జీవితాన్ని ముగించాల్సివచ్చింది. మహాశక్తిమంతమైన ఇంజన్లు కలిగిన , అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలు ఉన్న టాటాలు నడుపుతున్న విమానం లండన్‌లో నిక్షేపంగా దిగడానికి బదులు వందల అడుగులు లేవకుండానే కూలిన ఘటన మనకు గుణపాఠం కావాలి. మొత్తం విమానయాన రంగాన్ని ఆత్మపరిశీలనచేసుకోవాలి. విమనాల ఉత్పత్తి మొదలు సాంకేతకిత వరకు అన్నీ సమగ్ర అధ్యయనం చేయాలి. మాటలకు అందని మహావిషాదం ఇది. పట్టుమని తొమ్మిదివందల అడుగులు కూడా లేవలేక విమానం కుప్పకూలింది. విమాన ప్రమాదాల్లో సగానికి పైగా టేకాఫ్, లాండింగ్ సందర్భాల్లోనే జరుగుతాయి. తొలుత పక్షి ఢీకొన్నదేమోనన్న అనుమానాలూ ఉన్నాయి. టేకాఫ్ సక్రమంగా జరగలేదని, అందుకు తగినంత శక్తి సమకూరలేదని అర్థమవుతూనే ఉంది. ట్యాంక్ నిండా ఇంధనం ఉన్నా, సరఫరా వ్యవస్థల్లో లోపం ఉంటే, ఇంధనం సరిగా చేరక ఇంజన్ విఫలమవుతుంది. ఇంజన్ మీద అత్యంత భారం పడే టేకాఫ్ సందర్భం పైలట్ల నైపుణ్యానికీ, అనుభవానికీ కూడా ఓ విషమపరీక్ష. నిండుగా ఉన్న ఇంధనం నిక్షేపంగా గమ్యానికి చేర్చాల్సింది పోయి విమానం మొత్తం క్షణాల్లో భగ్గున మండేలా తోడ్పడింది. ఆ విమానం వైద్యవిద్యార్థుల హాస్టల్ మీద పడి, అనేక మంది ప్రాణాలు తీసింది. సమగ్ర పరీక్షలు చేయనిదే,




ప్రయాణానికి నూరుశాతం అర్హమైనదని నిర్ధారణ కానిదే ఏ విమానమూ గాలిలోకి ఎగరదు. అత్యంత అనుభవజ్ఞులైన పైలట్, కోపైలట్‌కు ఏ మాత్రం అనుమానం కలిగినా ఈ ప్రయాణానికి అంగీకరించేవారే కాదు. ఇంతటి ఘోర ప్రమాదం జరిగిన తరువాత, మొత్తంగా బోయింగ్‌మీద, ప్రత్యేకించి ఈ తరహా విమానాలమీద అనుమానాలు ప్రచారంలోకి రావడం సహజం. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో ఈ విమానాలు నిక్షేపంగా తిరుగుతున్నాయి. ఎయిర్ ఇండియాను కొనుగోలు చేసిన సందర్భంలో టాటా సంస్థకు సంక్రమించిన విమానాల్లో కొన్నింటికి కాలం చెల్లడంతో వాటి ఆధునికీకరణ కూడా సాగుతోందని అంటారు. గత నెలలోనే నాలుగు వందల మిలియన్ డాలర్ల వ్యయంతో అది మలిదశ కార్యక్రమానికి నడుంబిగించింది. ఈ ప్రమాదం నేపథ్యంలో ఎయిర్ ఇండియా తన విమానాల సంపూర్ణ ప్రక్షాళనకు సిద్ధపడక తప్పదు. విమానాల ఆధునికీకరణకు సంబంధించి దేశీయ విమానయాన సంస్థలు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకొని వాటి తరఫున విదేశాలతో వ్యవహరించడం అవసరం. సాంకేతిక వైఫల్యాల నుంచి మానవ నిర్లక్ష్యం వరకూ ఈ ప్రమాదానికి దోహదం చేసిన అంశాలన్నింటినీ నిక్కచ్చిగా గుర్తించి, కఠినమైన చర్యలను చేపట్టడంతో పాటు, సరైన పరిష్కారాలను సాధించడం అవసరం. దేశీయంగా విమాన సాంకేతికతను బలోపేతం చేసుకోవాల్సిన అసవరం కూడా ఏర్పడింది. మనదశంలో ఐఐటిలు మొదలు అనేక ఇంజనీరింగ్ కాలజీల్లో చదువుతున్న లక్షల మంది యువ విద్యార్థుల్లో విమాన రంగ విద్యపై శిక్షణ ఇవ్వాల్సి ఉంది. అలాంటి కోర్సులకు ప్రాధా న్యం ఇవ్వాలి. ఈ రకంగా విద్యకు, ఉపాధికి లంకె వేసి దేశీయం గా విమానయాన రంగాన్ని బలోపేతం చేయాలి. మరిన్ని విమానా శ్రయాలను నిర్మించాలి. ప్రమాదాలపై తక్షణం అధ్యయనం చేయా లి. వాటిని ఆచరించి ముమ్ముందు అలాంటివి జరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలి. అప్పుడే మనం సమర్థంగా ముందుకు సాగగలం.

# తెలంగాణలో స్థానిక సందడి




- మంత్రుల ప్రకటనలతో నేతల అలర్ట్
- గ్రామాల్లో ఊపందుకోనున్న రాజకీయ వేడి

**హైదరాబాద్,జూన్14:** తెలంగాణలో స్థానిక సంస్థలకు త్వరలోనే ఎన్నికలంటూ మంత్రులు అడపాదడపా ప్రకటనలు చేస్తున్నారు. గెలిచేది తామేనని కూడా ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలో జూన్, జూలై మధ్య ఎన్నికలకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. సర్పంచ్, ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలను నిర్వహించేలా లోలోపల వేగంగా పావులు కదుపుతున్నాయని అనుకోవచ్చు. ఇటీవల మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, సీతక్క తదితరులు వరుస ప్రకటనలు చేస్తున్నారు. అలాగే రెవెన్యూ సదస్సుల పేరుతో మంత్రులు జిల్లాల పర్యటనలు చేసేస్తున్నారు. ఇదంతా ఓ రకంగా ప్రజల్లో తమ బలాన్ని మరింత పెంచుకునేలాచేసే యత్నమని గుర్తించాలి. ఈ క్రమంలో గ్రామాల్లో రాజకీయ వేడి రాజుకుంటోంది. కొన్ని రోజులుగా రాజకీయ పార్టీల సందడి జోరుగా కనిపిస్తోంది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు లేకున్నా ఖాళీగా కూర్చునే ఆలోచనలో లేరు. పార్టీలన్నీ ఏదో ఓ కార్యక్రమంతో ప్రజల్లోకి వెళు తున్నాయి. నిత్యం ప్రజల్లోనే ఉంటున్నాయి. నేతలంతా ఏదో ఒక కార్యక్రమంలో ముందుకు సాగుతున్నారు. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ కూడా నిత్యం కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళుతోంది. ఇలా జిల్లాలో ప్రధాన రాజకీయ పక్షాలు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి బలోపేతం కావడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఒక్కో పార్టీ ఒక్కో పేరిట ప్రజల్లోకి వెళ్లి తమ వాణిని వినిపిస్తున్నాయి. బిఆర్ఎస్ దీనిని బాగా ఉపయోగించుకుంటోంది. తెలంగాణ మొత్తం అభివృద్ధి చెందిందన్న ప్రచారంతో ప్రజలను బురిడీ కొట్టిస్తోంది. తెలంగాణ సస్యశ్యామలం కావడమే గాకుండా బంగారు తునకగా మారిందన్న ప్రచారంతో నేతలు, అధినేతలు తరిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలు కూడా పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా నేరుగా ఓటరు వద్దకు వెళ్లుతున్నాయి. ఎమ్మెల్యేలు జనంలో ఉండాలన్న అధికార పక్షం ఆదేశాన్ని తూచా తప్పకుండా పాటిస్తున్నారు. ప్రజల మధ్య ఉంటూ తమ గెలుపునకు వ్యూహ రచన చేస్తున్నారు. ప్రతిపక్ష ఆశావహులు సైతం గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు. దీంతో పల్లెల్లో స్థానిక ఉన్నికల హడావిడి కనిపిస్తోంది. నిత్యం ఏదో ఒక పార్టీ నేత, ఏదో ఒక కార్యక్రమం పేరిట ప్రజల వద్దకు వస్తున్నారు. తమ తమ ప్రభుత్వాల పాలన, పార్టీ కార్యక్రమాలు, లక్ష్యాలు, పనితీరును వివరించడానికి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానికి ఎన్నికల ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో రాజకీయ నాయకులు తమ దూకుడును పెంచుతున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హడావిడి స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వ పథకాలపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ ప్రజా ప్రతినిధులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. విమర్శలు చేస్తున్నారు. మంత్రులు రెవెన్యూ సదస్సులు ఇతర కార్యక్రమాల్లో భాగంగా ఊరూవాడ చుట్టేస్తున్నారు. కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ఇతర ప్రజాప్రతి నిధులు ప్రజలతో భాగస్వామ్యమై కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇకపోతే విపక్ష బిఆర్ఎస్ గతంలో కెసిఆర్ సర్కార్ చేపట్టిన పథకాలను వివరించడం, లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాధీ ముబారక్, సీఎం సహాయ నిధి వంటి పథకాలు అటకెక్కాయని విమర్శలు చేస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పదకొండేళ్ల పాలనపై బీజేపీ నేతలు ప్రచారం నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. స్థానిక నేతలు నియోజకవర్గాల పరిధిలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన అందిస్తోందని విమర్శిస్తూనే కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలు, పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. మొత్తంగా అన్ని పార్టీలు ఇప్పుడు ప్రజల్లో ఉంటున్నాయి. తమ ఘనతను చాటుతున్నాయి. తామే బెటర్ అని చెప్పుకుంటున్నాయి.



## వైభవంగా ప్రసన్న వేంకటేశ్వరుడి రథోత్సవం

**తిరుపతి,జూన్14:** తిరుపతి అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 9.00 గంటలకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా సాగింది. రథోత్సవంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి విహరించి భక్తులను అనుగ్రహించారు. ఉదయం 7 - 8.30 గం.ల మధ్య పుణ్యాహవచనం, నవగ్రహ పూజ చేపట్టారు. తదుపరి రథారోహణం, నిర్వహించారు. 09.00 - 10.30 గం.లకు భక్తజనసమోహం మధ్య రథోత్స వం చేపట్టారు. సాయంత్రం ఊంజల్ సేవ, అశ్వవాహనంపై స్వామి వారు భక్తులను ఆశీర్వదించనున్నారు.ఆదివారం ఉదయం పల్లకీ ఉత్సవం జరుగనుంది. తదుపరి స్నపన తిరుమంజనం చేపడుతారు. అనంతరం ఉదయం 10.30 - 10.45 గం.ల వరకు తీర్థవారి చక్రస్నానం నిర్వహిస్తారు. సాయంత్రం శ్రీవారి మాడవీధి ఉత్సవం జరుగుతుంది. రాత్రి ఏడుగంటలకు ధ్వజావరోహణతో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ముగియ నున్నాయి. వాహన సేవలో టిటిడి డిప్యూటీ- ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్,

# నైతరుతి మందగమనంతో వర్షాలు ఆలస్యం

- రైతన్నన్నను కుంగదీస్తున్న వర్షాభావం
- తొలకరి ఆలస్యంతో రైతుల్లో ఆందోళన

**హైదరాబాద్,జూన్14:** ప్రస్తుత వాతావరణం చూస్తుంటే ఇంకా ఎండాకాలం ఉందా లేక వానాకాలమేనా అన్నట్లుగా ఉంది. రుతుపవనాలు వచ్చి పక్షం రోజులు దాటినా పూర్తిస్థాయిలో వర్షాలు కురియడం లేదు. వర్షాలు ముఖం చాటేయడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. తొలకరి రాక ఆలస్యం కావడంతో ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలు వేసేందుకు రైతులు సిద్దంగా ఉన్నారు. కొన్నిచోట్ల పత్తి నాటుకున్నారు. దీంతో ఆ రైతుల్లో ఆందోళన తీవ్రం అవుతోంది. గత వారంరోజులుగా వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. అయితే మండుటెండలు, వడగాల్పులు చూస్తుంటే మరో వారం దాకా తొలకరి చిలకరించే పరిస్థితి కానరావడం లేదు. ఇప్పటికే నైరుతి తొందరగా వచ్చింది. అయినా సకాలంలో వర్శాలు కరియడం లేదు. దీంతో సాగు భూములకు నీరు లేక నెర్రెలు బారుతున్నాయి. తొలకరి వర్షాలతో విత్తనాలు మొలకెత్తాల్సిన సమయమిది. వర్షాలు లేకపోవడం వల్ల మొలిచిన మొక్కలు ఒక పక్క ఎండుతుండగా, మరో పక్క సాగు భూములు నెర్రులు పడుతున్నాయని రైతులు వాపోతున్నారు. కనీసం ఒక్క చినుకైనా గట్టిగా కురియకపోతే విత్తులు మురిగిపోవడం ఖాయంగా కనినిస్తోంది.మృగశిర కార్తె ప్రారంభంలోనే వర్షాలు కురియడం ఆనవాయితీ. అప్పుడే విత్తనాలు వేస్తారు. ఓ వైపు వ్యవసాయాధి కారులు హెచ్చరిస్తున్నా వినలేదు. దుక్కులు దున్ని చాలా మంది రైతులు విత్తనాలు నాటుకునేందుకు సమాయత్తం అవు తున్న తరుణంలో వర్షాలు లేకపో వడంతో రైతులు ఆకాశం వైపు ఆం దోళనతో చూస్తున్నారు. ఇక మొలచిన మొక్కలను బతికించుకొనేందుకు రైతు లు పడుతున్న బాధలు వర్ణణాతీతం. వర్షాధారంపైనే ఆధారపడిన రైతులు అష్టకష్టాలు పడుతన్నారు. ఖరీఫ్ ప్రారంభంలోనే అన్నదాతలకు కష్టాలు వెంటాడుతుండ టంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొం టున్నారు. చాలాచోట్ల ఎక్కువ మంది రైతులు వాణిజ్య పంట అయిన పత్తి పంటనే సాగు చేస్తారు. వర్షాకాలం ప్రారంభంలోనే రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి ఖరీఫ్‌కు సిద్ధమయ్యారు. ఈసారి వర్షాలు ఆల స్యం కావడంతో ఎప్పుడు పడతా యోనని వాపోతున్నారు. నైరుతి రుతుపవనాలు మే నెలాఖరుకే రాష్ట్రాన్ని తాకాయి. రెండు రోజుల్లో తెలంగాణలోని మరికొన్ని జిల్లాలకు, ఆ తర్వాతి రెండు రోజుల్లో రాష్ట్రమంతా విస్తరిస్తాయని వెల్లడించింది.



## సహాయక లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా న్యాయవాది పావని నియామకం



**కొత్తగూడెం టౌన్, జూన్ 14:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా పాల్వంచ పట్టణానికి చెందిన యువ మహిళా న్యాయవాది ముమ్మాడి పావనిని నియమిస్తూ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్, జిల్లా జడ్జి పాటిల్ వసంత్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నియమకపు ఉత్తర్వులు అందుకున్న పావని మాట్లాడుతూ.. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీలో భాగమైన డిఫెన్స్ లీగల్ ఎయిడ్ సిస్టమ్ ద్వారా అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా నియామకం పొందినందుకు బాధ్యతగా కృషి చేస్తానని తెలిపారు. నిరుపేద నిందితులకు న్యాయ సహాయం అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు ఈ భాద్యతలు అప్పగించిన జిల్లా జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ భద్రాద్రి కొత్తగూడెం ఛైర్మన్ పాటిల్ వసంత్ కు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ యం. రాజేందర్ కు పావని కృతజ్ఞతలు తెలిపారు. పావని నియామకం పట్ల కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జనపరెడ్డి గోపి కృష్ణ, కోశాధికారి కనకం చిన్ని కృష్ణ, ఇండియన్ లీగల్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్ (ఐ.యల్. పి.ఏ) జిల్లా కమిటీ భాధ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## విమాన ప్రమాదంపై దర్యాప్తునకు ఉన్నతస్థాయి కమిటీ



**అహ్మదాబాద్‌లో** ఎయిర్ ఇండియా డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదంపై దర్యాప్తు జరిపేందుకు కేంద్రం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయనుంది. ఈ విషయాన్ని కేంద్ర పౌరవిమానయాన శాఖ శనివారం వెల్లడించింది. ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై దర్యాప్తు జరిపేందుకు ఉన్నత స్థాయి మల్టీ డిసిప్లినరీ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ కమిటీ ప్రమాదానికి దారి తీసిన పరిస్థితులను అంచనా వేయనుంది. అంతేకాదు ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలు, భద్రతా మార్గదర్శకాలను కూడా తనిఖీ చేసి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ఓ కఠినమైన ఫ్రేమ్‌వర్క్‌ను ఈ కమిటీ ప్రతిపాదించనుంది. అయితే, ఈ కమిటీ స్వతంత్రంగా పనిచేయనుందని.. ప్రస్తుతం ఘటనపై సంబంధిత అధికారుల సాంకేతిక దర్యాప్తు యథావిధిగా కొనసాగనుందని పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. బ్లాక్‌బాక్స్ లభ్యంఈ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడంలో కీలకమైన బ్లాక్ బాక్స్ లభ్యమైంది. ప్రమాద స్థలంలో రెసిడెంట్ డాక్టర్స్ హాస్టల్ భవనం పైకప్పు మీద విమాన శకలాలలో బ్లాక్‌బాక్స్‌ను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సాధారణంగా విమానం తోక భాగంలో బ్లాక్‌బాక్స్‌ను అమర్చుతారు. ప్రమాదాల్లో పేలుడు ద్వారా ఉత్పన్నమయ్యే మంటల తట్టుకునేలా, 1100 డిగ్రీ సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద గంటపాటు ఉన్నా ధ్వంసం కాకుండా వీటిని రూపొందిస్తారు. ఇందులో విమానానికి సంబంధించిన ఫ్లైట్ డాటా రికార్డర్(ఎఫ్డీఆర్) వంటి సాంకేతిక సమాచారం, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్(సీవీఆర్) సంభాషణల సారాంశం నిక్షిప్తమై ఉంటుంది. ఇందులో విమానంలోని ఇద్దరు పైలట్‌ల మాటలు రికార్డవుతాయి. ప్రమాదానికి ముందు వారు ఏం మాట్లాడుకున్నారనేది తెలిస్తే దర్యాప్తు సులభమవుతుంది. బ్లాక్‌బాక్స్ పక్కనే డీవీఆర్‌లు ఉంటాయి. విమానంలోని సీసీటీవీ కెమెరాల ద్వారా రికార్డయిన దృశ్యాలు ఇందులో ఉంటాయి. బ్లాక్‌బాక్స్, డీవీఆర్‌లోని డాటాని ఫోరెన్సిక్ బృందాలు విశ్లేషిస్తాయి. ఇందులోని సమాచార వివరాలు దర్యాప్తులో కీలక ఆధారాలుగా నిలుస్తాయి. 274కు చేరిన మృతుల సంఖ్యగురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ నుంచి లండన్‌లోని గాట్విక్ ఎయిర్‌పోర్ట్‌కు బయల్దేరిన ఎయిర్ ఇండియాకు చెందిన డ్రీమ్‌లైనర్ ఫ్లైట్ టేకాఫ్ అయిన నిమిషాల వ్యవధిలోనే ఓ బిల్డింగ్‌పై కూలిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగింది. గురువారం మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదంలో 265 మంది మరణించినట్లు అధికారులు వెల్లడించారు. అయితే ఆ సంఖ్య ఇప్పుడు 274కు చేరిందని తెలిపారు. వీరిలో 241 మంది విమాన ప్రయాణికులు, సిబ్బంది కాగా.. ఇతరులు 33 మంది ఉన్నట్లు చెప్పారు. ఈ ఘటనలో విమానంలోని ఒకే ఒక్క ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రస్తుతం అతను అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## గంధమల్ల రవి కుంటుబానికి 5 కోట్లు నష్టపరిహారం చెల్లించాలి : పాపట్ల నరహరి



**యాదగిరిగుట్ట, జూన్ 14:** ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వ్యక్తిగత కార్యదర్శి గంధమల్ల రవి అనుమానాస్పద మృతి పట్ల సమగ్ర విచారణ చేపట్టాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి డిమాండ్ చేశారు. రవి మరణంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని.. అసలు ఆయన ఉరి ఎందుకు వేసుకోవాల్సి వచ్చిందో అర్థం కావడం లేదని తెలిపారు. రాత్రికి రాత్రి మృతదేహానికి తహసీల్దార్‌తో పంచనామా చేయించడమేంటని ప్రశ్నించారు. అధికారులు, పోలీసులపై ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఒత్తిడి తీసుకొచ్చారని తమకు సమాచారం అందిందని పాపట్ల నరహరి అన్నారు. రాత్రికి రాత్రే మృతదేహాన్ని భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడం పట్ల బీర్ల ఐలయ్య సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది ఆత్మహత్యనా.. హత్యనా అనేది అధికారులు విచారణ చేపట్టి నిగ్గుతేల్చాలన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గంధమల్ల రవి కుటుంబానికి రూ. 5కోట్ల నష్టపరిహారం చెల్లించాలన్నారు. రవి కుమార్తెల చదువు, వివాప బాధ్యతను ఎమ్మెల్యే తీసుకోవాలన్నారు.

## ఆపరేషన్ ట్రూ ప్రామిస్.. ఇజ్రాయెల్‌పై క్షిపణులతో విరుచుకుపడిన ఇరాన్



**టెహ్రాన్:** దశాబ్దాల పగ భగ్గుమంది. ఇరాన్, ఇజ్రాయెల్ దాడులు ప్రతిదాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతున్నది. ఇజ్రాయెల్ చేపట్టిన ఆపరేషన్ రైజింగ్ లయన్‌కు ప్రతిగా ఆపరేషన్ ట్రూ ప్రామిస్‌ను ఇరాన్ ప్రారంభించింది. గతంలో ఎన్నడూలేని విధంగా ఇరాన్‌పై ఇజ్రాయెల్ శుక్రవారం వైమానిక దాడులకు పాల్పడింది. టెహ్రాన్ చుట్టుపక్కల ఉన్న అణు కర్మాగారాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులకు పాల్పడింది. దీంతో ఇరాన్ తీవ్ర నష్టాన్ని మూటగట్టుకున్నది. 78 మంది చనిపోయారని, వారిలో అత్యధికులు సాధారణ పౌరులే ఉన్నారని ఐక్యరాజ్యసమితిలో ఇరాన్ ప్రతినిధి వెల్లడించారు. మరో 320 మందికిపైగా గాయపడ్డారని తెలిపారు. అయితే తమ ఇరాన్‌కు చెందిన ఆరుగురు టాప్ మిలిటరీ కమాండర్లు, తొమ్మిది మంది అణు శాస్త్రవేత్తలు మృతిచెందారని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. కాగా, ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఆపరేషన్ ట్రూ ప్రామిస్‌ను ఇరాన్ ప్రారంభించింది. టెల్ అవీవ్, జెరూసలేంపై క్షిపణుల వర్షం కురిపించింది. ఆయా ప్రాంతాల్లోని పలు లక్ష్యాలపై డజన్ల కొద్దీ బాలిస్టిక్ మిస్సైళ్లతో దాడులు చేసింది. దీంతో రెండు నగరాల్లో పలుచోట్ల బాంబు పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఈ దాడుల్లో ఒకరు మరణించగా, సుమారు 34 మంది గాయపడ్డారు. ఇజ్రాయెల్‌లోని డజన్లకొద్దీ లక్ష్యాలపై దాడులు చేపట్టినట్లు ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ ప్రకటించింది. ఈ దాడులతో ఇజ్రాయెల్ భూభాగంలో సైరన్లు మోగాయి. తమ పౌరులే లక్ష్యంగా టెహ్రాన్ దాడి చేపట్టినట్లు ఇజ్రాయెల్ పేర్కొంది. ప్రస్తుతం తమ పౌరులకు ముప్పు పొంచి ఉన్నట్లు తెలిపింది. ఇరాన్ మిస్సైళ్లను అడ్డుకునేందుకు ఇంటర్‌సెప్టార్ క్షిపణులను ప్రయోగించినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. అమెరికా సహకారంతో వాటిని సమర్థవంతంగా అడ్డుకుంటున్నట్లు ప్రకటించింది. 24 గంటల్లోపే మళ్లీ దాడులు.. ఇరాన్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపడుతున్నది. శుక్రవారం తెల్లవారుజాము నాటి దాడుల తర్వాత 24 గంట్లలోపే మరోసారి క్షిపణులతో దాడిచేసింది. రాజధాని టెహ్రాన్ సహా పలు ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించింది. అణు, మిలిటరీ స్థావరాలతో సహా 200 లక్ష్యాలపై దాడులు నిర్వహించింది. ఇస్ఫహాన్ అణుకేంద్రపై దాడిచేసినట్లు ఇజ్రాయెల్ ఆర్మీ వెల్లడించింది. ఎయిర్‌ఫోర్స్ ఫైటర్ జెట్‌లతో లక్ష్యాలను ఛేదించినట్లు తెలిపింది. ఫోర్డ్రూ అణుకేంద్రం సమీపంలో కూడా పెద్ద ఎత్తున పేలుళ్లు సంభవించాయి

## ప్రజల రుణం



**సుల్తానాబాద్,** : తనతో పాటు తన తండ్రి కాకా వెంకటస్వామి, కుమారుడు వంశీకి పార్లమెంటు సభ్యుడుగా అవకాశం ఇచ్చిన పెద్దపల్లి ప్రజల రుణం తీర్చుకుంటామని కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలియజేశారు. మంత్రి పదవి స్వీకరించిన అనంతరం తొలిసారిగా పెద్దపల్లి జిల్లాకు విచ్చేసిన ఆయన సుల్తానాబాద్ లో కాక వెంకటస్వామి , అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం మాట్లాడుతూ తమ కుటుంబంలో ముగ్గురిని ప్రజలు పెద్దపల్లి ఎంపీగా గెలిపించారన్నారు. మంత్రిగా వచ్చిన అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకునేందుకు ఉపయోగిస్తానన్నారు. సింగరేణి నష్టాల్లోకి వెళ్ళినప్పుడు తన తండ్రి కాకా వెంకటస్వామి ఎన్టిపిసి నుండి 400కోట్ల రుణం ఇప్పించి సింగరేణి పురోగమించేలా కృషి చేశారన్నారు. దానివల్ల లక్ష మంది ఉద్యోగాలను కాపాడారన్నారు. మూతపడ్డ రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని తెరిపించామన్నారు. ఈ ప్రాంత ప్రజలకు తనతో పాటు తన కుమారుడు ఎంపీ వంశీకృష్ణ అందుబాటులో ఉండి సేవలందిస్తామన్నారు.

## నేడు రమేష్ విశ్వాస్.. నాడు థాయ్ యాక్టర్.. ప్రాణాలు నిలిపిన 11సీటు..!



**అహ్మదాబాద్** ఎయిరిండియా విమాన ప్రమాదంలో ఆ విమానంలో ఉన్న 242 మందికిగాను 241 మంది ప్రాణాలు కోల్పోయారు. కానీ భారత సంతతికి చెందిన బ్రిటిషర్ రమేష్ విశ్వాస్ కుమార్ ఒక్కడే బతికి బయటపడ్డాడు. విమానం మంటల్లో కాలిపోతుంటే రమేశ్ విశ్వాస్ మాత్రం దాని నుంచి బయటిపడి గాయాలతో నడుచుకుంటూ రావడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే రమేష్ విశ్వాస్ ఎమర్జెన్సీ ఎగ్జిట్ దగ్గర ఉండే 11%కూ% సీటులో కూర్చుని ప్రయాణించడమే అతడి ప్రాణాలు దక్కడానికి కారణమని నిపుణులు చెబుతున్నారు. తన సీటుకు ముందే ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఉండటంతో అతడు ఆ డోర్ తెరుచుకుని బయటికి రాగలిగాడని అంటున్నారు. కాగా 11 సీటులో ప్రయాణించి విమానం ప్రమాదానికి గురైనా వ్యక్తి ప్రాణాలతో బయటపడటం ఇదే తొలిసారి కాదు 1998లో కూడా ఇలాంటి నమ్మశక్యంకానీ ఘటనే చోటుచేసుకుంది. థాయ్‌లాండ్‌కు చెందిన నటుడు, గాయకుడు రువాంగ్‌సాక్ లోయ్‌చుసాక్ కూడా అచ్చం రమేశ్ విశ్వాస్ మాదిరిగానే విమాన ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఆయన కూడా ఎమర్జెన్సీ ఎగ్జిట్ దగ్గరి 11%కూ% సీటులోనే ప్రయాణించారు. నాడు ప్రమాదానికి గురైన థాయ్ ఎయిర్‌వేస్‌కు చెందిన %ు+%261 విమానంలో మొత్తం 146 మంది ఉండగా 101 మంది మరణించారు. రువాంగ్‌సాక్ లోయ్‌చుసాక్ ఎమర్జెన్సీ ఎగ్జిట్ నుంచి బయటికి వచ్చారు. నాడు దక్షిణ థాయ్‌లాండ్‌లో విమానాన్ని ల్యాండింగ్ చేస్తుండగా అదుపుతప్పి బురదపొలాల్లో పడిపోయింది. ఇదిలావుంటే తాజాగా ఎయిరిండియా ప్రమాదం నుంచి రమేష్ ఒక్కడే ప్రాణాలతో బయటపడటంపై రువాంగ్ సాక్ స్పందించారు. ఈ విషయం తనకు ఒళ్లు గగుర్పొడిచేలా చేసిందని సోషల్ మీడియాలో పేర్కొన్నారు. తనకు 27 ఏళ్ల క్రితం జరిగిన ఘటన గుర్తుకొచ్చిందని చెప్పారు. తాను 20 ఏళ్ల వయసులో ఉండగా ఇలాగే ప్రమాదం నుంచి బయటపడ్డానని చెప్పారు. తాను కూడా 11%కూ% సీటులోనే ప్రయాణించానని తెలిపారు. నాడు ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడటం తనకు పునర్జన్మ లాంటిదని అన్నారు. కాగా ప్రమాదం నుంచి బయటపడిన తర్వాత రువాంగ్ సాక్ దాదాపు పదేళ్లపాటు మళ్లీ విమానం ఎక్కలేదని తెలిసింది.

## పేదలకు ఆపత్కాలంలో ఆర్థిక చేయూత ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



**గోల్నాక, జూన్ 14:** పేదలకు అపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక చేయూత అందిస్తోందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. శనివారం గోల్నాక క్యాంపు కార్యాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన 35 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన ర.14.90లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ.. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రతి ఏటా సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వేలాది మంది పేదలకు వైద్య సేవలకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు తెలిపారు.

## కేసు పెట్టిన చోట బేడీలతో టీ కొట్టు - భార్య బాధితుడి వినూత్న నిరసన ..




**జైపూర్** - రాజస్థాన్‌లోని అంటా పట్టణంలో ఒక వ్యక్తి తన అత్తవారింటి వీధిలోనే వినూత్న రీతిలో నిరసనకు దిగాడు. తనపై అన్యాయంగా వరకట్న వేధింపుల కేసు పెట్టారని ఆరోపిస్తూ '498ఏ టీ కేఫ్' పేరుతో ఒక టీ కొట్టును ప్రారంభించాడు. చేతులకు బేడీలు వేసుకుని టీ అమ్ముతూ, తనకు జరిగిన అన్యాయాన్ని, న్యాయవ్యవస్థలోని జాప్యాన్ని ప్రజల దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాడు. వివరాలలోకి వెళితే . .. ఆ వ్యక్తి పేరు కృష్ణ కుమార్ ధకాడ్ .. మధ్యప్రదేశ్ ) లోని నీముచ్ జిల్లాలోని అథానా గ్రామానికి చెందిన కృష్ణకుమార్ గతంలో యూపీఎస్సీ పరీక్షలకు సిద్ధమయ్యేవాడు.. ప్రిలిమ్స్ కూడా క్లియర్ చేశాడు.. 2018లో అతడు వివాహం చేసుకున్నాడు.. తర్వాత ఏడాది భార్యతో కలిసి తేనె టీగల పెంపకం ప్రారంభించాడు.. ఎంతో మందికి ఉపాధి కల్పించాడు.. 2021లో అప్పటి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కూడా కృష్ణకుమార్‌ను ప్రశంసించారు.. అయితే 2022లో కృష్ణకుమార్ జీవితం మలుపు తిరిగింది. అతడి భార్య అతడిని వదిలేసిందికృష్ణకుమార్ భార్య 2022లో అతడితో గొడవపడి విడిపోవడమే కాకుండా అతడిపై కేసులు పెట్టింది. వరకట్న వేధింపుల కేసు, గృహ హింస కేసు పెట్టింది. దీంతో కృష్ణకుమార్‌కు కష్టాలు మొదలయ్యాయి. అప్పట్నుంచి అతడు కోర్టుల చుట్టూ తిరుగుతూ తీవ్ర మానసిక సంఘర్షణకు లోనయ్యాడు. చివరకు తన భార్య లాంటి వాళ్లకు బుద్ధి చెప్పాలనుకున్నాడు. చాలా మంది మహిళలు గృహ హింస చట్టాన్ని ఎలా దుర్వినియోగం చేస్తున్నారో ప్రపంచానికి చెప్పాలనుకున్నాడు. అత్తారింటి ముందు టీ దుకాణం తెరిచాడు. ఐపీసీ సెక్షన్ 498%కూ% కింద తన భార్య తనపై కేసు పెట్టడంతో అదే పేరును తన టీ దుకాణానికి పెట్టాడు. ఆ టీ స్టాల్‌లో అతడు చేతికి సంకెళ్లు వేసుకుని టీ తయారు చేస్తాడు. దుకాణం వెలుపల ఉన్న హోర్డింగ్‌లపై న్యాయం దొరికే వరకు టీ మరుగుతూనే ఉంటుంది అని రాసి ఉంది. తన భార్య చేసిన పని వల్ల తాను మానసికంగా, సామాజికంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నానని, ఒక దశలో ఆత్మహత్య కూడా చేసుకోవాలనుకున్నానని, కానీ తన వృద్ధ తల్లి కోసం ఆ ఆలోచనను విరమించుకున్నానని కృష్ణ కుమార్ పేర్కొన్నాడు. మరోవైపు, కృష్ణ కుమార్ భార్య మీనాక్షి మాలవ్ ఆరోపణలు వేరేలా ఉన్నాయి. "భూమి కొనడానికి అతను మా నాన్నను డబ్బు అడిగాడు. మేము నిరాకరించడంతో నన్ను కొట్టాడు. దాంతో నేను మా నాన్నగారింటికి తిరిగి వచ్చేశాను. నేను విడాకులకు సిద్ధంగా ఉన్నాను. కానీ ముందుగా నా పేరు మీద తీసుకున్న అప్పులన్నీ తీర్చాలి" అని ఆమె ఆరోపించింది. ప్రస్తుతం కృష్ణ కుమార్ ధాకడ్, అతని '498ఏ టీ కేఫ్' కథ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వినూత్న నిరసన పలువురి దృష్టిని ఆకర్షిస్తోంది.

## ఆర్టీసీ బస్సు- లారీ ఢీ.. ప్రయాణికులకు గాయాలు



**కారేపల్లి (కామేపల్లి), జూన్ 14 :** ఖమ్మం జిల్లా కామేపల్లి మండల పరిధిలోని తాళ్లగ ూడెం సమీపంలో శనివారం ఉదయం ఆర్టీసీ బస్సు లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమా దంలో పలువురు ప్రయాణిక ులకు తీవ్ర గాయాలయా ్యయి. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాల ప్రకారం.. ఖమ్మం ఇల్లెందు ప్రధాన రహదారిపై ఇల్లందు నుండి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సు, ఖమ్మం నుండి ఇల్లందు వైపు యాష్ లోడుతో వెళ్తున్న లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సులోలో ముందు కూర్చున్న వారికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని జేసీబీల సహాయంతో వాహనాలను రోడ్డు పక్కకు జరిపి వాహన రాకపోకలను పునరుద్ధరించారు.

## విమానం తోక భాగంలో మరో మృతదేహం



**అహ్మదాబాద్:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన ప్రాంతంలో శిథిలాలను తొలగిస్తుండగా శనివారంనాడు మరో మృతదేహం లభ్యమైంది. విమానం తోక భాగంలో ఈ మృతదేహాన్ని గుర్తించారు. ఇది ఎయిర్ హెూస్టెస్ మృతదేహంగా అధికారులు చెబుతున్నారు. అలహాబాద్ నుంచి లండన్‌కు గత గురువారంనాడు బయలుదేరిన ఏఐ-171 (బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్) విమానం టేకాఫ్ అయిన 33 సెకన్లలోనే కుప్పకూలింది. విమానాశ్రయం సమీపంలోని మెఘాని నగర్ ఏరియాలో మెడికల్ కాలేజీ సమీపంలోని డాక్టర్స్ హాస్టల్ రూఫ్‌టాప్‌పై విమానం కుప్పకూలింది. దీంతో విమానంలో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. విమానంలో సిబ్బందితో సహా 242 మంది ప్రయాణిస్తుండగా 241 (బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్) విమానం టేకాఫ్ అయిన 33 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక్కరు మాత్రమే బతికి బయటపడ్డారు. విమానం తోక భాగం భవనంపైనే చిక్కుకుపోయింది. మృతులలో 169 మంది భారతీయులు, 52 మంది బ్రిటిన్ పౌరులు, ఏడుగురు పోర్చుగీస్ ప్రజలు, ఒక కెనడియన్ ఉన్నారు. విమానంలోని 11ఏ సీటు దగ్గర కూర్చున్న బ్రిటిష్ పౌరుడు విశ్వాస్ కుమార్ రమేష్ ఒక్కరే మృత్యుంజయుండిగా బయటపడ్డారు.. ప్రమాదస్థలి వద్ద నేషనల్ సెక్యూరిటీ గార్డులు సహాయక కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. అధికారికంగా మృతుల సంఖ్య వెల్లడించనప్పటికీ 265 మంది ప్రాణాలు కోల్పోం ునట్టు చెబుతున్నారు. ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ), డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ), అహ్మదాబాద్ క్రైం బ్రాంచ్, స్థానిక పోలీసులు ఈ ఘటనపై విచారణ జరుపుతున్నారు. ఎన్ఐఏ అధికారులు సైతం శుక్రవారంనాడు ప్రమాద స్థలిని సందర్శించార

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఇండ్లపై తెగిపడిన 33/11 కే వి విద్యుత్ తీగలు..





**కల్వకుర్తి:జూన్ 14,** కల్వకుర్తి పట్టణం 10 వార్డులోని NGOμs కాలనీ వెనుక నివాసముంటున్న వడ్డెరుల ఇండ్లపై 33/11 కే వి హైటెన్షన్ విద్యుత్ తీగలు తెగిపడ్డాయి.అ సమయంలో బయట ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు. ఒకేసారి అధిక విద్యుత్ సరఫరా జరగడంతో ఇండ్లలోని పలు ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయాయి.దింతో ప్రజలు ఏమి జరిగిందో తెలియక ఇండ్ల నుండి బయటికి పరుగులు తీశారు. ఈ విద్యుత్ తీగల కింద ఉన్న ఇండ్లలోని ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు.విషయం విద్యుత్ అధికారులకు తెలియడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. వారితో ప్రజలు గొడవకి దిగారు. గతంలో ఎన్ని సార్లు అధికారులకు చేప్పిన తాత్కాలిక పరిష్కారం తప్ప శాశ్వత పరిష్కారం చూపడంలేదని ప్రజలు ఆందోళనకు దిగారు.విద్యుత్ తీగలు వారి ఇండ్ల పై నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు.అక్కడికి వచ్చిన విద్యుత్ A E సాయన్న గౌడ్ సంఘటన స్థలన్ని పరిశీలించి ఉన్నత అధికారులు,ఎమ్మెల్యే దృష్టికి ఈ విషయం చేరావేస్తామని, తొందరగా సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.దీనితో విద్యుత్ సరఫరా అయ్యేలా సిబ్బంది చేపట్టారు.ఈ కార్యక్రమంలో తహేర్ అలీ, కాలనీ వాసులు ఉన్నారు.

# రామవరం గ్రామం లో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు



**వర్ధన్నపేట ప్రతినిధి: జూన్14**
శనివారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ,వరంగల్ జిల్లా వర్ధన్న పేట ఆధ్వర్యంలో రామవరం గ్రామం, వర్ధన్నపేట మండలం నందు ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంను శ్రీ నరుకుడు వెంకటయ్య, చైర్మన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ , వర్ధన్నపేట గారు, శ్రీ సరికొండ కృష్ణా రెడ్డి, వైస్ చైర్మన్ . ప్రారంభించారు.ఈ కార్యక్రమంను ఉద్దేశించి శ్రీ నరుకుడు వెంకటయ్య, చైర్మన్ మాట్లాడుతూ వర్ధన్నపేట మార్కెట్ పరిధిలో మూడు మండలాలు కలవని ఈ మూడు మండలాల్లో ఏదైనా ఒక గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకొనుటకు గాను బడ్జెట్ కెటాయించనైనదని, మిగిలిన రాయపర్తి, ఐనవోలు మండలంలో త్వరలోనే పశు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని రైతులు ఇట్టి దానిని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు శ్రీ ఎద్దు సత్యనారాయణ గారు, జిల్లా నాయకులు శ్రీ పోశాల వెంకన్న గారు, మార్కెట్ కార్యదర్శి శ్రీ యమ్.శ్రీనివాస రాజు .సభ్యులు కర్ర మాలతి డాక్టర్ యం.రాజెందర్ మార్కెట్ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# 50 పడకల తో ప్రేమ ఆసుపత్రి పునః ప్రారంభం...




**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూన్ 14,**
అత్యాధునిక సౌకర్యాలతో సాలూరు పట్టణం 24 వ వార్డు లో కొద్ది కాలం క్రితం ప్రారంభమై అందరి ఆదరాభిమానాలతో అభివృద్ధి లో కొనసాగుతుంది. జూన్ 14 న నూతనంగా నిర్మించిన 50 పడకల,3 అంతస్తుల మల్టి స్పెషాలిటీ ఆసుపత్రి ను ప్రారంభించారు.పలువురు నేతలు,పట్టణ పెద్దలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారని డాక్టర్ భవిరెడ్డి శ్యామ్యూల్ రాజు,భవిరెడ్డి సత్యప్రసాద్ తెలిపారు.

# యోగంధ్ర కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది

**రావుపల్లి గ్రామంలో యోగంధ్ర కార్యక్రమం**



**గరుగుబిల్లి మండలం : జూన్ 14**
పార్వతీపురం మన్యం జిల్లా, గరుగుబిల్లి మండలం, రావుపల్లి గ్రామం లో యోగంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగా ట్రైనర్స్ జి గణేష్, బి విజయ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. యోగ ఆసనాలు వేస్తూ, ఆసనాల యొక్క విశిష్టత తెలియజేస్తూ, యోగ మనుషులను ఆరోగ్యంగా ఉంచుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ, రావుపల్లి టిడిపి నాయకులు, ఎంపిడిఓ మేడెం,ఏవో వాళ్ల సహచర సిబ్బంది, రావుపల్లి పంచాయతీ కార్యాల యం సిబ్బంది, జనసైనుకులు, కూటమి కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# తమిళనాడులో బలవంతపు అప్పు వసూళ్ల కు కఠిన శిక్ష...



**తమిళనాడు: జూన్ 14,**
తమిళనాడులో బలవంతంగా అప్పు వసూలు చేసే బిల్లుకు గవర్నర్ ఆర్.ఎన్. రవి ఆమోదం తెలిపారు. రుణసంస్థలు బెదిరించి అప్పులు వసూలు చేస్తే లేదా ఆస్తులు స్వాధీనం చేసుకుంటే 5 ఏళ్ల జైలుశిక్ష, రూ.5 లక్షల జరిమానా విధించనున్నారు. రుణగ్రహీత బలవన్మరణానికి కారణమైతే బెయిల్ లభించని విధంగా కేసు నమోదు అవుతుంది.

# అంగన్వాడి కేంద్రాల్లో కిశోర బాలికలకు(చిక్కి) పల్లి పట్టి పంపిణీ





**సిర్పూర్ టౌన్ :జూన్14,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రం లోని అంగన్వాడి సెంటర్ 3 అదేవిధంగా అంగన్వాడి కేంద్రం 9 లో టీచర్లు కల్పనా,సాహేరా హెల్పర్లు నీలమ్మ,శైలజ లతో కలిసి అంగన్ వాడి సెంటర్లో నమోదై ఉన్న15 నుండి18 సంవత్సరాల యుక్త వయసు గల కిశోర బాలికలకు(చిక్కి)పల్లిపట్టి లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ పల్లి పట్టిలను నెలలో రెండు సార్లు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం నూతన విద్య సంవత్సరంలో అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా అమ్మ మాట అంగనవాడి బాట కార్యక్రమాన్ని జూన్ 15 నుండి 17వ తేదీ వరకు అంగన్వాడి సేవలలో భాగంగా అనుబంధ పోషకాహారం, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ,పూర్వ ప్రాథమిక విద్య, పోషకా హారం –ఆరోగ్య విద్య వంటి సేవలను అంగన్వాడి కేంద్రాలలో అందిస్తున్నారని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకి భోజనంలో ప్రతి బుధవారం బిర్యానీ, కోడిగుడ్లు,పోషకాహారా లను చిన్న పిల్లలకు,గర్భిణీ లకు అందజేయడం జరుగుతుందని అన్నారు. మరియు ప్రభుత్వం శిశు సంక్షేమశాఖ ద్వారా శిశువులు,గర్భిణీలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో అన్ని రకాల పోషక ఆహారాలు అందిస్తునారని అన్నారు. చిన్నారులను ప్రతిరోజు క్రమం తప్పకుండా అంగ న్వాడికి కేంద్రాలకు పంపించి అక్కడ ఇచ్చే పోషకాహారం తీసుకునేలా చూడాలి అని తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటా రని అన్నారుఈకార్యక్రమం లోఅంగన్వాడి టీచర్లు కల్పన సాహేర, హెల్పర్లు శైలజ,నీలమ్మ యుక్త వయస్సు గల కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# మీ శుభాశీస్సుల వల్లే కోలుకున్నాను:- ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు



**జుక్కల్:జూన్14,** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మీకు సేవ చేయడమే నా భాగ్యం, నా బాధ్యత.. ఈరోజు నేను ఈ సందేశాన్ని నా సంపూర్ణ మనసుతో, కృతజ్ఞత తో వినయంతో రాస్తున్నాను అని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అన్నారు. మే 30వ తేదీ మధ్య రాత్రి, నేను అను కోని ఆరోగ్య సమస్యను ఎదుర్కొన్నాను. తీవ్రమైన ఫుడ్ పాయి జనింగ్ కారణంగా నన్ను నా కుటుంబ సభ్యులు హూటాహుటిన ఆస్పత్రిలో చేర్పించి, కొన్ని రోజుల పాటు ఐసీయూలో ఉంచి చికిత్స అందాల్సి వచ్చింది. జూన్ 6వ తేదీ వరకు నేను ఆస్పత్రిలో ఉన్నాను. ఆ రోజులు నాకూ, నా కుటుంబానికి ఎంతో కష్టంగా గడిచాయి.ఆరోగ్యాన్ని తిరిగి పొందటం అసాధ్యమైపోతుందేమో అని కొన్నిసార్లు అనిపించింది కూడా. అయితే, మీరు అందించిన మద్దతు, ప్రార్థనలు, ప్రేమతో నేను తిరిగి పూర్తి ఆరోగ్యవంతుడిని అయ్యాను. మీరు చూపిన ఆదరణ..పంపిన సందేశాలు, నా ఆరోగ్యాన్ని గురించి మీరు చేసిన ప్రయత్నాలు, ప్రార్థనలు నాకు ఎంతగానో బలాన్ని, ధైర్యాన్ని ఇచ్చాయి. మీ అందరి సానుభూతి, ప్రేమ, నా హృదయంలో ఎప్పటికీ నిలిచి పోతాయి. నా ఆరోగ్యం గురించి విచారిస్తూ నన్ను చూసేందుకు వచ్చినవారికి, సందేశాలు పంపినవారికి నాకు మానసికంగా ధైర్యం చెప్పిన ప్రతి ఒక్కరికి నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీరు అందించిన శుభాసీస్సుల వల్లే నేను బలంగా తిరిగి నిలబడగలిగాను.మన నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే నా సంకల్పం ఇప్పటికీ అంతే స్థిరంగా ఉంది. జుక్కల్ అభివృద్ధి విషయంలో, గతంలో మనం ఎంతో క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొన్నాం. నా పూర్తి శక్తి సామర్థ్యాలు వెచ్చించి మన నియోజకవర్గాన్ని ఒక ఆదర్శ నియోజకవర్గంగా మార్చేందుకు ముందుకు సాగుతున్నాను. మీ ఆదరాభిమానాలు ఉంటే భవిష్యత్తులో ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనగలననే ప్రగాఢ నమ్మకం నాకు ఉంది. మరొక్కసారి, మీ అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ ప్రతినిధిగా ఉండటం నా యొక్క అదృష్టంగా భావిస్తున్నాను. గౌరవంతో, కృతజ్ఞతతో, మీ లక్ష్మీ కాంతారావు తోట – ఎమ్మెల్యే, జుక్కల్ నియోజకవర్గం...

# నరేంద్రమోదీ 11 ఏళ్లలో ప్రజలకు సుపరిచిత పాలన....

**బిజెపి రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ**





**కల్వకుర్తి:జూన్ 14,** ఈ దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు పూర్తయిన సందర్భం గా భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి కార్యాశాల కార్యక్రమం ఈరోజు కల్వకుర్తి మండల పరిధిలో బిజెపి పార్టీ ఆఫీసులో కల్వకుర్తి బిజెపి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ పార్టీ పతాక ఆవిష్కరణ చేసి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండికారి బాలాజీ రాష్ట్ర నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.వారు మాట్లాడుతూ ఈ దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన గత 11 ఏళ్లలో అన్ని రంగాల్లో అగ్రగామిగా దూసుకుపోతోందని, కేవలం 11 ఏండ్లలో భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి విశేష కృషి వలన జిడిపిలో నాలుగో స్థానానికి ఎగ బాకడమే కాకుండా దేశంలోని 27 కోట్ల మంది పేద ప్రజలను పేదరికం నుంచి దూరం చేసి,మధ్యతరగతి ప్రజలుగా మార్చిన గొప్ప నాయకుడు మన నరేంద్ర మోడీ అన్నారు. అంతేకాకుండా ప్రపంచ దేశాలను ఉక్కిరిబిక్కిరి చేసిన కరోనా రోగానికి వ్యాక్సిన్ అందించి ప్రపంచాన్ని కాపాడిన గొప్ప నాయకుడని అన్నారు. పెహల్గాం తీవ్రవాద దాడిలో పాల్గొన్న ముష్కర మూకలకు , తీవ్రవాద అనుకూల పాకిస్తాన్ కు సరైన బుద్ధిచెప్పి ప్రపంచానికి భారతదేశ యుద్ధ శక్తిని తెలియజేశారని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చి భారతదేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టే ప్రయత్నంలో ముందుకు సాగుతున్నారని అన్నారు. కుల, మతాలకతీతంగా తీసుకు వచ్చిన ఎన్నో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విమాన ప్రమాదంలో మరణించిన వారికోసం మౌనం పాటించి నివాళులు అర్పించారు.కార్యాశాల కార్యక్రమం అనంతరం నూతనంగా ఎన్నికైనటువంటి పట్టణ కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు బండల రామచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి నారేడ్ల శేఖర్ రెడ్డి మాజీ మండలం అధ్యక్షులు సురేందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, సింగల్ విండో వైస్ చైర్మన్ శ్యాంసుందర్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు నోముల రవీందర్ రెడ్డి , పుట్ట మల్లేష, మండల కార్యదర్శులు పి లింగారెడ్డి, సైదులు గౌడ బిజెపి కార్యవర్గ సభ్యులు మందరాజు రెడ్డి, కరుణ రెడ్డి సురేష్ గౌడ్, కిరణ్ రెడ్డి, సంతోష్ నాయక్ బీజేవైఎం నాయకులు నాప శివసేన, బూతు అధ్యక్షులు ఆనంద్, ఆంజనేయులు, విజయ్, సాయిబాబా, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహణ

**-పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని అంగన్వాడి ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి పిల్లల తల్లిదండ్రులకు సూచించారు.**



**చెన్నారావుపేట:14 జూన్** వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం,ఉప్పరపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమాన్ని పిల్లలు, తల్లులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ: అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసి పిల్లల కు అక్షరాభ్యాసం చేస్తామని, మూడు సంవత్సరాల పిల్లల పేర్లను అంగన్వాడి కేంద్రంలో నమోదు చేసుకోవాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లల మానసిక ఉత్సాహాన్ని పెంచడం కోసం ఆట పాటల ద్వారా ఆంగ్ల మధ్యమంలో విద్యను అందిస్తామని పిల్లల తల్లులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ బి.రజిత, ఎం.సరోజన, ఆయాలు నీలమ్మ, కట్టమ్మ, శారద, తల్లులు అరుణజ్యోతి, హారిక, ప్రవళిక, శ్రీలత, చంద్రకళ, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణలో మహిళా సంఘాల పాత్ర కీలకం

**-ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ.**



**నెక్కొండ: 14 జూన్** వరంగల్ జిల్లా,నెక్కొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మగ్గం శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మగ్గం శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. అలాగే బాలల సంరక్షణలో మహిళా సంఘాల పాత్ర అనే అంశంపై అవగాహన సదస్సును సామాజిక కార్యకర్త ఈదినూరి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిస్టర్ సహాయ మాట్లాడుతూ: సమాజంలో భౌతికంగా, ఆన్లైన్లో పిల్లలపైన అనేక రకాలుగా వేధింపులు జరుగుతున్నాయని పిల్లలు ఇంటర్నెట్ ఆండ్రాయిడ్ ఫోన్లను, సోషల్ మీడియాను ఉపయోగించే క్రమంలో వారికి సరైన అవగాహన లేకపోవడం వలన కొందరు బాలలు లైంగిక వేధింపులకు గురవుతున్నారని కావున పిల్లల్ని సంరక్షించి వారికి సరైన అవగాహన కలిగించి వాళ్ళ అభివృద్ధికి తోడ్పడేలా చూడాల్సిన బాధ్యత సమాజంలో అన్ని వర్గాల పైన ఉందని ముఖ్యంగా బాలల సమస్యల పైన ఆన్లైన్ వేధింపుల పైన మహిళా సంఘాలు ప్రతి కుటుంబానికి అవగాహన కలిగిస్తే పిల్లలు ఆన్లైన్లో వేధింపుల గురికారని సూచించారు.ఈ కార్య క్రమంలో సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ అజయ్ కుమార్, యూత్ అంబాసిడర్స్ దోమ మధుమతి, బోగోజు దేవిక, ట్రైనర్ రజిత, సామాజిక కార్యకర్త వెంకన్న, ప్రభాకర్ భాను, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న చారలు, పాక్షిక కనురెప్పలు - శేషాచలం అడవుల్లో పాము పోలికలతో కొత్త జీవి



**తిరుమల: జూన్ 14,** తిరుమల శేషాచలం అడవుల్లో పామును పోలి ఉండే అరుదైన కొత్త జాతి జీవి కనిపించింది. తూర్పు కనుమల్లో భాగమైన శేషాచలం రిజర్వ్ ఫారెస్ట్‌లోని జీవావరణంలో అరుదైన కొత్త జాతి స్కింక్ (నలికిరి)ను కనుగొన్నట్లు జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ ధృతి బెనర్జీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.తరువాత ఈ అరుదైన జీవికి ‘డెక్కన్ గ్రాసైల్ స్కింక్’గా నామకరణం చేశారు. పాక్షిక పారదర్శక కనురెప్పలు, విభిన్న చారలతో అచ్చం పాము పోలికలతో ఈ జీవి ఉంది. ప్రస్తుతం ఏపీలో శేషాచలం, తెలంగాణలోని అమ్రాబాద్ పులుల అభయారణ్యంలో మాత్రమే ఇలాంటి అరుదైన జీవులు కనిపిస్తున్నాయని, జీవవైవిధ్యానికి ప్రతీకగా ఈ పరిశోధన నిలుస్తుందని బెనర్జీ పేర్కొన్నారు.ఈ పరిశోధనకు జడ్ఎస్ఐ చెందిన హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం, కోల్‌కతాలోని రెప్టిలియా విభాగం, లండన్‌లోని నేచురల్ హిస్టరీ మ్యూజియం శాస్త్రవేత్తలు, పరిశోధకులు కృషి చేశారని జడ్ఎస్ఐ ప్రతినిధి డాక్టర్ దీపా జైస్వాల్ ప్రకటనలో తెలిపారు

# భూ నిర్వాసితులకు పరిహారం పంపిణీ

### 10 మందికి నష్టపరిహారం చెక్కులు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల,** వేములవాడ పట్టణంలో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితు లకు శనివారం చెక్కు లు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆల యం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు వేములవాడలోని 10 మందికి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి : కలెక్టర్



**అడ్డతీగల :** రైతులు అధిక దిగుబడులు సాధించే విధంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిం చాలని కలెక్టర్ దినేష్ కుమార్ అధి కారులను ఆదేశించారు. ఆర్గానిక్ వ్యవ సాయానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వ్యవసాయ పంటలను గుర్తించి ఆ పంటలపై అవగాహన కల్పించాలన్నారు. జనజీవా మృతం, ఘన జీవామృతం వంటి ఆర్గానిక్ ఎరువులు ఎంత మేరకు అవసరం ఉంటుందో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

# అల్లూరు జిల్లాలో అక్రమ కలప రవాణా



**దేవీపట్నం :** అల్లూరు జిల్లా దేవీపట్నం మండలం దేవారం పంచాయతీ లో, ముసలగుంట గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న కలపను, ఫారెస్ట్ అధికారి వారు పట్టించుకోని పరిస్థితి, అదేవిధంగా ముంపు గ్రామాల నుండి అడ్డగోలుగా తరలిపోతున్న కల్పన పట్టించుకోలేని అధికారులు ఇందు వలన ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు చర్య తీసు కోవాల్సిందిగా గ్రామస్తులు కోరడమైనది

# అల్లూరు జిల్లా దేవీపట్నం మండలం ముసలిగుంట నుండి కన్నారం వరకు రోడ్డు పరిస్థిత



**దేవీపట్నం :** అల్లూరు జిల్లా దేవీపట్నం గ్రామం ముసునుగుంట నుండి కన్నారం రోడ్డు పరిస్థితి గోరంగా ఉంది మెటల్ రోడ్డు వేసి రోలింగ్ చేయకుండా వదిలేసి ఆరు సంవత్సరాల నుంచి వదిలేసారు అదేవిధంగా డస్ట్ కూడా వేసి గొట్టలు గుట్టలుగా వదిలేశారు ఎన్నిసార్లు ఎన్నిసార్లు గాని ఐటెంకి ఇచ్చిన గాని దాని సమస్య పరిష్కారం అవ్వట్లేదు అదేవిధంగా రంపచోడవరం వెళ్లాలంటే ఈ రోడ్డు నుండి వెళ్ళాలి కావున గ్రామస్తులు అందరూ తారుడయ్యాలని కోరుకుంటున్నారు

# రావులుడికి గ్రామంలో గ్రామ సభ నిర్వహించిన జెసి అష్మిత్ రెడ్డి





**తాడిపత్రి :** నేడు పెద్ద వడుగూరు మండలంలోని రావులుడికి (కోనాపురం) గ్రామం నందు తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి సభ నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం చూపించాలని అధికారులని ఆదేశించారు. జెసి అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ డ్రైనేజి సమస్య ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అధికారులు టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# మురళి నాయక్ తల్లిదండ్రులకు 25 లక్షలు చెక్ అందజేసిన జనసేన నాయకులు



**అనంతపురం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 25 లక్షల చెక్ సొంత నిధులు అందించిన మనసున్న మంచి వ్యక్తి జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని జనసేన నాయకులు కొనియాడారు ఈ సందర్భంగా తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు పాలకొల్లు శాసనసభ్యులు జయకృష్ణ నిమ్మక జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వీర జవాన్ మృతి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని తీవ్రంగా కలచివేసిందని భరతమాత ముద్దుబిడ్డ మురళి నాయక్ కుటుంబానికి ఎల్లవేళలా జనసేన అధ్యక్షులుపవన్ కళ్యాణ్ అండగా ఉంటారని పహల్గావ్ దాడిలో వీరమరణం పొందిన మురళి నాయక్ కుటుంబానికి పవన్ కళ్యాణ్ అండగా ఉంటారని ఇచ్చిన మాట ప్రకారం రూ 25 లక్షలు చెక్ అందజేశామని తెలిపారు మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం మురళి నాయక్ సమాధి వద్ద నివాళులర్పించిన జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా 14 నియోజకవర్గ ఇంచార్జ్ లు జిల్లా కమిటీ సభ్యులు.సింగనమల నియోజకవర్గం నుంచి జిల్లా కార్యదర్శి చొప్పా.చంద్ర శేఖర్. బుక్కరాయ సముద్రం మండల కన్వీనర్ ఎర్రిస్వామి.మండలనాయకులు బండారు అశోక్.తలారి ధన.యంబా విశ్వనాథ్. నరేష్ .ఏకాంత్. తదితరులు పాల్గొన్నారు

# 4వ అతి పెద్ద పవన శక్తి ఉత్పత్తి చేస్తున్న దేశంగా భారత్

### (15 జూన్ "ప్రపంచ పవన దినోత్సవం" సందర్భంగా)

ప్రపంచ పవన శక్తి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏట 15 జూన్ రోజున "ప్రపంచ పవన దినం" లేదా "వరల్డ్/గ్లోబల్ విండ్ డే" నిర్వహిస్తూ యువత, పౌర సమాజానికి పర్యావరణ హితమైన పవన శక్తి ప్రాధాన్యాలను, దాని ప్రయోజనాలను వివరించుట జరుగుతుంది. సంప్రదాయేతర తరగని పునరుత్పత్తి చేయగల శక్తి వనరుల్లో సౌరశక్తి తర్వాత రెండవ ప్రధానమైనదిగా పవన శక్తికి గుర్తింపు ఉన్నది. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గిస్తూ, పర్యావరణహిత శక్తిని ఉత్పత్తి చేయడానికి దేశవ్యాప్తంగా సహజంగా వీస్తున్న పవనాల్లో దాగిన అపార శక్తిని విద్యుచ్ఛక్తిగా మార్చడానికి టర్బైన్‌లను వినియోగిస్తారు. ఈ టర్బైన్లు గవీస్తున్న గాలిలో దాగిన గతిశక్తిని యాంత్రిక శక్తిగా మార్చడం, తర్వాత విద్యుచ్ఛక్తిగా మార్చడం జరుగుతోంది. ఆన్‌షోర్, ఆఫ్‌షోర్ పవన శక్తులను ఒడిసిపట్టి, ఆరోగ్యకర పనరుత్పత్తి శక్తిని ఉత్పత్తినచేయడం నేటి కనీస అవసరంగా మారుతోంది.

**పవనశక్తిలో ప్రథమ స్థానం తమిళనాడు:**

ప్రపంచ దేశాల్లో చైనా, యూఎస్, జర్మనీ, భారత్ లాంటి దేశాలు పవన శక్తి వినియోగంలో ముందున్నాయి. యూరోప్‌లో వినియోగిస్తున్న మొత్తం శక్తిలో 20 శాతం పవన శక్తి ఉండడం హర్షదాయకం. తీరప్రాంతాలు, గాలి వీచే మైదాన ప్రాంతాలు అధికంగా ఉన్న భారత్ నాలుగవ అతి పెద్ద పవన శక్తి ఉత్పత్తి చేస్తున్న భారతంలో గుజరాత్, తమిళ నాడు, కర్నాటక, రాజస్థాన్ రాష్ట్రాలు పవన శక్తి పరిశ్రమలో ముందు ఉన్నాయి. తెలంగాణలో దాదాపు 130 మెగావాట్ల కు పైగా పవనశక్తి ఉత్పత్తి కావడం, రానున్న రోజుల్లో మరింత పెంచే ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. దేశ పవన శక్తిలో 40 శాతం వరకు తమిళ నాడు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నది. 2025 తొలి త్రైమాసి కంలో 50,000 మెగావాట్ల పవనశక్తి ఉత్పత్తికి నిర్మాణాలు జరిగాయి. కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడానికి ప్రత్యామ్నాయంగా పునరుత్పత్తి పవన శక్తిని ఒడిసిపట్టడం మన తక్షణ కర్తవ్యం అని భావించాలి.

**ప్రపంచ పవన దినం లక్ష్యాలు:**

ప్రపంచ పవన దినోత్సవ వేదికగా పవన శక్తి పట్ల అవగాహన, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక ప్రగతికి దోహదపడడం, పవనాల నుంచి చవకైన విద్యుచ్ఛక్తిని తయారు చేయడం, పవన శక్తి వినియోగం పట్ల ప్రభుత్వ పాలసీలు రచించడం/అమలు చేయడం జరుగుతుంది. నేడు ప్రపంచవ్యాప్తంగా పవనశక్తి రంగంలో 3.7 లక్షల ఉద్యోగులు పని చేస్తుండగా, 2030 నాటికి వీరి సంఖ్య 6 లక్షలకు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. పవనశక్తి ఉత్పత్తిని క్రమంగా పెంచడానికి పలు దేశాలు కార్యాచరణను సిద్ధం చేయడం, అధిక ప్రాధాన్యం ఇవ్వడం కొనసాగుతున్నది. గృహాల్లో వెలుగులు నింపడం, పరిశ్రమల్లో యంత్రాలు కదలడానికి పవనశక్తిని వినియోగిస్తున్నాం. గుట్టలు, కొండలు, పర్వతాలు, సముద్రాలు, తీరప్రాంతాల్లో పవనశక్తిని ఒడిసిపట్ట వచ్చని గమనించాలి.పవనశక్తి ప్రాధాన్యాన్ని గుర్తించి, ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తూ, సుస్థిరాభివృద్ధికి ఊతం ఇవ్వాలి. నేడు ప్రపంచాన్ని కుదిపేస్తున్న వాతావరణ ప్రతికూల మార్పులను కట్టడి చేయడానికి తరగని శక్తి వనరులను ఆశ్రయించాల్సిందే. పవనశక్తి ఉత్పత్తికి అనుకూలంగా ఉన్న భారతం రానున్న రోజుల్లో పవనశక్తి ఉత్పత్తిని పెంచుతూ ప్రపంచ పవనశక్తి దేశంగా పేరు తెచ్చుకోవాలి, పర్యావరణాన్ని పరిరక్షిణచుకోవాలి. భవిష్యత్తు శక్తి భద్రతలో పవనశక్తి పాత్ర విశిష్టమైనదని తెలుసుకోవాలి. మెయింటెనెన్స్ ఖర్చులు అతి తక్కువగా ఉన్న పవనశక్తి రంగం రానున్న రేజుల్లో మన దేశంలో మరింత పుంజుకోవాలని కోరుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# కుటుంబ వృక్షానికి కనిపించని తల్లి వేరు నాన్న

### (15 జూన్ "ప్రపంచ పితృ దినోత్సవం" సందర్భంగా)

కుటుంబ వృక్షానికి కనిపించే కాండం అమ్మ అయితే కనిపించని తల్లి వేరు నాన్న. కుటుంబాభివృద్ధి యంత్రానికి ఇం'ధనం' నాన్న. సంతానాభివృద్ధికి మార్గదర్శి తండ్రి. కుటుంబ గౌరవ దీపానికి చమురు నాన్న. పుస్తక జ్ఞానం లేకపోయినా లోకజ్ఞానం బోధించే మేధావి నాన్న. నాన్న వేలు పట్టుకొని నడక, నడత నేర్చిన పిల్లలు రేపటి తరానికి బాధ్యత కలిగిన పౌరులుగా ఎదుగుతారు. నాన్న భుజం వంశ భారాన్ని మోసే అలసట ఎరుగని వాహనం. కుటుంబ దేహానికి వెన్నెముక నాన్న. అమ్మతో కలిసి అమృతాన్ని వితరణ చేసే అమాయక త్యాగజీవి నాన్న. నాన్న ఓ ఆత్మీయ నేస్తం, ఓ ఆపన్నహస్తం. నాన్న జీవితం కుటుంబ దేహానికి రక్షణ కవచం. తండ్రి త్యాగం అనన్య సామాన్యం, ప్రశంస కోరని జీవితం. పిల్లల కంటికి రెప్ప నాన్న. బోధనలో ఓ మౌన రుషి. సాధనలో నైపుణ్య అనంత శక్తివంతుడు. నాన్న చెమట ఇంటి దీపానికి చమురు, కాలి బూడిదలుతూ తరిగే నూలు వత్తి. నాన్న మనసు దూదంత మెత్తన, పాలంతో తెల్లన. అవసరమైతే ఆయన ఆవేశం పిల్లలపై కుమ్మరించే శ్రేయో వర్షం. కుటుంబ లతకు పందిరి నాన్న. ఎదిగే సంతాన మొక్కలకు తనో ట్రీగార్డ్. నాన్న శ్వాస కుటుంబ క్షేమమే. కుటుంబ కాయానికి నాన్నే ప్రాణ వాయువు. తను కరుగుతూ కుటుంబంలో వెలుగులు పంచే కొవ్వత్తి నాన్న. నాన్న జీవితం కుటుంబ సంక్షేమానికే అంకితం. ప్రేమల ఊటబాయి, అనురాగ బంధాల అక్షయపాత్ర నాన్న. తన తనువు అలసిపోయినా,తన పిల్లల నవ్వుల వర్షంలో శక్తిని తిరిగి పుంజుకొని బేషరతుగా సర్వస్వం ధారపోసే నాన్న జీవితం హిమాలయ శిఖరమంత మహోన్నతం.అయిన జీవితం ఓ ఆదర్శ దీపస్తంభం.పిల్లల పెంపకంలో ఓ పరిపాలనాదక్షుడే కాదు,పిల్లలు దారి తప్పినపుడు ఆయనఓ చంఢశాసనుడు కూడా.

**ప్రపంచ పితృ దినోత్సవం-2025:**

నాన్న ప్రాధాన్యాన్ని గుర్తించిన అంతర్జాతీయ పౌర సమాజం ప్రతి ఏట జూన్ మాసంలో మూడవ ఆదివారం రోజున, అనగా 15 జూన్ 2025న "ప్రపంచ పితృ దినోత్సవం" లేదా "వరల్డ్ ఫాదర్స్ డే" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. మన హిందూ సమాజంలో కుటుంబానికి పెద్ద దిక్కు నాన్న. అమ్మ నాన్నలు ఆది దేవతలు, అలసిపోని ధన్యజీవులు. కుటుంబ బండికి రెండు చక్రాలు అమ్మానాన్నలు. కుటుంబ బతుకు బండిలో పయనించే చిన్నారులు పిల్లలు. నాన్న త్యాగాలను గుర్తు చేసుకోవడం, వారి కాళ్ల కడిగి నెత్తిన పోసుకొని, మనసారా కృతజ్ఞతలు తెలియజేయడం, పుష్ప మాలలతో కొలుచుకోవడం, కానుకలు అందజేయడం, కుటుంబమంతా కలిసి గడపడం, నాన్నతో కలిసి సంతోషంగా గడపడం, చిన్ననాటి జ్ఞాపకాల మూట అయిన ఆల్బమ్ చూసుకుంటూ బాల్యాన్ని గుర్తు చేసుకోవడానికి ప్రపంచ పితృ దినోత్సవ వేదికలు పని చేస్తాయి. రెక్కలొచ్చిన బిడ్డలు జీవనోపాధులను వెతుక్కుంటూ వెళ్లి పోవడాన్ని చూస్తూ, గుండె నిండా కన్నీటిని దాచుకొని, వీడ్కోలు చేప్పే నాన్న మనో లోతులు ఎవరికీ అందనంత దూరం. పాశ్చాత్య సంస్కృతిలో నాన్నను కలిసే రోజుగా పితృ దినోత్సవం ఉపయోగపడినా, భారతీయ సంస్కృతిలో నాన్నను మరిచిన రోజుండదు, తలవని క్షణ ముండదు.

**అమ్మానాన్నలు ఆది దేవతలు:**

అమ్మ జన్మనిస్తే, నాన్న ఆ జీవితానికి పరమార్థం ప్రసాదిస్తాడు. అమ్మ ఇంటిలో తొలి అడుగులు వేయిస్తే, నాన్న ప్రగతి పథం చూపు మార్గదర్శి. అమ్మ తొలి పలుకులు నేర్పితే, నాన్న జీవిత పాఠాల విలువల రసం నూరి పోస్తాడు. నాన్న లేనిదే పుట్టుక లేదు. అమ్మనాన్నల అన్యోన్యతే పిల్లల సంతోషాల కోవెల. ఆది గురువు అమ్మ, లోక జ్ఞాన బోధకుడు నాన్న. నాన్న స్థానం ఎవరూ భర్తీ చేయలేని నిరుపమాన అద్వితీయ పాత్ర. నాన్న లేని ఇల్లు గాఢాంధకారం. చీకట్లను పారద్రోలే ఉషోదయ కిరణం నాన్న. కుటుంబ పుస్తకంలో నాన్నే అక్షరం, పదం, భావం. నాన్న త్యాగానికి తత్సమాన్ని లేదు, నాన్న పాత్రకు ప్రత్యామ్నాయం లేదు. తండ్రి మదిలో పిల్లలు మెదలని రోజుండదు. పిల్లలు తింటే నాన్న కడుపు నిండుతుంది. ఆపదలో అమ్మ అందరి ముందు కన్నీరు పెడితే, నాన్న తెర వెనుక దుఃఖిస్తాడు. తండ్రి కంటికి కునుకుండదు,పురుషుడి జన్మకు నాన్న పదమే పరిపూర్ణం. పిల్లల రెక్కలకు ఎగరడం నేర్పే బుద్ధిజీవి నాన్న. నవ్వుల పరదాలతో బాధల్ని కప్పేసి, కన్నీటిని చెమటగా మార్చి, తన వారి కోసం జీవించే ధన్యజీవి పిత. నాన్న హృదయం ఆకాశమంత మహోన్నతం, సాగరమంత లోతైన అవయవం.

**నాన్నే మన సూపర్ హీరో :**

నాన్న రుణం తీర్చుకోలేనిది.నాన్న అయిన తర్వాతనే నాన్న విలువ తెలుస్తుంది, ఆయన మానసిక స్థితి అర్థం అవుతుంది. బాధ్యత వలలో చిక్కినా, నిబ్బరంగా కనిపిస్తూ, సవాళ్లను అధిగమిస్తూ, రక్తాన్ని చెమటగా మార్చుతూ, అవిశ్రాంతంగా ఒంటరి పోరాటం చేసే త్యాగశీలా నాన్న. వృద్ధాప్యంలో పిల్లల ఉన్నతే నాన్నకు సంతోష కారణం. వృద్ధాప్యంలో నాన్నకు మనం ఊత కర్ర అవుదాం. మన ముందు నిలిచిన అమ్మానాన్నలు ఆదర్శ దైవాలు. నాన్నే మన సూపర్ హీరో, ఆయన లేని జీవితం జీరో. నాన్న లేని జీవితం చుక్కాని లేని నావ. అమ్మానాన్నలు సృష్టించిన హద్దులు లేని ప్రేమ సామ్రాజ్యంలో సంతోషంగా, స్వేచ్ఛగా, బాధ్యతతో ఎదగడం నేర్చుకుందాం.నిత్యం ఆది దేవతలను మదిలో తలుచుకొని దిన చర్యను ప్రారంభిద్దాం.నేటి సమాజంలో అమ్మనాన్నలను ఇంట్లోంచా గెంటేయడం, వృద్ధాశ్రమాల్లో బలవంతంగా చేర్పించడం, పితృ దేవతను చులకనగా చూడడం లాంటి అమానవీయ పోకడలు చూడాల్సి రావడం దురదృష్టకరం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కందుల శ్రీనివాస్ రెడ్డి ఉత్తరం

**అనంతపురం :** సింగనమల నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో మనదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఉత్తరము రాయడం జరిగినదని ఈ 11 సంవత్సరాల సుపరిపాలనలో ఎన్నో నో సంక్షేమ పథకాలు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు భారతదేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దారు ఒక విషయం ఏమిటంటే భారతదేశంలో 20 కోట్ల కుటుంబాలకు రేషన్ కార్డులు ఉన్నాయి. 20 కోట్ల రేషన్ కార్డులలో 80 కోట్ల మంది ప్రజలకు దేశ ప్రభుత్వం స్టోర్ నుంచి ఉచితంగా బియ్యం అందిస్తున్నది. ఆలోచన ఏమిటంటే ఈ స్టోర్ బియ్యం కిలో 35 రూపాయలకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్నది. ఈ బియ్యం కాకుండా రైతులు పండిస్తున్న చిన్న బియ్యం కిలో 40 రూపాయలకు తీసుకోవచ్చు.ఇలా చేయ దం వలన రైతుకు గిట్టుబాటు ధర వచ్చినట్టు ఉంటుంది.రైతు బాగుపడతాడు.కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఈ పని జరగడం వల్ల అన్ని రాష్ట్రాలకు సన్నబియ్యం,ఉచితంగా అందించవచ్చు.దీని వలనదేశములోకనీసం65శాతంమందిప్రజలకుమంచి.జరుగుతుంది.రైతులకు కూడా మంచి జరుగుతుంది.కావున మా విన్నపం స్టోర్ బియ్యం బదులు సన్న బియ్యం ఉచితంగా పంచాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మునగనురి ధనుంజయ రెడ్డి లోమడ రాము మెుద్దుగల్ల గంగాధర్ గురజాల రామ్ శేఖర్ రెడ్డి బొంత రామాంజనేయరెడ్డి



రామ్ రెడ్డి నరసింహారెడ్డి, కేశం రెడ్డి రామచంద్రారెడ్డి మధుసూదన్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

# రైతులు సర్వం కోల్పోయారు - పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆవేదన - అందుకోని ప్రభుత్వం - బీడు భూముల గా వ్యవసాయ భూములు

**చిన్న గొట్టిగల్లు:** ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసినా, కనీస మద్దతు ధర కంటే తక్కువ రైతులకు చెల్లించడంతో రైతులు సర్వం కోల్పోయా రని చిన్నగొట్టిగల్లు మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింహాల మోహన పేర్కొన్నారు. శనివారం చిన్నగొట్టిగల్లు లో స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ వరి,మిరప, టమోటో, మామిడి, దోస, కర్బూజ, బొప్పాయి..ఏ పంట తీసుకున్నా రైతన్నకు గిట్టుబాటు ధర రాని పరిస్థితి కనిపిస్తోంది.అదే ఏడాది క్రితం వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు, రైతు రాజ్యంగా రాష్ట్రంలో పరిపాలన సాగించినప్పుడు, రైతు పరిస్థితి ఎలా ఉండేది? ఒక్క సంవత్సరంలో అది ఏ విధంగా దిగజారింది అని చెప్పడానికి నిదర్శనం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక పోవడమే అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు లేక తీవ్రంగా నష్టపోతున్నారు.

**రైతు భరోసా లేదు:**

గత వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కింద ఇచ్చిన



పెట్టుబడి సాయం చంద్రబాబుగారు వచ్చిన తర్వాత ఆగిపోయింది. చంద్రబాబుగారు ఎన్నికల హామీలలో కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా, మరో రూ.20 వేలు ఇస్తానని చెప్పి, గత ఏడాది మొత్తం ఎగరగొట్టాడు.

**ఉచిత పంటల బీమా. ఇన్‌పుట్ సబ్సిడీకి మంగళం:**

వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వ హయంలో ఏ సీజన్లో జరిగిన నష్టాన్ని ఆ సీజన్ ముగిసే నాటికి ఇచ్చే సాంప్రదాయం ఉండేది. ఈరోజు ఆ ప్రక్రియను గాలికి వదిలేసిన పరిస్థితుల మధ్య వ్యవసాయం జరుగుతోంది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రైతులకు పంట వేసిన తర్వాత, పంట నష్టపోతారన్న భయం లేకుండా, ప్రతి పంటకు రైతులకు ఉచితంగా పంటల బీమా చేసి, ప్రతి ఎకరాను ఈ%-%క్రాప్ చేసి, ఆర్బీకేల ద్వారా ఉచిత పంటల బీమా అమలు చేస్తే, చంద్రబాబు గారు ప్రభుత్వం ఆ ఉచిత పంటల బీమా పథకాన్ని ఎత్తివేసిన పరిస్థితి మనం చూస్తున్నాము. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రయత్నాలు ప్రభుత్వం చేయక పోతే రైతులు పరిస్థితి మరింత దయనీయంగా మారుతుంది అన్నారు.

# ఘనంగా ప్రపంచ మానవతావాది యూత్ ఐకాన్ చేగువేరా 94వ జయంతి కార్యక్రమం

**కర్నూలు జిల్లా :** ప్రపంచ మానవతవాది యూత్ ఐకాన్ చేగువేరా 94వ జయంతి కార్యక్రమం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిన డివైఎఫ్ఐ గ్రామ కమిటీ మొక్కలే జీవనాధారం కాలుష్యం లేని జీవితమే సంతోషమైన జీవితం అన్నారు.మానవత్వం వర్ధిల్లాలని మతసామరస్యం వర్ధిల్లాలని ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని సామ్రాజ్యవాదం నశించాలని సమ సమాజం కోసం పోరాడాలని యువతీ యువకులకు పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ ఉల్చాల గ్రామ కమిటీ



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఎమ్మెల్సీ బీటీ నాయుడు తో భేటీ అయిన ఏపీఎస్ఆర్టీసీ బృందం




**ఆదోని :** కర్నూలు జిల్లా,ఆదోని లోని ఎమ్మెల్సీ బీటీ.నాయుడు గారి నివా సం నందు ఆర్టీసీ కడప రీజనల్ బోర్డు చైర్మన్ పూల నాగరాజు గారు,కర్నూలు ఆర్ఎం గారు, ఆదోని డిపో మేనేజర్ గారు మరియు జిల్లా సిబ్బంది ఎమ్మెల్సీ గారితో భేటీ అవ్వడం జరిగింది

# ఆర్డీటీ సంస్థను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదీ చంద్రాచెర్లహరి: తలారి రంగయ్య చేపట్టిన ఆర్డిటి పరిరక్షణ యాత్రకు సంఘీభావం







**అనంతపురం :** తక్షణం ఆర్డీటీకి ఎస్సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయాలని బహుజన యువజన సేన డిమాండ్ చెశారు ఆర్ డి టి సంస్థ ఎఫ్ సి ఆర్ అండ్ వెంటనే పునరుద్ధరించాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్రకు బహుజన యువసేన తరపు న సంఘీభావం తెలియజేస్తూ వందలాది మంది జనంతో పాటు ఈరోజు నూతి మడుగు,కదరం పల్లి,కొట్టాల, బాలవెంకటా పురం మీరుగా దాదాపుగా 12 కిలోమీట ర్లు నడిచి సంపూర్ణ మద్దతు తెలియ జేయడం జరిగింది.ఈ సందర్భంగా బహు జన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రచర్ల హరి మాట్లాడుతూ ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ పేదలపాలిట పెన్నిధి అని ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్య, వైద్యం, సాగు నీరు, తాగునీరు, గృహనిర్మాణం, చెక్డ్యాములు నిర్మాణం,వ్యవసాయం తదితర అంశాలపై విశిష్ట సేవలు చేసిన ఫాదర్ ఫెర్రర్ స్థాపించిన ఆర్ డి టి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర' బృహత్తర కార్యమని ఆయనకు బడుగు బలహీన వర్గాలు బీసీ ఎస్టీ మైనార్టీ లందరూ కూడా పార్టీలకతీతంగా కులాలకు అతీతంగా మతాల కతీతంగా మద్దతు గా నిలబడి సంస్థను కాపాడు కోవాలని ఆవశ్యకత ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. గత ఐదున్నర దశాబ్దాలుగా ఆర్డీటీ సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతోందని, ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. నిరుపేదలకు విద్య, వైద్యాన్ని అందించి సొంతింటి కలను సాకారం చేసిందని తెలిపారు.ఏడాది కాలంగా ఎఫ్సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయకపోవడంతో ఆర్డీటీ అంది స్తున్న సేవలకు అంతరాయం కలుగుతోందన్నారు. తక్షణం ఆర్డీటీ సంస్థకు ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ (ఎఫ్సీఆర్ఏ) రిజిస్ట్రేషన్ను రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాల న్నారు. ఆర్డీటీ సంస్థ మత సంస్థ కాదని మాన వత్వంతో సేవలు అందిస్తున్న విషయాన్ని గుర్తించాలని కోరారు. ఇటీవల ఆర్డీటీ సంస్థ ఏటా నిర్వహిస్తున్న ఆర్డీటీ సెట్ను నిలిపివేయడంతో ప్రతిభ ఉన్న పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకం కలిగిందన్నారు. ఎఫ్సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ కాకపోతే భవిష్యత్లో మరిన్ని సేవలు ఆగిపోతాయని, దీని వల్ల అంతిమంగా పేదలకే నష్టం వాటిల్లుతుందని చెప్పారు. ఆర్డీటీ మనుగడ ప్రశ్నార్థకంగా మారితే భవిష్యత్లో గ్రామగ్రామాన ఉద్యమం ప్రారంభం అవుతుందని అన్నారు.కార్యక్రమంలో నూతిమడుగు,కదరంపల్లి, కొట్టాల, బాలవెంకటాపురం గ్రామాల ప్రజలతోపాటు ఆర్డిటి సంస్థ లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రగిరి నియోజకవర్గంలో మాఫియా రాజ్యమేలుతోంది..!

**దేవాలయాలను ధ్వంసం చేయడం సనాతన ధర్మమా..?**
**భూములు కొట్టేయడానికి ఆలయాలు ధ్వంసం చేస్తారా..?**
**అసలైన దోషులను వదిలేయడం దేనికి సంకేతం..?**
**ఇదంతా ఎమ్మెల్యే నాని అనుచరులే చేస్తున్నారు**
**ఆలయాల విధ్వంసంపై చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఫైర్**

**తిరుచానూరు:** చంద్రగిరి నియోజకవర్గంలో మాఫియా రాజ్యమేలుతోంది..మట్టి మాఫియా , ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా బరితెగించింది.. ఆ మాఫియాను నడిపిస్తున్న ఏకైక వ్యక్తి స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని.. ఆయనకు తెలియకుండానే ఆలయాలు ధ్వంసం జరిగాయా..? అలాగే అయితే కనీసం చూడటానికి కూడా ఎందుకు రాలేదు.. స్థానికులు మీకు ఓట్లు వేసింది పురాతన ఆలయాలను ధ్వంసం చేయించడానికా..? దేవాలయాలను ధ్వంసం చేయడం సనాతన ధర్మమా..? భూములు కొట్టేయడానికే కదా ఆలయాలు ధ్వంసం చేస్తోంది.. ఆలయాల విధ్వంసంలో అసలైన దోషులను వదిలేయడం దేనికి సంకేతం.." అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గం సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఫైర్ అయ్యారు. తిరుచానూరు పంచాయతీ దామినేడు గ్రామం సమీపంలోని పురాతన కాలం నాటి నాగాలమ్మ ఆలయాన్ని టీడీపీకి చెందిన క్రిష్ణమూర్తినాయుడు, ఆయన అనుచరులు అర్ధరాత్రి ధ్వంసం చేయడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధ్వంసం చేసిన ఆలయం వద్ద నిరసనకు దిగారు. ఆ గ్రామస్తులకు మద్దతుగా వైఎస్ఆర్సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నిలబడి ఆలయాల విధ్వంసంపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ప్రజలు ఎందుకు ఓట్లు వేశామా..? అని బాధపడే పరిస్థితికి తీసుకువచ్చారని ఆరోపించారు. మొన్న తిరుచానూరు పంచాయతీ పార్టీ అధ్యక్షుడు కిషోర్‌రెడ్డి వారాహి అమ్మవారి ఆలయాన్ని ధ్వంసం చేస్తే ఆయనపై కేసులు పెట్టి అరెస్టు చేయకుండా వదిలేయడం, సంబంధం లేని వ్యక్తులను కేసులో పెట్టి అరెస్టు చూపించడం ఎంత వరకు న్యాయం..? దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్టుగా అధికారులు, అధికార పార్టీ నేతలు ప్రజల ఆస్తులను దోచేస్తున్నారని విమర్శించారు. అధికారులకు తెలిసే జరుగుతోంది ఆలయాలు విధ్వంసం మండల స్థాయిలో వున్న అధికారులకు అన్నీ తెలిసే జరుగుతోందన్న అనుమానం చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వ్యక్తం చేశారు.తిరుపతి రూరల్ తహాశీల్దారు, డిప్యూటీ తహాశీల్దారు మోహన్‌లు అక్రమార్కులకు వంత పాడుతూ ఆలయాల విధ్వంసంకు సహకరించి వుంటారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వంలో మనుషులకే కాదు దేవాలయాలకు కూడా రక్షణ కరువైందన్నారు. వారాహి అమ్మవారి భక్తుడు నని, సనాతనధర్మం కాపాడుతానంటూ జనంలోకి వచ్చిన పవన్ కల్యాణ్ ఇంత జరుగుతుంటే ఏమయ్యారని ప్రశ్నించారు.ఒక్క మాటలో చెప్పాలంటే ప్రశాంతంగా వున్న చంద్రగిరి నియోజ కవర్గంను ఒక ఏడాదికే మాఫియాలకు అడ్డాగా మార్చేశారన్నారు.అమ్మవారి సన్నిధిలో ఆల యాలపై దాడులు జరుగుతుంటే స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని ఎక్కడ దాక్కున్నారు..? అని ప్రశ్నించారు.ఆలయాల విధ్వంసంలో ఆయన పాత్రలేదనుకుంటే ఆయన ప్రధాన అనుచరుడు కిషోర్‌రెడ్డిని పోలీసులకు అప్పగించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.వరుసగా ఆలయాలపై దాడులు జరుగుతుంటే పోలీసులు స్పందించకపోవడం దారుణమని, విధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో బాధితులతో కలసి కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# ఎంపీ పుల్లయ్య మాదిగను ఘనంగా సన్మానించిన కూడేరుఎమ్మార్పీ ఎస్ కమిటీ

**తాడపత్రి :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయ కత్వంలో.ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా ఇన్చార్జి చిన్న సుబ్బయ్య మాదిగ ఆదేశాల మేరకు తాడపత్రి నియోజ కవర్గం యాడికి మండలం పెండేకల్లు గ్రామానికి చెందిన ఎంపీ పుల్లయ్య మాదిగను కూడేరు మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జిగా నియమించడమైనదని ఎంపీ పుల్లయ్య మాదిగ పత్రికా సమావేశంలో తెలిపారు ఈరోజు ఎంపీ పుల్లయ్య మాదిగ కూడేరు మండల సీనియర్ నాయకులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందిఈ సందర్భంగా రాజు మాదిగ సూర్య నారాయణ మాదిగ ఎం ఎస్ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూడేరు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఈశ్వరయ్య మాదిగ ముత్యాలు మాదిగ వి హెచ్.పి మండల అధ్యక్షులు లింగన్నమాదిగమండలంలోనివివిధగ్రామాలనాయకులు ఆధ్వర్యంలో నాకు శాలువా కప్పి పూలమాల వేసి వేసి స్వాగతం పలకడం జరిగింది తదంతరం కూడేరు గ్రామం సుంకులమ్మ ఆర్డిటి కాలనీలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారితో సమావేశమై పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకుఅనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో కూడేరు మండలం లో ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్. ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నూతన కమిటీ నిర్మాణం ఈనెల 30 తారీకు లోగా పూర్తి చేయాలి జులై 7న 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ప్రతి గ్రామంలో దండోరా జెండా ఘనంగా ఎగిరి వేయాలని ప్రతి గ్రామం లో ఎమ్మార్పీఎస్. ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నూతన కమిటీలు ప్రతి గ్రామంలో కమిటీలు నిర్మాణం చెయ్యాలని చదువుకున్న యువకులు తో మాత్రమే ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ నిర్మాణం జరుగుతుందని కూడేరు మండల ఇన్చార్జి ఎంపీ పుల్లయ్య మాదిగ సమావేశం నందు మాట్లాడడం జరిగింది నూతన కమిటీ నిర్మాణానికై కూడేరు మండల ఇన్చార్జిగా నన్ను నియమించి కూడేరు మండలం మాదిగల కు నన్ను పరిచయం చేసిన మందకృష్ణ మాదిగ కు శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నారు అదేవిధంగా జిల్లా ఇంచార్జ్ చిన్న సుబ్బారావు మాదిగ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నానుఈ సమావేశం లోకూడేరు మండలం లోని ఈ వివిధ గ్రామాల నుంచివచ్చిన నాయకులు ఎమ్మార్పీఎస్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు




# బహిరంగ చర్చకు సిద్ధమా ప్రకాష్ రెడ్డి. కి దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ పి ముత్యాలు సవాల్

**అనంతపురం :** రాప్తాడు వైఎస్ఆర్సీపీ మాజీ ఎంఎల్ఏ తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి రాప్తాడు నియోజక వర్గంలో మీ పాలనలో పరిటాల సునితమ్మ పాలనలో జరిగిన అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధమా అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత సైన్యం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ పి ముత్యాలు సవాల్ విసిరాడు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిటాల కుటుంబం 1963 నుండి ఇప్పటివరకు నాటి దివంగత పరిటాల శ్రీరాములయ్య మొదలుకొని నిన్నటి పరిటాల రవి దాక ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ,ప్రజల బాగుకోసం పని చేస్తూ చివరికి వారిప్రాణాలు సైతం పణంగా పెట్టి ప్రజలే దేవుళ్ళు అని నమ్మిన సిద్ధాంతం కోసం పని చేస్తూ శత్రువుల చేతిలో అమరులయ్యారు వారి కుటుంబం పై నేడు లేనిపోని ఆరోపణలు చేస్తూ జగన్ దగ్గర మార్కులు కొట్టేసి సీటు సంపాదించి ఎంఎల్ఏ అయ్యి ప్రజా పోరులో ప్రజలకు కావాల్సిన సామాజిక హక్కులను తుంగలో తొక్కి అధికారాన్ని అడ్డం పెట్టుకుని వందల కోట్ల రూపాయల సంపాదించుకుని నేడు పరిటాల కుటుంభం పై విషం కక్కుతూ నీ ఆస్తులను రక్షించుకోవాలని చూస్తున్న నువ్వెక్కడ. ప్రజల హక్కులను కాపాడుతూ వారి రక్షణ కోసం అహర్నిశలు కష్టపడి పని చేసి లక్షలాది మంది గుండెల్లో చెరగని చిరునవ్వుగా నిలిచిన పరిటాల కుటుంబం ఏక్కడ పరిటాల పెరంటేనే ఒక గౌరవ సూచకం.అలాంటి కుటుంబం పైన నిందలేయడం నీకు తగునా ప్రకాష్ రెడ్డి, నువ్వు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీలను పైన వందలాది మందిని కేసుల్లో ఇరికించి నరకం చూపించ లేదా. వాళ్లన్ని ఇబ్బందులకి గురి చేయలేదా, ఆత్మకూరు మండలంలో యాలేరు గ్రామంలో పరిటాల సునీతమ్మ మినిస్టర్ గా ఉన్నప్పుడు ఆ గ్రామంలో ఉండే ఎస్సీలకు, 147 మందికి శాశ్వత ఇంటి పట్టాలిస్తే నువ్వు ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఆ పట్టా లు రద్దుచేసి వాటిని బీసీలు ఓసీలకు ఇచ్చావే అప్పుడు నీకుఎస్సీలు గుర్తుకు రాలేదామీ గ్రామంలో ఎస్సీ కులానికి చెందిన మాల వన్నూరప్పను అన్యాయముగా కేసులో ఇరికించలేదా ఇది నిజం కాదా. అలాగే మీ గ్రామంలో కురువ సామాజిక వర్గానికి చెందిన మహిళ జుట్టును మీ కార్యకర్తలు కత్తిరించడం వాస్తవం కాదా, అలాగే యాలేరు గ్రామంలో కురువ సమాజ వర్గానికి చెందిన బండి పరశురామను అనవసరంగా కేసులు పెట్టి ఇరికించ లేదా చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం గ్రామంలో మాదిగ అనిల్ అనే అబ్బాయిది ఐదు ఎకరాలు భూమికి సంబంధించి వివరాలను మాయం చేసే అదే భూమిని బీసీ ఈడుగ సామాజిక వర్గానికి చెందిన అనిల్ కుమార్ కి మీరు ఆన్లైన్ లో ఎక్కించలేదా ప్రకాష్ రెడ్డి ఇది నీకు న్యాయమా .అప్పుడు కనబడలేదా ఎస్సీ లు. కనగానపల్లె మండలంలో తూముచెర్లగ్రామంలో ఎస్సీలు భూములు మీకార్యకర్తలు బలవంతంగా లాక్కోలేదా ఆధి నిజం కాధా.అలాగే మీరు కమిషన్లకు. కక్కృతి.పడి.జాకీ.కంపెనీని.వెల్లగొట్టలేదా.ఇదివాస్తవంకాదా.అనంతపురం చుట్టూ ఉండే విలువైన భూముల యజమానులను బెదిరించి తక్కువ రేట్ కు కొనుగోలు చేసుకుని సామాన్య ప్రజలకు అన్యాయం చేయలేదా.నగరం చుట్టూ ఉండే విలువైన భూములోఎవరైనా వెంచర్లేస్తే చాలు వారితో బలవంతంగా కమిషన్లు తీసుకోలేదా. ఇది న్యాయమా. పోనీ మంచిదేనా ప్రకాష్ రెడ్డి. మా ఎస్సీ ఎస్టీ జోలికొస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు నీకు మొన్ననే ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాము.అయినా నీకు బుద్ధి రాలేదు మళ్లీ రాబోయే ఎలక్షన్లో కూడా బుద్ధి చెప్తాం ప్రకాష్ రెడ్డి మా ఎస్సీలా జోలికి రావద్దు అనవసరంగా మా దళిత అమ్మాయిని నీ రాజకీయ స్వాలాభం కోసం లాగొద్దు మా ఎస్సీ ఎస్టీలు మర్యాదగా బతికే వాళ్ళం అలాంటి వాళ్ళని నీ రాజకీయ లబ్ధి కోసం ఎస్సీలను బజార్ కి ఇడుస్తావా ఇది నీకు మంచిదా. ఈ సంఘటన జరిగిన దానికి అన్ని సామాజిక వర్గాలు వారు



కూడా ఖండించారు తప్పు చేసినవారికి శిక్ష పడాలని కులాలకు అతీతంగా చెబుతున్నారు కానీ నువ్వు మాత్రం కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నావు ఇది నీకు తగదు ఎందుకంటే ఎప్పటికీ కూడా ఎస్సీ ఎస్టి బీసీ అందరూ కూడా ఎప్పటికీ అన్నదమ్ములు మాదిరిగా కలిసే ఉన్నాము నువ్వేమి ఎంత సంకలు గుద్దుకొని అరిసిన ఎవ్వరూ ఇడిపోము ఇంకా కలసి కట్టుగా ఉండి నీలాంటి వారికి తగిన బుద్ధి చెబుతా మని మీ సామాజిక వర్గం చెందిన వాళ్ళు తప్పు చేస్తే ఇలానే చేస్తావా ప్రకాష్ రెడ్డి ఇది నీకు మంచిదేనా ఆలోచించుకో లేదు కాదు అని రచ్చ చేస్తే టైమ్ నువ్వు చెప్పిన ఒకే లేదా మేమే చెబుతాము అనంతపురం నడి బొడ్డున గల క్లాక్ టవర్ దగ్గర చర్చకు సిద్ధమా మేం రెడీ మరి నువ్వు సిద్దమా అని ఛాలెంజ్ చేశారు

# నంద్యాల జిల్లాలో పలు ప్రాంతాలలో, విజయనగరం జిల్లాలో, ప్రకాశం జిల్లాలో వివిద పోలీస్ స్టేషన్ ల పరిదిలలో జరిగిన ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనము కేసులలో ముద్దాయిలు అరెస్టు

**నంద్యాల జిల్లా :** నంద్యాల జిల్లా Addl SP శ్రీ యుగంధర్ బాబు నంద్యాల జిల్లా SP శ్రీ అధిరాజ్ సింగ్ రాణా IPS గారి ఆదేశాల మేరకు, నందికొట్కూర్ ఇన్స్పెక్టర్ మరియు CCS ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ నందికొట్కూర్ సిబ్బంధి HC శ్రీనివాసులు PC బాలకృష్ణ, PC 3309 ఓబయ్య ,CCS సిబ్బంది HCs ఇబ్రహీం, యేసుదాస్, చంద్రశేఖర్ PCs గంగారం, చిన్న మద్దిలేటి, మాలిక్ బాష కృష్ణమ నాయుడు, నాగరాజ్ మరియు వెంకటేశ్వర్లు లు 2025 వ సంవత్సరము నందికొట్కూర్ టౌన్ లోని బాలజీనాగర్ లోని ఇంటికి వేసిన తాళాలు పగలకొట్టి ఇంటిలోని ప్రవేశించి ఇంట్లో ఉన్న బీరువాలను పగలగొట్టి దొంగతనం చేసిన వేముల శివ శంకర్, 28%ఎముతీం S/o V. రామస్వామి గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర సుందరనగర్, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా, తెలంగాణ స్టేట్ మరియు గుత్తికొండ పవనకుమార్, 32%ఎముతీం వా/శీ +%. బాలకోటయ్య,గాంధీనగర్, పాత గుంటూర్, గుంటూర్ జిల్లాలను నిన్నటి దినము అనగా వ 13.06.2025 తేది సాయంత్రం 500.PM గంటల సమయములో నందికొట్కూరు టౌన్ బయట ఆత్మకూరు రోడ్డు వైపున KG రోడ్డు పక్కన గల సుంకులమ్మ గుడి దగ్గర అదుపులోకి తీసుకొని ఇద్దరి వద్ద నుండి నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు కేసులు, నందికొట్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు కేసులు, నంద్యాల 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక కేసు, వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు, విజయనగరం జిల్లా భోగాపురం పోలీస్ స్టేషన్ లోని ఒక కేసుకు సంబందించి సుమారు 394 గ్రాముల బంగారు, 326 గ్రాముల వెండి ఆభరణములను ఒక LAPTOP, ను సీజ్ చెయ్యడమైనది. స్వాదినం చేసుకున్న బంగారు, వెండి మరియు Lenovo Laptop ల విలువ సుమారు 39 లక్షల రూపాయలు ఉంటాయి . నందికొట్కూర్ పోలీసుస్టేషన్ కేసులో ఈ ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేయడమైనది, గతంలో ఈ ఇద్దరు ముద్దాయిలు గుంటూర్, కడప, కర్నూల్, నెల్లూరు, విశాకపట్నం, ఈస్ట్ గోదావరి, రాజమండ్రి, అనంతపూర్, అన్నమయ్య ప్రకాశం మరియు నంద్యాల జిల్లాలోని వివిద పోలీస్ స్టేషన్ ల పరిదిలలో జరిగిన ఇంటి దొంగతనము కేసులలో పాల్గొన్నారు. ఈ ముద్దాయిలు గతంలో చేసిన దొంగతములలో నెల్లూరు, కడప, గుంటూర్ జైల్లకు కు పోయి వచ్చినారు.మొదటి వ్యక్తి వేముల శివ శంకర్ పై సుమారు 21 దొంగతనాలు కేసులు ఉన్నాయి, రెండవ వ్యక్తిగుత్తి కొండ పవన్ కుమార్ పై సుమారు 36 దొంగతనులు కేసులు ఉన్నాయి.ఈ సందర్భంగా కర్నూల్ DIG శ్రీ కోయ ప్రవీణ్ కుమార్ IPS గారు, నంద్యాల జిల్లా SP శ్రీ అధిరాజ్ సింగ్ రాణా IPS గారు, నంద్యాల Addl.SP శ్రీ యగంధర్ బాబుగారు నిందితుని అరెస్ట్ లో కీలక పాత్ర పోషించిన పోలీస్ ఆఫీసర్స్ ను మరియు వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించడమైనది.




# కలెక్టర్ గారు అక్రమ కట్టడాలను కూల్చి వేతల ప్రక్రియలో ముందున్న చిత్తశుద్ధి ఎక్కడ

**అడ్డతీగల 15:** అక్రమ కట్టడాలనే కూల్చివేత మినహాయింపులు విషయంలో ఏ అధికారికి ఎంత వాటా ఉంటుందో చింతూరు మండలాల కేంద్రం చింతూరు డివిజన్లో ఎందుకు అక్రమ కట్టడాలకు కూల్చివేత జరగడం లేదు చింతూరు ఐటిడిఏ పిఓ గారు తెలిపారు ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్ చేశారు గౌరవ సుప్రీం కోర్ట్ గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అలాగే ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి స్థలాలకు భూములు. కాలువలు. చెరువులు. బరియల్ గ్రౌండ్ లోని అక్రమ కట్టడాలని నాలుగు వారాల్లో తొలగింపు ప్రక్రియలను పూర్తి చేస్తామని మొదట్లో ఎంతో మంది చిత్తశుద్ధితో మాట్లాడిన జిల్లా కలెక్టర్ మరికొన్ని రోజులకే కొంతమంది ఆదివాసి ద్రోహులైన ఆదివాసి ప్రజా ప్రతినిధులు అక్రమ దారులైనటువంటి గిరిజన నేతలు యొక్క అభ్యర్థులను పరిగణంలోకి తీసుకోవాలని చాలావరకు కూల్చివేత నిలిపివేసే గిరిజన యాతర అక్రమ కట్టడాలకు మినహాయింపు ఇవ్వడం వెనుక కలెక్టర్ గారి రెవెన్యూ అధికారులు ఉద్దేశించి ఏమిటో బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయాలని ఆదివాసి సంఘాలు మా పరిషత్.274/16. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ప్రకటన ద్వారా కోరారు. చట్టం ఉల్లంఘన లో ఉన్న నాన్ ట్రైబల్ పై అధికారులకు. ప్రజా ప్రతినిధుల కి అంత ప్రేమ ఎందుకో ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన పత్రిక ద్వారా ముఖ్యంగా కోరారు ఐదవ షెడ్యూల్ భూభాగంలో 1/70. చట్టం అమల్లో ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో చట్టానికి విరుద్ధంగా వలసలు పెరిగి నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలు వ్యాపార సముదాయాలు వ్యాపార సముదాయాలు వెలిశాయని ఇది ఆదివాసులకు ఉనికికి ప్రమాదమా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి ప్రజాప్రతినిధులు ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన చట్టాల ఆదివాసులకు రాజ్యాంగంగా కల్పించిన చట్టం పైసా లేక ఓట్లు కోసం గిరిజన యువకులకు ఇచ్చే కాసుల కోసం కక్కుర్తి పడి ఆదివాసులకు మోసం చేస్తారో తెలపాలని డిమాండ్ చేశారు ఒకపక్క అధికారులు వాళ్ళు పని వాళ్లు చక్కగా చేసుకుంటూ. పోతున్న సమయంలో ఆదివాసి ప్రజా ప్రతినిధులు గిరిజన యువతలు దగ్గరగా కొమ్ము కాస్తూ అధికారులకు అడ్డుపడడం. అలాగే చింతూరు డివిజన్లో చింతూరు సారంపేట ఐటిడిఏ పరిధిలో నోటీసులు ఇచ్చి హడావుడిగా పరిధిలోకి నోటీసులు ఇచ్చి హడావిడి శాఖ చేసిన ఐటీడీఏ రెవెన్యూ పంచాయతీ అధికారులు కొంతమంది నాన్ స్వతహాగా ఒకటి రెండు రేకులు తీసేయగానే పూర్తిగా అక్రమ కట్టడాలను కూల్ చేయకుండా ఆపివేయడం వెనుక అంతర్యం ఏమిటో తెలియాలని ముడుపులు ముట్టాయని తెలిపాలని ప్రశ్నించారు కోదాడ రాజమండ్రి వంటి ఇతర ప్రాంతాలు నుంచి వలస వచ్చినటువంటి కొంతమంది గిరిజనుల యాత్రలు ఐటీడీఏ లోని పలు కాంట్రాక్టులు పనులు చేస్తూ చింతూరు ఐటి అధికారులు గుప్పెట్లో పెట్టుకుని తమకు నచ్చినట్లు పని చేయించి కుంటూ చివరికి ఆదివాసి చట్టాల తూట్లు పొడుస్తూ గౌరవ సుప్రీంకోర్టు హైకోర్టు వారి ఆదేశాలు కూడా అమలు కాకుండా చేయగలిగి వంటి చింతూరులో ఉన్న బడా గిరిజన యాత్రలు యొక్క రాజకీయం బలం డబ్బు బలం ఎంతో అర్థమవుతుంది వారి ముందు అధికారులకు దిగదుడిచే అని అర్థమైంది అన్నారు పంచాయితీ అధికారులు నుంచి ఐటీడీలో ఉన్న ఐఏఎస్ అధికారులను సైతం తమ గుప్పెట్లో



పెట్టుకుని గిరిజన యాత్రికులు చింతూరులో ఉనికి చాటుతున్నారని దీని మూలాన ఆదివాసులకు. ఆదివాసి చట్టాలకు ఉనికి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు చింతూరు సారంపేట కేంద్రాల్లో పాటు చింతూరు డివిజన్లోని వర రామచంద్రపురం .కూనవరం. ఏటిపాక. మండలాల్లో ఉన్న అన్ని అక్రమ కట్టడాలని తక్షణమే కూల్చివేత మొదలు పెట్టాలని లేకపోతే అధికారులకి చర్యలు తప్పవని హెచ్చించారు ప్రతి గ్రామం నుంచి ఆదివాసి రెవెన్యూ పంచాయతీ జిల్లా అధికారులకు ఆదివాసి ప్రజాప్రతినిధులకు అలాగే అక్రమ కట్టడం దారులైన గిరిజ యాత్రలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు మొదలు పెట్టాలని పిలుపునిచ్చారు ప్రధాన న్యాయస్థానం ఆదేశాలను పక్కనపెట్టి అక్రమ దారులకు కొమ్ము కాస్తున్న అధికారులపై అధికారులను తమ పని చేయకుండా అడ్డుకుంటున్నా అటువంటి ప్రజాప్రతినిధులు పై కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేయాలని ఆయన పత్రిక పరంగా న్యాయస్థానాన్ని కోరారు. కుంజ శ్రీను ఆదివాసి సంక్షేమ పరిషత్ 274/16 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్.

# ఆస్ట్రేలియా గోడను బద్దలు కొడుతూ..

## తొలిసారి ఐసీసీ ట్రోఫీ విజేతగా అవతరించిన దక్షిణాఫ్రికా..

అంతర్జాతీయ క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలైంది. 27 ఏళ్లుగా కళ్లలో వొత్తులు వేసుకొని ఐసీసీ ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్న దక్షిణాఫ్రికా కల ఎట్టకేలకు సాకారం అయింది. ఆస్ట్రేలియా గోడను బద్దలు కొడుతూ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25) ఫైనల్లో సఫారీ జట్టు విజేతగా అవతరించింది. లార్డ్స్ మైదానంలో వేలాది ప్రేక్షకుల సమక్షంలో టెస్టు గద )ను మురిపెంగా గుండెలకు హత్తుకుంది.ఆసీస్ నిర్దేశించిన 282 పరుగుల లక్ష్య ఛేదనలో ఎడెన్ మర్క్‌రమ్(136) చిరస్మరణీయ సెంచరీతో కదం తొక్కాడు. కెప్టెన్ తెంబ బవుమా(66) అద్భుత బ్యాటింగ్‌తో అలరించగా.. డేవిడ్ బెడింగమ్(21 నాటౌట్)జతగా మర్క్‌రమ్ జట్టును గెలుపు వాకిట నిలిపాడు. అయితే.. విజయానికి 6 పరుగులకు ముందు అతడు ఔటైనా.. కైలీ






వెర్రిన్నే(7 నాటౌట్), బెడింగమ్ లాంఛనం పూర్తి చేయగా.. సెంచరీతో కదం తొక్కాడు. కెప్టెన్ తెంబ 5 వికెట్ల తేడాతో సఫారీ టీమ్ గెలుపొందింది. అంతే.. డబ్ల్యూటీసీలో కొత్త ఛాంపియన్ ఆవిర్భవించింది. తొలి రెండు సీజన్లలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా విజేతగా నిలవగా.. ఈసారి తమ వంతు అని సఫారీ జట్టు టెస్టు గదను తన్నుకుపోయింది.

## చోకర్స్ కాదు 'ఛాంపియన్స్'.. 27 ఏళ్ల కల సాకారం అయిందిలా..

!ఐసీసీ ఈవెంట్లలో ఆ జట్టును విధి వెక్కిరించేది. టోర్నీ ఆసాంతం ఎంత బాగా ఆడినా సరే తీరా ఫైనల్‌కు వచ్చే సరికి ఒత్తిడి ఆవహించేది. అలా మూడు పర్యాయాలు ఆఖరి మెట్టుపై తడబడి ఛాంపియన్ ట్యాగ్‌ను చేజార్చుకుంది దక్షిణాఫ్రికా మార్క్ బౌచర్, షాన్ పొలాక్, జాక్వెస్ కలిస్, డివిలియర్స్ గ్రేమ్ స్మిత్ వంటి దిగ్గజాలు సైతం జట్టుకు ఐసీసీ ట్రోఫీని అందించలేకపోయారు. 27 ఏళు ్లగా తమకు అందని ద్రాక్షలా మారిన ఐసీసీ ట్రోఫీని తెంబ బవుమాబృందం సాధించింది. తమ సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ యావత్ దేశాన్ని సంబురాల్లో ముంచెత్తింది.ఆ దేశం నుంచి పురుషుల జట్టే కాదు మహిళల టీమ్ కూడా ఒక్కటంటే ఒక్క ఐసీసీ ట్రోఫీ గెలిచిన దాఖలాలు లేవు. ఎప్పుడో 1998లో ఐసీసీ





నాకౌట్ టోర్నీలో దక్షిణాఫ్రికా పురుషుల జట్టు విజేతగా నిలిచింది. 2023లో మహిళలు టీ20 వరల్డ్ కప్ ఫైనల్ చేరినా.. ఆస్ట్రేలియా ముందు నిలవలేకపోయారు.నిరుడు పురుషుల టీ20 వరల్డ్ కప్ ఫైనల్ చేరిన మర్క్‌రమ్ సారథ్యంలోని ప్రొటీస్ జట్టు బార్బడోస్ గడ్డపై టీమిండియా చేతిలో 7 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఆ షాక్ నుంచి తేరుకుందాం అనుకునేలోపే.. మహి ళల పోట్టి ప్రపంచకప్ ఫైనల్లో న్యూజిలాండ్ జోరు ముందు నిలువలేక కప్‌ను వదులుకుంది లారా వొల్వార్డ్ బృందం. దాంతో.. ఐసీసీ టోర్నీల్లో మూడోసారి దక్షిణాఫ్రికాను దురదృష్టం వెంటాడిందయావత్ క్రీడాలోకం నిట్టూర్చింది.

## లక్ష దాటిన పుత్తడి ఒక్కరోజే రూ.2,200 ఎగిసిన తులం విలువ

**న్యూఢిల్లీ,** బంగారం మళ్లీ దూసుకుపోయింది. ఇరాన్‌పై ఇజ్రాయిల్ మిలటరీ దాడుల నేపథ్యంలో అంతర్జాతీయ దేశాల్లో ఒకేసారి అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో అతి విలువైన లోహాల ధరలతోపాటు క్రూడాయిల్ ధరలు భగ్గుమన్నాయి. గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన పుత్తడి ధర తిరిగి లక్ష రూపాయలు అధిగమించింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల ధర రూ.2,200 ఎగబాకి రూ.1,01,540 గా నమోదైంది. దీంతోపాటు 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల పుత్తడి ధర రూ.1,900 ఎగబాకి రూ.1,00,700 పలికింది. గతంలో ఏప్రిల్ 22న బంగారం ధర రూ.1,800 ఎగబాకి చారిత్రక గరిష్ఠ స్థాయి రూ.1,01,600



పలికింది. బంగారంతోపాటు వెండి కూడా పరుగులు పెట్టింది.పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడం వెండి రికార్డు స్థాయిలో దూసుకుపోయింది. కిలో వెండి రూ.1,100 ఎగబాకి రూ.1,08,100 పలికింది. ఈ నెల 9న కూడా వెండి ధర రూ.1,000 అధికమై చారిత్రక గరిష్ఠ స్థాయి రూ.1,08,100కి చేరుకున్న విషయం తెలిసిందే. మరోవైపు, మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో ఆగస్టు నెల డెలివరీ కాంట్రాక్ట్‌గాను రూ.2,011 ఎగబాకి రూ.1,00,403గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 28.30 డాలర్లు ఎగబాకి 3,415.13 డాలర్లు పలికింది. ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడుల నేపథ్యంలో మదుపరులు తమ పెట్టుబడులను పుత్తడి వైపు మళ్లించడం ధర పెరగడానికి కారణమన్నారు.

## తల్లికి గుండెపోటు హుటాహుటిన స్వదేశానికి గంభీర్

**లండన్ :** ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ముందు భారత్‌కు ఎదురుదెబ్బ. ఇంగ్లండ్ గడ్డపై ఈసారి ఎలాగైనా సిరీస్ సాధించాలన్న పట్టుదలతో ఉన్న టీమ్‌ఇండియ ాకు చీఫ్ కోచ్ గౌతం గంభీర్ దూరమయ్యాడు. తల్లి సీమా గంభీర్‌కు గుండెపోటు రావడంతో అతను హుటాహుటిన స్వదేశానికి బయల్దే రాడు. ఈ విషయాన్ని బీసీసీఐ శుక్రవారం ఒక ప్రకటనలో ధృవీకరించింది. గుండెపోటుకు గురైన గంభీర్ తల్లికి ప్రస్తుతం ఢిల్లీలోని



దవాఖానలో చికిత్స అందిస్తున్నట్లు బోర్డు పేర్కొంది.ఇంగ్లండ్‌తో తొలి టెస్టుకు ముందు గంభీర్ జట్టుతో కలిసే అవకాశమ ున్నట్లు తెలిసింది. గంభీర్ గైర్హాజరీలో సహాయక కోచ్ ర్యాన్‌టెన్ డస్కటే.. టీమ్‌ఇండియాకు కోచ్‌గా వ్యవహరించనున్నాడు. ఇంగ్లండ్ పిచ్‌లపై అవగాహన సాధించేందుకు ప్రస్తుతం భారత్ 'ఏ', ప్రధాన జట్ల మధ్య నాలుగు రోజుల సన్నాహక మ్యాచ్ జరుగుతున్నది. దీని ద్వారా తుదిజట్టు ఎంపికపై ఒక స్పష్టతకు రానున్నారు.

## బ్యాంకుల్లో గోల్డ్ లోన్ తీసుకుంటున్నారా?.. ఒక్కసారి ఆలోచించండి!

**హైదరాబాద్, జూన్ 14 :** మీకు గోల్డ్ లోన్ కావాలా? వెంటనే కావాలా? కుదువబెట్టిన బంగారం తక్కువ వడ్డీకి మరో చోట పెట్టాలనుకుంటున్నారా? వంటి ప్రకటనలు ఆకట్టుకుంటాయి. ప్రజల ఆర్థిక అవసరాల కోసం గోల్డ్ లోన్లు ఒక ఆకర్షణీయ ఎంపికగా కనిపిస్తాయి. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతాజాగా జారీ చేసిన నూతన నిబంధనలు గోల్డ్ లోన్ తీసుకునే వారికి కొత్త సవాళ్లను తెచ్చిపెట్టాయి. అవి ప్రజల పాలిట పిడుగులా మారాయి. గోల్డ్ లోన్ల చెల్లింపు కాలం, వడ్డీ రేట్లు, ఇతర షరతులు కఠినతరంగా మారాయి. ఒక్కో బ్యాంకులో ఈ నిబంధనలు వేర్వేరుగా అమలవుతున్నాయి. కానీ, రుణగ్రహీతలు ఇకపై జాగ్రత్తగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. వైద్య చికిత్స కోసం, పిల్లల చదువుల కోసం, వ్యాపారం నిమిత్తం, వ్యవసాయ అవసరాల కోసం తీసుకొనే రైతులు, మహిళలు, యువత ఇకపై జాగ్రతగా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తీసుకున్న అప్పు మొత్తం వడ్డీసహా ఏడాదిలోగా చెల్లించాలంటే యాడికెళ్లి తేవాలని బాధపడవద్దు.ముందే ఆర్థిక పరిస్థితులను అంచనా వేసుకొని గోల్డ్‌లోను కోసం ముందుకెళ్లాల్సి ఉన్నది. ఎందుకంటే.. ఆర్బీఐ 2025 డ్రాఫ్ట్ మార్గదర్శకాలు గోల్డ్ లోన్లపై కఠిన నియంత్రణలను తీసుకొచ్చింది. గతంలో గోల్డ్ లోన్ తీసుకుంటే ఏడాదికి ఏడాది రెన్యూవల్ చేసుకొనే సౌలభ్యం ఉండేది. కానీ, ఇప్పుడు దానికి తొలగించారు. 12 నెలలు



గరిష్ఠ పరిమితి విధించారు. 12 నెలలు దాటితే కచ్చితంగా రుణంతోపాటు వడ్డీ మొత్తం చెల్లించాల్సిందే. మళ్లీ రుణంగా కూడా అదే రోజు ఇవ్వరు. రుణం చెల్లించిన తర్వాత మరుసటి రోజు తిరిగి ఆ బంగారం ద్వారా రుణం నిబంధన పెట్టారు.నిబంధనల్లో కీలక అంశాలలోన్-టు-వాల్యూ నిష్పత్తి ప్రకారం బంగారం విలువలో 75 శాతం వరకు మాత్రమే రుణం పొందవచ్చు. రుణ మొత్తాన్ని వడ్డీతోసహా గరిష్ఠంగా 12 నెలల్లోగా చెల్లించాలి. ఈఎంఐ ఆధారిత రుణాలకు 36 నెలలు వరకు గడువు ఉన్నది. రుణం పునరుద్ధరించాలంటే కూడా కొన్ని షరతులు విధించింది. రుణం స్టాండర్డ్ స్థితిలో ఉండాలి. మొత్తం వడ్డీ చెల్లించబడి, కొత్త క్రెడిట్ అంచనా ఉండాలి. బంగారం విలువ నిర్ధారణ, వేలం ప్రక్రియలో పూర్తి పారదర్శకత తప్పనిసరిగా ఉండాలి. రుణ చెల్లింపు విఫలమైతే, బంగారం వేలం వేస్తారు. ఈ మేరకు రుణగ్రహీతకు సమాచారం ఇస్తారు. ఈ నిబంధనలు రుణగ్రహీతల రక్షణ, పారదర్శకతను పెంచడానికి ఉద్దేశించినవైనప్పటికీ, చెల్లింపు కాలం తగ్గడం, కఠిన షరతులు ప్రజలకు ఆర్థిక ఒత్తిడిని తెచ్చిపెట్టే ప్రమాదం ఉన్నది.ఒక్కో బ్యాంకు ఒక్కో వడ్డీగోల్డ్ లోన్ల వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజులు కూడా బ్యాంకును బట్టి మారుతున్నాయి. కొన్ని బ్యాంకులు 88 శాతం వడ్డీ వేస్తే, మరికొన్ని కొంత ఎక్కువగా, మరికొన్ని తక్కువ వడ్డీలు విధిస్తున్నాయి. ప్రాసెసింగ్ ఫీజు విషయంలో కూడా వివిధ టారీఫ్‌లను కొనసాగిస్తున్నాయి. కొన్ని బ్యాంకులు 3 లక్షల వరకు ప్రాసెసింగ్ ఫీజు విధించకపోగా, మరికొన్ని బ్యాంకులు విధిస్తున్నాయి.

# లార్డ్స్‌లో రికార్డు భాగస్వామ్యం.

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో కొత్త విజేతను చూడబోతున్నాం. డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాకు షాకిస్తూ మూడో సీజన్‌లో దక్షిణాఫ్రికావిజయం దిశగా సాగుతోంది. మూడో రోజు బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్ మీద సఫారీ బ్యాటర్లు ఓపికగా ఆడి జట్టను పటిష్ట స్థితిలో నిలిపారు. ఓపెనర్‌గా వచ్చిన ఎడెన్ మర్క్‌రమ్(106 నాటౌట్) సూపర్ సెంచరీతో కదం తొక్కగా.. మరో ఎండ్‌లో తెంబ బవుమా(66) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. ఆసీస్ బౌలర్లకు పరీక్ష పెట్టిన ఈ జోడీ మూడో వికెట్‌కు రికార్డు భాగస్వామ్యం నెలకొల్పింది.లార్డ్స్ మైదానంలో నాలుగో ఇన్నింగ్స్‌లో మూడో అత్యధిక స్కోర్‌తో చరిత్ర సృష్టించారు మర్క్‌రమ్, బవుమా. 147 రన్స్ జోడించిన ఈ ద్వయంకెప్టెన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. భారత దిగ్గజాలు వీవీఎస్







లక్ష్మణ్(అజిత్ అగార్కర్‌ల పేరిట ఉన్న రికార్డును బద్ధలు కొట్టింది.జోడించిన ఈ ద్వయంకెప్టెన్ ఇన్నింగ్స్‌తో 2002లో అగార్కర్, లక్ష్మణ్‌లు నాలుగో ఇన్నింగ్స్‌లో 126 పరుగులు చేశారు.

## ఆఖరి నిమిషంలో తడబాటు.. టీమిండియాకు ఊహించని ఓటమి.

యూరప్ గడ్డపై భారత జట్టుకు మరో ఓటమి. ఇప్పటికే హాకీ ప్రో లీగ్ నాలుగు పరాజయాలు మూటగట్టుకున్న టీమిండియా శనివారం ఆస్ట్రేలియా చేతిలో కంగుతిన్నది. తొలిఅర్ధ భాగంలో 2 గోల్స్‌తో ఆధిక్యంలో ఉన్న భారత్.. ఆఖర్లో పట్టు సడలించింది. ప్రత్యర్థి ఆటగాళ్లు పెనాల్టీ కార్నర్లను సద్వినియోగం చేసుకున్నారు. దాంతో, ఫార్వర్డ్ ప్లేయర్ అభిషేక్ రెండు గోల్స్‌తో మెరిసినప్పటికీ కంగారూల చేతిలో 2-3తో మ్యాచ్ చేజారింది.హాకీ ప్రో లీగ్‌లో భారత జట్టును వరుస ఓటములు వెంటాడుతున్నాయి. నెదర్లాండ్స్ చేతిలో రెండుసార్లు, అర్జెంటీనాతో ఒక మ్యాచ్‌లో పరాజయం పాలైన టీమిండియా శనివారం కూడా విజయాన్ని అందుకోలేకపోయింది. తొలి అర్ధ భాగంలోనే



ఫార్వర్డ్ అభిషేక్ 8వ నిమిషంలో, 35వ నిమిషంలో గోల్ చేయడంతో భారత్ 2-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. దాంతో, విజయం కాయం అనిపించింది.

# ఉప్పల్‌లో భారత్, కివీస్ టీ20 మ్యాచ్!

**ముంబై :** హైదరాబాద్ క్రికెట్ అభిమానులకు తీపి కబురు! నగరంలోని ఉప్పల్‌లో ఉన్న రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం మరో ధనాధన్ పోరుకు ఆతిథ్యమివ్వనుంది. వచ్చే ఏడాది జనవరిలో భారత పర్యటనకు రానున్న న్యూజిలాండ్‌తో టీమ్‌ఇండియా ఇక్కడ ఒక టీ20 మ్యాచ్ ఆడనుంది. మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడేందుకు గాను కివీస్ జట్టు జనవరిలో భారత్‌కు రానుంది.ఈ మేరకు బీసీసీఐ.. హైదరాబాద్‌తో పాటు జైపూర్, మొహాలి, ఇండోర్, రాజ్‌కోట్, గువహతి, త్రివేంద్రం, నాగ్‌పూర్ వేదికలను ఖరారు చేసినట్టు సమాచారం. శనివారం జరుగబోయే ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ వెలువడనుంది. ఉప్పల్‌లో చివరిసారిగా భారత్..ఆడేందుకు గాను నిరుడు అక్టోబర్‌లో



బంగ్లాదేశ్‌తో మ్యాచ్ ఆడగాఈ మేరకు బీసీసీఐ.. ఆ పోరులో టీమ్‌ఇండియా ఏకంగా పొట్టి క్రికెట్‌లో తమ అత్యధిక పరుగుల రికార్డు (297/6)ను నమోదుచేసిన విషయం విదితమే.

# సీఆర్‌ఏ రేసింగ్ విజేత సాయిదీప్

**రేసింగ్‌లో అదరగొడుతున్న తెలుగు యువకుడు**

**హైదరాబాద్, :** నార్త్ అమెరికాలో జరిగిన సీఆర్‌ఏ రేసింగ్ చాంపియన్‌షిప్‌లో తెలుగు యువ రేసర్ సాయిదీప్ విజేతగా నిలిచాడు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన రేసులో ప్రత్యర్థులకు దీటుగా రాణిస్తూ సాయిదీప్ 400జీటీ, 400 సూపర్‌బైక్ విభాగాల్లో అగ్రస్థానాల్లో నిలిచాడు. చాంపియన్‌షిప్‌లో మరో మూడు రేసులు మిగిలుండగానే సాయిదీప్ అద్భుత ప్రదర్శనతో ప్రస్తుతం టాప్‌లో కొనసాగుతున్నాఎమ్ఎస్‌డీ రేసింగ్-నార్త్ కాలిఫోర్నియా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న సాయిదీప్ తన విజయంపై స్పందిస్తూ 'ఈ సీజన్‌లో మెరుగ్గా రాణించడం చాలా సంతోషంగా ఉంది. పోటీ తీవ్ర ఉత్కంఠ మధ్య సాగింది.విజయంపై స్పందిస్తూ 'ఈ సీజన్‌లో మెరుగ్గా రెండు చాంపియన్‌షిప్‌లలో టాప్‌లో కొనసాగుత




ుండటం గర్వంగా ఉంది. వరుసగా మూడోసారి పోడియం ఫినిష్ చేయబో తున్నందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను' అని అన్నాడు. సీఆర్‌ఏ రేసింగ్ చివరి దశకు చేరుకోగా, ఈనెల 27 నుంచి 29 వరకు కాలిఫోర్నియాలో చివరి అంచె పోటీలు జరుగనున్నాయి

# కార్లు కొంటలేరు.. డీలర్ల వద్ద పేరుకుపోయిన రూ.52 వేల కోట్ల ఇన్వెంటరీస్!

**న్యూఢిల్లీ,** దేశవ్యాప్తంగా ఆటోమొబైల్ షోరూంలు వెలవెలబోతున్నాయి. వ్యాపారాన్ని భారీగా విస్తరించాలనే ఉద్దేశంతో గల్లికోక షోరూంలను నెలకొల్పిన ఆటోమొబైల్ సంస్థలు ప్రస్తుతం ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ఒకవైపు నిర్వహణ ఖర్చులు అధికమవగా ..మరోవైపు అమ్మకాలు పడిపోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి సంస్థలు. దేశవ్యాప్తంగా ఉన్న కారు డీలర్ల వద్ద రూ.51-52 వేల కోట్ల విలువైన కార్ల ఇన్వెంటరీ పేరుకుపోయింది. రిటైల్‌గా డిమాండ్ పడిపోవడం, మరోవైపు ధరలు ఇబ్బడిముబ్బడి గా పెంచేయడంతో కొనేవారు కరువయ్యారు. రోజుకొక కొత్త మాడల్‌ను మార్కెట్లోకి విడుదల చేస్తున్న ఆటోమొబైల్ దిగ్గజాలు..పాతవాటిని పట్టించుకోవడం లేదు.దీనికోసం డీలర్ల ఎగబడి బుకింగ్ చేసుకొని కొనుగోలుదారులు ఆకట్టుకో వాలని అన్ని విధాలుగా ప్రయత్నిస్తుంటే వారికి మాత్రం నిరాశే ఎదురవుతున్నది. అమ్మకాలను పెంచుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు ఇబ్బడిముబ్బడిగా ఉత్పత్తి చేసి మార్కెట్లోకి విడుదల చేయడం కూడా నిల్వలు పెరగడానికి



ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. సంఖ్యాపం ంగా చూస్తే స్వల్పంగా తగ్గినప్పటికీ విలువ పరంగా చూస్తే మాత్రం రికార్డు స్థాయికి ఆకాశానికి చేరుకున్నది. గతేడాది దీపావళి రోజులు ఉండగా, గత నెలలో ఇది 34-38 మాత్రం భారీగా పెరిగింది.ధరల పెరుగుదలే కారణంహోల్‌సేల్ అమ్మకాలతో పోలిస్తే రిటైల్ సేల్స్ తగ్గాయని ఫాడా వెల్లడించింది. గత నెలలో 3,02,214 కార్లు అమ్ముడయ్యాయి. అంతక్రితం ఏడాది ఇదే నెలలో అమ్ముడైన దాంతో పోలిస్తే 3.14 శాతం తగ్గాయి.

పెరుకుపోతున్న కార్ల నిల్వలపై డీలర్లు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కానీ, మారుతి, ఉన్నాయని వ్యాఖ్యానిస్తున్నారు. మారుతి ఇన్వెంటరీ 35 రోజుల స్థాయిలో ఉన్నదని కంపెనీ వర్గాలు వెల్లడించాయి.కొన్ని మాడళ్లకు డిమాండ్‌కొన్ని మాడళ్లను కొనుగోలు చేసేవారు కరువయ్యారు. కానీ, మరికొన్ని మాడళ్లకు వీటికోసం రెండు నుంచి మూడు నెలల వరకు వేచివుండే కష్టమర్లు ఉన్నారు. మారుతికి చెందిన ఎస్‌యూవీ బ్రెజ్జా, ఎర్టిగా, మహీంద్రా వేచిచూస్తున్నారు. మరోవైపు, ఇటీవలకాలంలో బ్యాంకులు కీలక వడ్డీరేట్లను తగ్గిస్తుండటం, ఆదాయ పన్ను ప్రయోజనాలతో భవిష్యత్తులో వాహనాలకు డిమాండ్ అధికంగా ఉంటుందని పలువురు ఆటోమొబై దిగ్గజ నిపుణులు అంచనావేస్తున్నారుతక్కువ ఆదాయం కలిగిన వారికి కేంద్రం శుభవార్తను అందించడం, వరుసగా బ్యాంకులు వాహన రుణాలపై వడ్డీరేట్లను తగ్గిస్తుండటంతో ఈ ఏడాది రెండో అర్థభాగం నాటికి డిమాండ్ అధికంగా ఉండే అవకాశాలున్నాయి. %-% కపిల్ సింగ్, నోమురా గ్లోబల్ మార్కెట్ రీసర్చ్ హెడ్

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నిజమైన సక్సెస్ అంటే అదే.. సమంత ఇంట్రెస్టింగ్ కామెంట్స్



టాలీవుడ్ అగ్ర నటి సమంత సక్సెస్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. గతంలో తానకి విజయాలంటే కేవలం సినిమాల విజయాలు, స్టార్‌డమ్ అని భావించేదాన్నని అయితే ఇప్పుడు తన దృష్టిలో స్వేచ్ఛఅనేదే అసలైన సక్సెస్ ఆమె స్పష్టం చేశారు. ఈ విషయంపై ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సమంత మాట్లాడుతూ.. విజయానికి నిర్వచనం ఏమిటని అడిగితే నేను వెంటనే స్వేచ్ఛ అని చెబుతాను. నిరంతరం అభివృద్ధి చెందడం, పరిణతి సాధించడం, దేనికీ బందీగా ఉండకపోవడమే నా దృష్టిలో నిజమైన స్వేచ్ఛ. అదే అసలైన విజయం అని సమంత వివరించారు. ప్రస్తుతం తాను చేస్తున్న పనులు తనకు ఎంతో ఉత్సాహాన్నిస్తున్నాయని, వాటిని పూర్తి చేయడం కోసం ప్రతిరోజూ ఎంతో ఆనందంగా నిద్రలేస్తున్నానని ఆమె తెలిపారు. బహుశా నా చుట్టూ ఉన్నవారు గతంతో పోలిస్తే నేను ఇప్పుడు విజయం సాధించలేదని అనుకోవచ్చు. కానీ నా వ్యక్తిగత దృష్టిలో నేను గతం కంటే ప్రస్తుతం ఎక్కువ సక్సెస్‌గా ఉన్నాను అని సమంత తెలిపారుప్రస్తుతం రక్త బ్రహ్మాండ్ అనే సినిమాలో నటిస్తున్న సమంత ఇటీవల 'శుభం' అనే చిత్రంతో నిర్మాతగా కూడా మారిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో అతిథి పాత్రలో మెరిసిన సమంత, ఇప్పుడు 'మా ఇంటి బంగారం' అనే మరో చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే మరిన్ని వరుస చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వస్తానని ఆమె అభిమానులకు హామీ ఇచ్చారు.

# శ్రీలీల బర్త్ డే స్పెషల్.. సర్‌ప్రైజ్ ఇచ్చిన ఉస్తాద్ భగత్ సింగ్ టీం




టాలీవుడ్ టాప్ హీరోయిన్స్‌లో ఒకరిగా ఉన్న శ్రీలీల ప్రేక్షకులకి ఎలాంటి ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 'పెళ్లి సందడి' సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ వరుస సినిమాలతో తెగ రచ్చ చేస్తుంది. గత ఏడాది ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ధమాకా విజయంతో శ్రీలీలకి చాలా ఆఫర్స్ వచ్చాయి. టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో ఏకంగా అర డజను సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. ఇప్పటికి కూడా శ్రీలీల చేతిలో ఏకంగా మూడు నాలుగు సినిమాలు ఉన్నాయి. ఇటీవల కోలీవుడ్ నుంచి కూడా ఆఫర్‌ను సొంతం చేసుకుంది. ఈ రోజు శ్రీలీల బర్త్ డే కాగా, ఆమెకి ప్రముఖులు, నెటిజన్స్ బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో ఉస్తాద్ భగత్ సింగ్ చిత్ర బృందం ఓ స్పెషల్ పోస్టర్ ద్వారా బర్త్‌డే విషెస్ తెలియజేసింది. ఈ పోస్టర్‌లో శ్రీలీల చాలా క్యూట్‌గా కనిపిస్తోంది. చేతిలో కాఫీ కప్ పట్టుకుని నిలుచొని సింపుల్ లుక్‌తో అదరగొడుతుంది. శ్రీలీల లుక్ తన అభిమానులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇటీవలే పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సెట్‌లో అడుగుపెట్టగా, ఆయనతో పాటు శ్రీలీల కూడా జాయిన్ అయింది వీలైనంత త్వరగా ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసే ఆలోచనలో మేకర్స్ ఉన్నారు. ప్రస్తుతం శ్రీలీల చాలా బీజీగా ఉంది. ఆమె చేతిలో అరడజను పైగా సినిమాలు ఉన్నాయి. మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న 'మాస్ జాతర', అక్కినేని అఖిల్ సరసన 'లెనిన్', తమిళంలో శివ కార్తికేయన్ సరసన 'పరాశక్తి', హిందీలో కార్తీక్ ఆర్యన్‌కు జోడీగా 'ఆషికి 3', కిరీటి రెడ్డి హీరోగా తెలుగు, కన్నడ ద్విభాషా చిత్రం 'జూనియర్' చిత్రాల్లో శ్రీలీల నటిస్తోంది. ఇందులో రెండు మూడు సినిమాలు హిట్ అయిన ఇక శ్రీలీలకి తిరుగు లేదు.

# థగ్ లైఫ్ డిజాస్టర్ టాక్.. ఆ కండీషన్‌కి
## ఒప్పుకోకపోతే ప్రసారం చేయమన్న నెట్‌ఫ్లిక్స్..!



ప్రముఖ నటుడు కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ చిత్రం జూన్ 5న విడుదలై బాక్సాఫీస్ దగ్గర డిజాస్టర్ అయింది. భారీ అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఏ మాత్రం అలరించలేకపోయింది. మరోవైపు ఈ మూవీ కర్ణాటకలో విడుదల కాకపోయే సరికి భారీ నష్టాలు చవి చూసింది. 'థగ్ లైఫ్' సినిమా గురించి అది విడుదలైన రెండు మూడు రోజులకే జనాలు మాట్లాడుకోవడం మానేశారు. కమల్ గత చిత్రం భారతీయుడు 2 భారీ డిజాస్టర్ అయింది అనుకుంటే దానికన్నా పెద్ద డిజాస్టర్‌గా థగ్ లైఫ్ నిలిచింది. ఈ చిత్రంలో సింబు, జోజు జార్జ్, త్రిష, అభిరామి, నాజర్ వంటి అగ్ర నటులు నటించారు. మణిరత్నం దర్శకత్వం వహించిన థగ్ లైఫ్ చిత్రానికి ఏ.ఆర్.రెహమాన్ సంగీతం అందించారు. అయితే 'నాయకుడు' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత మణిరత్నం, కమల్ హాసన్ కాంబినేషన్లో వచ్చిన ఈ చిత్రం సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేస్తుందని అందరు అనుకున్నారు. కాని ఏ మాత్రం అలరించలేకపోయింది. విడుదలైనప్పటి నుంచి నెగిటివ్ టాక్ రావడంతో 'థగ్ లైఫ్' బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. వారం రోజుల్లో కూడా 100 కోట్ల మార్క్ దాటలేకపోవడంతో ఈ చిత్రం డిస్ట్రిబ్యూటర్లకు కూడా నష్టాలను మిగిల్చింది. ఇక ఈ మూవీకి సంబంధించి 130 కోట్లకు ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేసింది. అయితే, ఇప్పుడు చిత్రం ఫ్లాప్ కావడంతో ఆ మొత్తం ఇవ్వలేమని నెట్‌ఫ్లిక్స్ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. 30 కోట్లు తగ్గిస్తేనే విడుదల చేస్తామని నెట్‌ఫ్లిక్స్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఇక ఇదిలా ఉంటే థగ్ లైఫ్ సినిమా విడుదలకు ముందు కన్నడ భాష గురించి కమల్ చేసిన కామెంట్స్ కన్నడిగులకు కోపం తెప్పించిన విషయం తెలిసిందే. తమిళం నుంచే కన్నడ భాష పుట్టిందని కమల్ చెప్పడంతో కర్ణాటక రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి. దీంతో కర్ణాటకలో ఈ సినిమా విడుదలను సైతం బ్యాన్ చేశారు. ఒకవేళ కర్ణాటకలో ఎక్కడైనా థగ్ లైఫ్ సినిమాను రిలీజ్ చేస్తే థియేటర్లు తగలబెట్టేస్తామని వార్నింగ్ సైతం ఇచ్చాయి పలు సంస్థలు. థగ్ లైఫ్‌పై నిషేధాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ పై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. ఈ మేరకు కర్ణాటక ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ జూన్ 17కి వాయిదా వేసింది.

# బాత్ రూమ్ వీడియో షేర్ చేసి షాకిచ్చిన బిగ్ బాస్ శివజ్యోతి



న్మార్ సావిత్రిగా%ొ% బిగ్ బాస్ శివజ్యోతిగా బుల్లితెర ప్రేక్షకుల్ని తెలంగాణ యాసతో ఎంతగానో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. తీన్మార్ వార్తలతో పాపులర్ యాంకర్‌గా పేరు సంపాదించిన తీన్మార్ సావిత్రి అలియాస్ శివజ్యోతి.. బిగ్ బాస్ సీజన్ 3 కంటెస్టెంట్‌గా హౌజ్‌లోకి వెళ్లి మంచి పాపులర్ అయింది. దాదాపు 98 రోజుల పాటు హౌజ్‌లో ఉన్న ఈ భామ కంటెస్టెంట్స్‌కి గట్టి పోటే ఇచ్చింది. ఇక హౌజ్ నుండి బయటకు వచ్చాక పలు షోస్‌లో సందడి చేస్తూ అలరిస్తుంది. అలానే సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తనకి సంబంధించిన పలు వీడియోలు షేర్ చేస్తూ రచ్చ చేస్తుంది. శివజ్యోతి ఎక్కువగా తన భర్తతో కలిసి చేసిన వీడియోలే షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా బాత్ రూమ్ వీడియో షేర్ చేసి షాకిచ్చింది. బాత్ రూమ్ లో స్నానం చేస్తున్న వీడియోను షేర్ చేస్తూ.. భర్తని ఇంప్రెస్ చేయడం ఎలా అనే రొమాంటిక్ క్యాప్షన్‌తో వీడియోని షేర్ చేయగా, ఈ వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతుంది. శివజ్యోతి గ్లామర్ విషయంలో ఎప్పుడు హద్దులు దాటింది లేదు. కాని ఒక్కసారిగా ఇలా బాత్ రూమ్ వీడియో షేర్ చేయడంతో అందరు అవాక్కవుతున్నారు. ఈ వీడియోపై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఆ మధ్య శివ జ్యోతి ఓ వీడియోలో తన ఇంటిని పరిచయం చేస్తూ.. నాకు జీవితంలో రెండే రెండు కోరికలు ఉండేవి. ఒకటి ప్రేమించిన గంగూలిని పెళ్లి చేసుకోవడం, రెండోది సొంత ఇల్లు ఉండాలని. అలా జీవితంలో రెండు కోరికలు పూర్తయ్యాయి అని చెప్పింది. తన భర్తతో కలిసి ఇంటి తలుపులు తెరిచి ఇల్లు మొత్తం తన ఫ్యాన్స్ కి చూపించింది. అయితే ప్రస్తుతానికి శివజ్యోతి రాయల్ లైఫ్ అనుభవిస్తున్నా గతంలో మాత్రం చాలా కష్టాలు పడిందట. ఆ విషయాలు కూడా పలు సందర్భాలలో చెప్పుకొచ్చింది.

# దంగల్ చిత్రాన్ని పాకిస్తాన్‌లో అందుకే విడుదల చేయలేదు..
## అమీర్ ఖాన్ కామెంట్స్ వైరల్



బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులని ఎంతగా అలరిస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అమీర్‌ఖాన్ దర్శకత్వం వహించడంతో పాటు ప్రధాన పాత్రలో రూపొందిన తారే జమీన్ పర్ 2007లో విడుదలై సంచలన విజయం సాధించింది.. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా రూపొందించిన సినిమా సితారే జమీన్ పర్ . 2018లో స్పానిష్ ఛాంపియన్స్ మూవీ ఆధారంగా హిందీలో రూపొందించిన ఈ సినిమాకు దివ్య నిధి శర్మ కథ అందించగా %=. ా%. ప్రసన్న దర్శకత్వం వహించాడు. ఈ మూవీని అమీర్ ఖాన్ స్వయంగా నిర్మించాడు. జెనీలియా దేశ్‌ముఖ్ కీలక పాత్ర ముందుకు రానుంది. గత కొద్ది రోజులుగా మూవీ ప్రమోషన్స్ తో బిజీగా ఉన్న అమీర్ ఖాన్ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. ఆయన నటించిన బ్లాక్‌బస్టర్ మూవీ 'దంగల్' పాకిస్తాన్‌లో ఎందుకు విడుదల కాలేదన్న అంశంపై ఆయన తాజాగా వివరణ ఇచ్చారు. పాక్ లో దంగల్ సినిమా విడుదల కావాలంటే వారు రెండు షరతులు పెట్టారు. మన జాతీయ గీతం, జాతీయ జెండాను మూవీ నుంచి తొలగించాలని అక్కడి సెన్సార్ బోర్డు చెప్పడంతో నేను దానికి ఏ మాత్రం అంగీకరించలేదు. గీతా ఫోగట్ మ్యాచ్ గెలిచిన సన్నివేశంలో భారత జెండాతో పాటు జాతీయ గీతం ఉంటుంది. ఆ రెండింటిని తొలగిస్తేనే ఈ చిత్రానికి అనుమతి ఉంటుందని పాక్ సెన్సార్ చెప్పింది. దీంతో వెంటనే నేను మా సినిమా పాకిస్తాన్ లో విడుదల కాదని చెప్పాను. కలెక్షన్స్ విషయంలో కాస్త ప్రతికూల ప్రభావం పడుతుందని నిర్మాతలు నాతో చెప్పారు. అయినప్పటికీ, భారతదేశానికి వ్యతిరేకంగా ఉన్న దేనికీ మద్దతు ఇవ్వకూడదని స్పష్టంగా ఆరోజే చెప్పాను అని అమీర్ ఖాన్ అన్నారు. సినిమా విడుదల వల్ల డబ్బు వస్తుంది, కానీ దేశ ప్రయోజనాల విషయంలో మేము రాజీ పడం. దేశానికి వ్యతిరేకంగా ఏ నిర్ణయానికీ మేము ఒప్పుకోము. ఇది నా ఒక్క నిర్ణయమే కాదు, అందరం కూడా అదే అభిప్రాయంతో ఉన్నామని అమీర్ స్పష్టం చేశారు. 2016లో విడుదలైన 'దంగల్' చిత్రం భారత రెజ్లింగ్ చాంపియన్స్ అయిన ఫోగాట్ సిస్టర్స్ జీవితం ఆధారంగా రూపొందింది. ప్రపంచవ్యాప్తంగా ?2,000 కోట్లకు పైగా వసూలు చేసిన ఈ చిత్రం చైనాలో కూడా ఘన విజయం సాధించింది. కానీ పాకిస్తాన్‌లో మాత్రం రాజకీయ కారణాల వలన విడుదల కాలేదు

# సినీనటి కల్పికపై మరో కేసు నమోదు.. ఎందుకంటే



**హైదరాబాద్:** సినీనటి కల్పికా గణేష్‌పై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మరో కేసు నమోదు చేశారు. 67 ఐటీఏ ప్రకారంగా కేసు నమోదు చేశారు. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో అసభ్యకరమైన పదజాలం ఉపయోగించి ధూషించింది అంటూ కల్పికపై బాధితురాలు కీర్తన ఫిర్యాదు చేసింది. ఆన్‌లైన్‌లో అభ్యంతరకరమైన రీతితో వేధింపులకు కల్పిక పాల్పడుతోందని ఫిర్యాదులోపేర్కొంది. సోషల్ మీడియాలో స్టేటస్ పెట్టుకోవడంతో పాటు బాధితురాలికి మెసేజ్ పెట్టి దారుణంగా మాట్లాడిందని బాధితురాలు కీర్తన తెలిపింది. ఇన్‌బాక్స్ మెసేజ్‌లు స్టేటస్ పెట్టిన స్క్రీన్ షాట్లను పోలీసులకు ఆధారాలను బాధితురాలు సమర్పించింది. ఈ మేరకు కల్పికపై రెండో కేసు నమోదు చేశారు.

# కెన్యా అడవుల్లో విధ్వంసం సృష్టించబోతున్న మహేష్ బాబు.. లభించిన అనుమతులు



సూపర్ స్టార్ మహేష్ బాబు, స్టార్ డైరెక్టర్ రాజమౌళి కాంబినేషన్‌లో క్రేజీ ప్రాజెక్ట్ రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం కోసం మహేష్ బాబు అభిమానులే కాదు సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎస్ఎస్ఎంబీ 29 ప్రారంభమైన నాటి నుంచి ఈ సినిమా కథేంటీ? నటీనటులు ఎవరు ? టెక్నీషియన్స్ ఎవరు ? బడ్జెట్ ఎంత, షూటింగ్ లొకేషన్స్ ఏంటి అంటూ మహేశ్ అభిమానులు తెగ చర్చించుకుంటున్నారు. అయితే ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో మూడో షెడ్యూల్ జరుపుకోనుంది. జూలై రెండో వారం నుంచి ఈ షెడ్యూల్ కెన్యాలో ప్రారంభంకానున్నట్లు సమాచారం. కెన్యా షెడ్యూల్‌లో రాజమౌళి భారీ చిత్రీకరించనున్నట్లు టాక్ నడుస్తుంది. కెన్యాలోని అటవీ ప్రాంతంలో నెలరోజుల పాటు ఈ షెడ్యూల్ జరగనుందట.. ఈ షెడ్యూల్ కోసం రాజమౌళి, మహేష్ బాబు, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ఇతర చిత్ర యూనిట్ మొత్తం కెన్యాకు త్వరలో పయనం కానున్నారు. ఇప్పటికే కెన్యాలో చిత్ర షూటింగ్‌కి అనుమతి లభించినట్టు చెబుతున్నారు. కెన్యా తెరకెక్కించనున్నారని అంటున్నారు. ఇండియన్ సినిమాకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా రాజమౌళి ఈ ప్రాజెక్ట్‌ను భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో మహేష్ బాబు లుక్ సరికొత్తగా కనిపించనున్నట్టు తెలుస్తుంది. ఎస్ఎస్ఎంబీ 29 ఫోటోలు, సీన్స్, క్లిప్స్ ఎక్కడా లీక్ కాకుండా రాజమౌళి పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు రాజమౌళి. ఈ చిత్రానికి కీరవాణి సంగీతం, విజయేంద్ర ప్రసాద్ కథ అందిస్తున్నారు. 1000 కోట్ల బడ్జెట్ లో కెఎల్ నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2027లో మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావిస్తున్నారు రాజమౌళి.

# జట్టు ఓనర్ కావ్య మారన్‌తో అనిరుధ్ పెళ్లి.. స్పందించిన టీమ్



ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్, సన్ రైజర్స్ హైదరాబాద్ (%ా=ు%) జట్టు యజమాని కావ్య మారన్‌ని పెళ్లి చేసుకోబోతున్నట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. అనిరుధ్ కావ్యతో ఒక సంవత్సరం పాటు డేటింగ్ చేశారని, త్వరలో వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని పుకార్లు సోషల్ మీడియాలో షికారు చేస్తున్నాయి. అయితే ఈ వార్తలపై అనిరుధ్ వ్యక్తిగత బృందం తాజాగా క్లారిటీనిచ్చింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలలో ఎలాంటి నిజం లేదని అనిరుధ్ బృందం స్పష్టం చేసింది. కావ్య మారన్ తాను మంచి స్నేహితులు మాత్రమేనని అనిరుధ్ వ్యక్తిగత బృందం తెలిపింది. అనిరుధ్‌పై ఇలాంటి వార్తలు రావడం కొత్తేమికాదు. ఇంతకుముందు కూడా నటి కీర్తి సురేష్, గాయని జోనితా గాంధీ, నటి త్రిషలతో డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తలు కూడా రుమార్స్ అని తర్వాత తెలిసింది. ఇక సన్ గ్రూప్ అధినేత కళానిధి మారన్ కుమార్తె అయిన కావ్య మారన్, ఐపీఎల్ మ్యాచ్‌లలో జట్టును ఉత్సాహపరుస్తూ

# మళ్లీ వాయిదా పడిన 'కుబేర' ట్రైలర్.. కారణం ఇదే!




టాలీవుడ్ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం కుబేరా. ధనుష్, నాగార్జున, రష్మిక మందాన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ట్రైలర్‌ను మొదటగా జూన్ 13న విడుదల చేస్తామని చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్ విమాన ప్రమాదం జరగడంతో ట్రైలర్ విడుదల వాయిదా వేసి జూన్ 14న అయితే ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేస్తామని ప్రకటించింది. అయితే తాజాగా జూన్ 14న కూడా ట్రైలర్ విడుదలను వాయిదా వేసినట్లు తెలిపింది. ఈ సినిమా ట్రైలర్‌ను జూన్ 15న జరుగబోతున్న కుబేర గ్రాండ్ ప్రీ-రిలీజ్ ఈవెంట్లో విడుదల చేయబోతున్నట్లు తాజాగా ప్రకటించింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861